ం స్టూడియో ప్రాంతం—

గమిస్తున్న కాలపురుషుని అడుగుల ూలా గోడ గడియారం టకటకలాడు . పడిసెత్తి కెక్కిన సూర్యుని విజయ ంగా అది పన్నెండు గంటలు కొట్టింది. ు విరామం లేకుండా అంత వరకూ ంగ్ లో పాల్గొన్న సాంకేతి కులంతా నికి లేచారు. ప్రక్కగదిలో అప్పు మస్సాల వాసనలు, ఫిడేలు కూతలు, ి నవ్వులూ, ఏవో కబుర్లూ వినిపిస్తు యి.

్ రూంలో అంతా డిన్నర్ టేబుల్ సిద్ధంగా కూర్చున్నారు సంగీత కు రఘురాక నిరీక్షిస్తూ. కంచాలలో ్రలు వేడిగా పొగలు కక్కు యి. ఉదయంనుంచీ కంఠ శోషపడి ంగ్ లో పరిశ్రమించిన రఘూ ముఖం ో పేద తీరేలా కదుపున్న ని కుదుటు కుంటూ యధాలాపంగా లంచ్ రూమ్‌లోకి ప్రవేశించాడు.

ఆ వేళ అలౌకిక రసనిర్ఝరానం దంపూర్ణ ట్యూనులో సంగీతర చనచేసిన రఘూను చూడగానే కూర్చున్న వారంతా ముందే నిర్ణయించుకున్న ప్రకారం కరతాళ ధ్వనులు చేశారు. హార్దికంగా ఓర నవ్వుతో అభినందన స్వీకరిస్తూ టేబుల్ దగ్గరఆసీనుడై నాడు రఘూ.

'మీరు కూర్చోక పోయారూ నాకోసం చూస్తున్నారా' అన్నాడు రఘూ.

"కూర్చునే ఉన్నాం గానీ మీరుకూర్చోండి ముందు శ్రమపడి ఉన్నారు" అన్నాడు తెరకవి.

అంతా కబుర్లు చెప్పుకుంటూ భోజనానికి ఉపక్రమించారు.



## పోటూరి సుందరరామమూర్తి

**రఘూ ప్రఖ్యాత సంగీతదర్శకుడు. సంగీతం అతని నిరంతర తపస్సు. ఆసాధనలో అతని శరీరారోగ్యం దెబ్బతిన్నది. అతను నీరసించిపోయాడు. ఆసంగతి నేపథ్యగాయని రాగిణి తెలియజెప్పిందాకా అతనికి తెలియనేలేదు. అంతవరకూ ఆమెలో నేపథ్యగీతంలా ఉండిపోయిన మనోభావం అతను అర్థం చేసుకున్నాడు. అతని జీవితసంగీతంలో తన అనురాగం కూడా మేళవించుకోవాలని ఆమెకలలుకన్నది.**

# పెద్ద కథ

ఎన్ని ఊహాలుగిర్రున తిరిగినా ఉన్నచోటనే ఉండే స్తంభానివలె సీలింగు ఫంకా అంటిపెట్టుకొని గిర్రున తిరుగుతున్నది.

సర్వీను చేస్తున్న బాయిని పిలిచి ఇగుగో ఆయనకు ఐస్ వాటర్ తీసేసి మామూలు మంచినీళ్లు పెట్టు అన్నది ప్లేబ్యాక్ గాయని రాగిణి రఘూ వైపు చూపిస్తూ.

కబుర్లు అతిజోరుగా సాగిపోతున్నాయి. తాను పాల్గొనడానికి చిహ్నంగా మధ్య మధ్య హాస్యోక్తులకు నిశ్శబ్దంగా నవ్వుతున్నది రాగిణి—తానై ఏమీ మాట్లాడటం లేదు.

యాదృచ్ఛికంగా డిన్నర్‌లో పాల్గొంటున్న హాస్యనటుడొకడు చీటికి మాటికి చెణుకులు విసురుతున్నాడు. అంతా విరగబడి నవ్వుతున్నారు. అపుడో తేసి తనం అచ్చంగా ప్రదర్శిస్తూ. హాస్యనటుడి గౌరవార్థం రఘూ కూడా అప్పుడప్పుడు నవ్వుతున్నాడు.

చాలా అలసిపోయి ఉన్నారు. నిదానంగా భోంచేసి మరీ లేవండి. కాస్త రెస్టు తీసుకుని తర్వాతనే మళ్ళీ రెండోపాట రిహార్సల్ ప్రారంభించవచ్చు! అన్నాడు కులంలో తప్పబుట్టిన నిర్మాత. రఘూ అన్నం కచ్చాపచ్చాగా కలిపి తోసిపారేస్తున్నాడు. పాండు దగ్గు తెరలతో బొత్తిగా భోంచేయలేకపోతున్నాడు. ఈ గోష్ఠిలో ఇది గమనించిందల్లా ఒక్క రాగిణి.

'ఏం, మిస్టర్ రఘూ భోంచేయటం లేదు. సరిగా' ఆమె ఆదుర్దాగా ప్రశ్నించింది.

జవాబివ్వబోయిన రఘూకు పొరమారింది. తెంపుకు తెంపుకుని దగ్గు తెరలువచ్చాయి. కళ్ళలో గిర్రున నీళ్ళు తిరిగాయి. వెంటనే లేచి వెళ్ళి అవతలగదిలో వాష్ బేసిన్‌లో వాంతి చేసుకున్నాడు రఘూ.

ఇదంతా క్షణంలో జరిగింది. అంతా నిశ్శబ్దంగా చూస్తూ ఊరుకున్నారు. రాగిణి కళ్ళలో చిప్పిల్లుతున్న హృదయం బరువుగా కనిపించింది. పచ్చిపుండైన మనస్సులో నాలుగు మెతుకులు నంజుకున్నది తర్వాత నలుగురికోసమూ ఎలాగో.

ప్రక్కగదిలోంచి రఘూ దగ్గుతెరలు వినిపిస్తున్నాయి. ఆయన ఆరోగ్యం ఈమధ్య పూర్తిగా చెడిపోయిందన్నాడు ప్రక్కవాద్యం పద్మనాభం.

సంగీతం పాడుకుంటూ ఆరోగ్యం చెడగొట్టుకునే వాళ్ళను నేనెక్కడా చూడలేదన్నాడు హాస్యనటుడు.

'సంగీతమంటే చెణుకులు చెక్కడం. కోతలుకో మ్యూజియమూ కొదువబదరూ' అన్నాడు మరోసంగీత సహాయకుడు.

నిర్మాత ఆదుర్దాగా కంఠంలో చెయ్యికడిగేసి గదిలోకివచ్చి పడుకున్న రఘూను పలకరించాడు. తిరిగి బయటికివచ్చి 'ఇవాళ రిహార్సల్స్ అన్నీ రద్దు. ఆయనకు పూర్తి రెస్టు, డ్రైవర్ ఆయున్ని ఇంటిదగ్గర దిగబెట్టిరా' అని త్రిగుణీకృతంగా ప్రకటించాడు.

ఇంటికి వెళ్ళడానికి రఘూ లేచివచ్చాడు వరండాలోకి. మనిషి చాలా నీరసించి బడలికగా ఉన్నాడు. తేరకని రఘూనుగుట చెయ్యి పెట్టిచూసి, 'ఒళ్లు వెచ్చగా లేదు గాని— మరీ అంత చేటు నీకు సొక్కింది బాగులేదు మిస్టర్' అంటూ నిర్మాతామాటంగా చుట్ట ముట్టించాడు

నిర్మాత ఎక్కిన ప్లిమత్ కారు నిశ్శబ్దంగా కదిలిపోయింది.

* * *

రాత్రి దాదాపు పది దాటుతుంది. మాంబళంలో కార్లు రోడ్డుమీద వేగంగా దూసుకుపోతున్నాయి. తనగదిలో కూర్చున్న రఘూ వివిధ శ్రుతులలో వినిపిస్తున్న రకరకాల కారు హారన్‌లు వింటూ ఏదో ఆలోచనలో పడ్డాడు. మధ్య మధ్య హార్మోనియం మీట పదే పదే నొక్కుతూ ఏదో కొత్త ట్యూను కడుతున్న ధోరణిలో ఉన్నాడు. కలంతీసి పక్కనున్న నోట్ బుక్ లో ఏవో రాసి అక్షరాలు గిలుకుతున్నాడు. కిటికీలోంచి చల్లని గాలులు జోరుగా వీస్తున్నాయి. గోడపై క్యాలెండరు కాగితాలు గాలికి రెపరెప కొట్టుకుంటున్నాయి.

గొంతు సవరించుకుని చాలా క్రింది స్థాయిలో ఏదో ఆలపించ ప్రయత్నం చేస్తాడు. కాని దగ్గుతెరలు అడ్డువస్తున్నాయి హార్మోనియం పలికించుకుంటూ కృత్యాద్యవస్థలో ఉన్నాడు.

ఇంతలో తలుపు తట్టిన చప్పుడు రఘూకు వినిపించింది. 'ఎవరది' అని ప్రశ్నించాడు. జవాబులేదు. గాలికి మోగిందనుకుని అతను లేవలేదు. మళ్ళీ తలుపు తట్టిన చప్పుడు.

రఘూ లేచివెళ్లి తలుపు తీశాడు. ముందు చల్లగాలి జోరుగా ఎగబోసుకుంది. తరువాత మిలమిలలాడే రెండు కళ్లు—రాగిణి ప్రవేశించింది.

"ఏం రాగిణి ఇవాళ్టప్పుడూ?" బొంగురు గొంతు సర్దుకుంటూ ఆశ్చర్యంగా అడిగాడు రఘూ.

లోపలికి వచ్చి చేరవేసిన తలుపుకు ఆనుకుని 'మీకేమైనా అంతరాయమా?' అంటూ కనుకొలకుల్లో నుంచి చూస్తూ ప్రశ్నించింది రాగిణి.

ఆ ప్రశ్నకు నవ్వుకుంటూ 'సరేసరే లోలికి దయచేయండి' అంటూ అడుగులు సాగించాడు రఘూ.

రాగిణి గది వాకిట్లోకి కాలు పెట్టగా గాలికి కొట్టుకువచ్చిన నోట్ బుక్ లో కాగితం ఆమె కాళ్ళకు తగిలింది. రఘూ పుస్తక తిరగేసి ఏదో కంగారు పడుతున్నాడు. రాగిణి కాగితంతీసి చూసి మెల్లగా వెళ్లి అక్కడ వున్న టేబుల్ ను ఆనుకుని నుంచు న్నది. 'రఘుబాబూ ఏమిటో వెతుకుతున్నారు. ఇదేనా చూడండి' అంటూ చే కందించింది.

'మై గాడ్. ఎక్కడ పోయిందా అ చూస్తున్నా. నేను పారవేసుకున్నవన్నీ జా క్యూపమేగా నీ పని. మొత్తానికి మంచి స యానికివచ్చావు రాగిణీ—ఇదిగో ఈ కొ రకంకూర్పు చూడు. నీ గొంతుతో ఒక్కసా పాడు.'

'అంతా చిత్రంగా ఉండే స్వరకల్ప అన్నది రాగిణి కాగితం చూస్తూ.

'అదే రాగిణీ–ఒంటరిగా గదిలో కూర్చు ఆలోచిస్తున్నాను. రకరకాలకారు హారన్ కిటికీలోంచి వినిపిస్తున్నాయి. ఒకటి 'పా అంటూ దీర్ఘంగా తక్కువ స్థాయిలో అ టుంది. ఊర్ధ్వ శ్రుతిలో మరోకారు 'పా అంటుంది. ఇలా ఒక పది పన్నెండు రకా హారన్‌లు విన్నాను. అవన్నీ జతచేసి కళా ణి (ధీర)లో స్వరకల్పన చేశాను. కారు హార లలో మాత్రానా ఎంత సంగీతం ఉందో. న తమాషా.'

రఘూ వైదుష్యానికి, నిరంతర సాధన రాగిణి మనస్సులో జోహార్లు అర్పించుకుంది

ఏదో హుషారుగా ఆలోచిస్తూ అంతలో అతను సిగరెట్ వెలిగించాడు—రాగి కొంచెం నిశ్చలంగా అతనివైపు చూచి త వంచుకున్నది. రఘూ ఇది గమనించాడు.

'నాకు మీరొక మాట యివ్వాలి మిస్టర్ రఘూ' అన్నది ఆమె రఘూ కళ్ళల్లో సూటిగా చూస్తూ.

ఏమిటన్నట్లు కళ్ళతో ప్రశ్నించాడు రఘూ సిగరెట్ పొగ వదులుతూ.

'హృదయపూర్వకంగా మీకొక మా చెప్పాలని వచ్చాను. వింటానంటే.'

'నీవేమాట చెప్పినా హృదయపూర్వక గానే ఉంటుందని నాకు తెలుసు. త్వర చెప్పు' అన్నాడు రఘు.

'తప్పక మన్నిస్తానని చేతులో చేం వేయం.'

రాగిణి చేతులో చేయివేయించుకుని వ

# ★ జీవనరాగం ★

స్పింది. ఇవాళ నేనొకసారి మీతో చెప్పిన ఉలుజ్ఞాపకం ఉన్నయ్యా రఘుబాబూ! మీ ఆరోగ్యం చెడిపోతోందని, మీరుపొగ త్రాగ

డంపూర్తిగామానెయ్యాలనికనీసం క్రమంగా అన్నా తగ్గించాలనీ చెప్పాను. అది మీరు నవ్వుతూ తేలిగ్గా తీసుకున్నారు. తరువాత

కూడా యెన్నోసార్లు చెబుదామనుకొని, వీలు చిక్కక, బిడియపడి, మనసు నొచ్చుకుంటుందేమోనని చెప్పలేకపోతూవచ్చాను.

అయినా—తలకుమించిన భారం నెత్తిన పెట్టుకుని నిద్రాహారాలు లేకుండా ఏమిటి చెప్పండి? ఒకటా రెండా పన్నెండు పిక్చర్సుకు మ్యూజిక్ ఇవ్వడమంటే మాటలా. రాత్రింబగళ్ళు మీరి విధంగా ఎన్నాళ్ళు పరిశ్రమించ గలుగుతారు. ఆలోచించండి రఘూ ఒక్క నిముషం! రెండు నెలల క్రితం మొదటిసారి మిమ్మల్ని చూశాను. ఇప్పుడు చూస్తున్నాను. అప్పటికీ ఇప్పటికీ మీరెంత రూపుమారి పోయారో మీకు తెలుసా"

ఆమె కంఠం వణికింది. కన్నుల్లో పడుతున్న లైటు వెలుగు జరిగి కదలింది. పెదవి స్వల్పంగా విరిగింది.

రఘూ ఆమె మాట్లాడిన మాటలన్నీ పూర్తిగా విన్నాడు. మధ్య మధ్య ఆమె రుద్ధ కంఠంలోని కదలికను అతను ఆలకించాడుకూడా. బిగబిగించిన తంత్రిపై ఉన్న శ్రుతిలాగినప్పుడు తెగిన ఫిడేలు తీగలా ఆమె గొంతులో చకితధ్వని కలిగి మాటలు మరి రాలేదు. అప్రయత్నంగా ఆమె కంటి రెప్పలు వాల్చింది. రెండు కన్నీటి కణాలు రాల్చింది. ఒరగా మొహం తిప్పుకుని కుర్చీ మీదకి వాలిపోయింది.

బరువుగా 'రాగిణీ — ఏమిటిది–పిచ్చి ఆవేశం నీపూను' అని మాత్రం అన్నాడు రఘూ. చేతిలో సిగరెట్‌ను కిటికీలోంచి అవతలకు విసిరాడు స్వలాభాపేక్షాపగునిలా.

మళ్ళీ అతనే అందుకుని 'నేనొక నిర్ణయానికి వచ్చాను రాగిణీ ఇలా చూడు' అన్నాడు.

ఆమె కళ్ళు తుడుచుకుని వెనుదిరిగి ఆశగా చూసింది. 'నేను కొన్నాళ్ళపాటు అలా పల్లె ప్రాంతాల్లో గాలికి తిరిగి రావాలనుకుంటున్నాను' ఆమె మొహం వికసించింది కనురెప్పలు విశాలంగా విప్పుకున్నాయి.

'అవును రాగిణీ–నిజంగానే వెళదామనుకుంటున్నాను. అది కూడా వెంటనే–రేపే ప్రొడ్యూసర్స్ అందరికీ లెటర్సు రాస్తాను. ఆరోగ్యం బాగులేదనీ, విశ్రాంతి కావాలని–కొన్నాళ్ళు దేశంతిరిగి రావాలని.

'ఏమిటంటున్నారురఘూ......అప్రయత్నంగా అని క్షణంఆగి అయితేమరి ఎక్కడికెళ్ళాలనుకుంటున్నారు.' అడిగింది రాగిణి.

'ఇంకా ఏమీ అనుకోలేదు. పైగా నేను పల్లె ప్రాంతాలను గురించి విన్నవాణ్ణేకాని, కన్నవాణ్ణికాను. చిన్నప్పటినుంచీ బొంబాయిలో పుట్టిపెరిగి, తర్వాత మద్రాసు రావడం కథ అంతా నీకు తెలిసిందే. మళ్ళీ చెప్పడం చర్వితచర్వణం. ఇక అదంతా మరో ఆలోచన. ఇంకా ఆలోకంలోకి


పళ్లువచ్చునప్పటి బాధలా?

పిరమిడ్ బ్రాండ్ గ్లిసరిన్ పళ్లువచ్చునప్పటి బాధను సులువుచేయును






పళ్లువచ్చునప్పటి బాధలా? పసి చిగుళ్ల వాపులా? మీ ప్రేమకు పాత్రమైన బిడ్డ చుట్టుకోండి. దానిని పిరమిడ్ గ్లిసరిన్‌లో ముంచి బిడ్డ పసిచిగుళ్ల మీద మెల్లగా రుద్దండి. త్వరితంగా శమన మగును — దాని తియ్యని ప్రీతియైన రుచిని పిల్లలు ఇష్టపడుదురు. ఇది శుద్ధమైనది, దోషరహితమును, సౌందర్యకారిణియు, కౌమార్యం వినియోగమున్న, ఇంట్లో అనేక ఇతర విధములుగాను ఉపయుక్తమైనది. ఒక సీసాను దగ్గిరుంచుకోండి.

ఉచిత

కరపత్రము: ఈ కూపన్ పూరించి, హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్ పోస్టు బాక్సు నం. 409, బొంబాయి. ఈ చిరునామాకు పోస్టు ద్వారా పంపండి.

పిరమిడ్ బ్రాండ్ గ్లిసరిన్ "ఇంట్లో" ఉపయోగించే విధముల తెలిపే ఉచిత కరపత్రమును దయచేసి నాకు పంపండి.

నా పేరు మరియు చిరునామా

నా కెమిస్టు పేరు మరియు చిరునామా

APWM

PYG-11-X30 TL ఉత్పత్తిదారు: హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్, బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, మద్రాసు.

పోలేదు. అయితే ఎప్పుడు పరిగెడదామా అని, ఈ నాలోకం—అంటే మానవలోకంలోంచి—ఈ మనుష్యుల సమ్మర్దంలోంచి ఎప్పుడు పారిపోదామా అని ఉన్నది. ఒక్క హార్మోనియం, బట్టలూ, బెడ్డింగూ తప్ప జంఝాటం ఏమీ తీసుకు పోవల్సిలేదు. మరి తోడంటావా – అసలేవద్దు – హాయిగా ఒంటరిగా ప్రశాంతప్రపంచంలో ప్రవాసానికి పోతాను." అన్న రఘూ ఉపన్యాస ధోరణి అతురాలా రాగిణికి ఆనందతోరణమైంది. 'అయితే మీరు వెళ్లతగిన ప్రదేశం నేను చెబుతాను – చెప్పమంటారా' అంటూ రాగిణి ప్రశ్నించింది.

'అవశ్యం...అది నీవంతే సుమా' అన్నాడు రఘు.

'నేను కాలేజీలో చదివేరోజుల్లో ఒకసారి విహారయాత్రగా మేం అంతా నాగార్జునకొండ వెళ్ళాం. బహుశః అప్పటి నుంచే నేను జీవిస్తున్నానేమో. ఎవరైనా జీవితంలో ఒక్కసారి తరించాలంటే ఆ ఉత్తుంగ పర్వత శిఖరాలమీద క్షణం గడిపితే చాలు. మిస్టర్ – రఘూ.'

'పట్నాల్లోంచి పల్లెకు వెడుతున్న నేను మిషనరీలోంచి ఇక్కో పెన్షన్లోకి వెడుతున్నాను. కనుక నన్ను మిస్టర్ అనటం మానేయాలి. ఇహపోతే – ఆ సుందరసీమ నా ఆరోగ్యం సంతరించిపెట్టి, ఆ శిఖరాగ్రాలు నా సంగీత సాధనలో ఉన్నత సోపానాలకు చేర్చిన రోజున మళ్లీ మిమ్మల్ని చూస్తాను. అయితే ఈ నాలోకంలోంచి మీకొక్క తెలపవలసింది ఒక్కటుంది. అది తరచు నీ ఆరోగ్య విషయం. ఒకముక్క రాసి పడేస్తూ ఉండు... ఇహ నాకు ఏం కావాలి నా సంగీతంలో నేను డోలలూగగలను. ప్రకృతి సంగీతంలో బ్రతుకు పండించుకోగలను. అంతా నిశ్చింత!' ఆ మాటలకు ఆనందబాష్పాలేమో ఆమె కళ్లలో తళుక్కుమన్నాయి.

తరువాత కొన్ని క్షణాలు హోరుగాలి ఆకట్టుకుంది.

'రఘు బాబూ! మీలా ఎంతమంది నిశ్చింతగా ఉండగలరు చెప్పండి. ఒకవైపునుంచి ఆరోగ్యం పాడి ఆరిపోతున్నా, మీరు ఇంతైనా పట్టించుకున్నారా—మీకు మాత్రం మీ గురించి ఆలోచనేలేదు. అది మామూలు మానవమాత్రులకు సాధ్యమయ్యే విషయం కాదనుకుంటాను.

ఆమె మాటల్లో అర్థానికిమించి అధికంగా ఉన్న ఏదో భావానికి రఘూ తన్మయుడై క్షణం ఆలోచించి 'లేకేం రాగిణీ— నీవున్నావుగా నన్ను గూర్చి ఆలోచించడానికి' అని ఆమె ముఖంవైపు ఉదాత్తంగా చూశాడు. ఆ చూపులో వెతకనక్కర లేకుండా ఏదో భావసంపద ఆమెకు కనిపించింది. హృదయం కొంచెం ఉద్విగ్నమైందేమో. ఆ మాటకు ఆమె చలించింది. మనస్సు చిరకాల మధురాభీష్టం సిద్ధించే చల్లని వేళ తొణికినట్లు తొణికింది; సిగ్గుతో అవనతముఖి అయింది. నిశ్శబ్దంగా ఇలా కొన్ని క్షణాలు గడిచాయి. ఎవరూ మాట్లాడలేదు. కిటికీలోంచి ఎగబోసుకుంటున్న చల్లగాలితో రఘూ గది కదుపునించుకుంటోంది. దూరాన కొయతలుపులు వేస్తున్న మాసున్న చప్పుళ్లు వినిపిస్తున్నవి.


ఆమెలో ఆ నిశ్శబ్దవేళ మూర్తీభవించిన ఉదాత్త లజ్జావిశతత్వానికి, సంస్కార జ్యోతికి రఘుమనస్సులో అప్రయత్నంగా గౌరవం, ప్రేమ పెల్లుబికినాయి.

మళ్ళీ ప్రశ్నించాడు రఘూ.

'బదులుచెప్పవేం రాగిణీ– నే నన్నది


మీకు నమ్మకమైన నీలగిరి తైలం కావాలంటే

కేమిల్ బ్రాండ్ వాడండి



అది కల్తీలేనిది..



నమ్మకమైన నంజనగూడు కుటుంబ ఔషధములను వాడుడు.

నంజనగూడు పండ్లపొడి

తెలుపు, ఉష్ణ ప్యాకెట్లు.

సకల పండ్లవ్యాధులను ఆపి, మాన్పు
బి.వి.యల్. బి. నంజనగూడు పండ్లపొడి (డబ్బి)

శ్రీకర కస్తూరి మాత్రలు — పిల్లలకు, పెద్దలకు శ్రేష్ఠమైన సంజీవి.

కర్ణ (గోరోజన మాత్రలు) — పసిపాపలకు.

బాలక్స్ — విరేచన మాత్రలు పెద్దలకు పిల్లలకు.

జ్వరేగ్ — సకల జ్వరములకు

కాలరెక్స్ — అతిసారము, కలరాకు

జిన్‌జిప్ — జీర్ణవృద్ధికి, పిత్తశాంతికి

స్వాభావిక, పరిశుద్ధ యూనికాన్ తేనె

సోల్ ఏజంట్లు: యునైటెడ్ కన్సర్న్, 54, బందరు వీధి, మద్రాసు-1.

శాఖలు : విజయవాడ, హైదరాబాదు, (స్టాకిస్టులు కావలెను)

# ★ జీవనరాగం ★

పొరబాటు కాదుకదా'

ఆ మాటకు బదులుగా రఘూ కళ్లలోకి ఒక్క త్రుటికాలం ఆమె చూసినచూపు 'నే విన్నది పొరబాటు కాదుకదా' అనే మధుర సందేహంతో మెరపై మెరిసింది. ఆక్షణంలో మరింత ఎగబోసుకున్న చల్లనిగాలికి ఆమె నెన్నుదురున చెదరిన ముంగురులు జిలిబిలిగా లలిత స్వరతరంగాలవలె అనేక వంపు సొంపులతో కదిలి ఆడినాయి.

"నీ హృదయానికి నేను చెప్పకున్న అర్థం నిజమయిందే అయితే ఇంకనాకేం కావాలి రాగిణీదేవి. నన్ను గురించి నేను బాధపడవలసినపనేలేదు.' హృదయపూర్వకమైన తన విశ్వాసాన్ని మాటల్లోకి అనువదించాడు రఘు. అతని హృదయం వేగంగా స్పందించింది. తన ఉద్వేగానికి చల్లగాలి తాకులు ఉపశమనం కలిగించడంలేదు. ఈమాటలతడు పెల్లగిలిరాని లోగొంతుతో అన్నాడు. ఏదో ఆలోచనా వివశత్వంలో తలవంచుకొని అతడు కొంతసేపు ఉండి తిరిగి ఆమెవైపు చూశాడు.

'రాగిణీ—' పిలిచాడు అతను. కుర్చీవెనుకకు తల తిప్పుకుని అవనతముఖియై కూర్చున్న రాగిణి — తన చేతులతో కళ్లు ఒక్కసారి కప్పుకోవడం రఘు గమనించాడు.

'ఇలా చూడు రాగిణీదేవి' మళ్ళీ ఆదుర్దాగా పిలిచాడు రఘూ.

ఆమెను మరే రీతిగా పిలవాలో అర్థం కాలేదు. కాని లీలామాత్రంగా అవగాహన చేసుకున్నాడు రఘు.

"ఇలాచూడవూ..." మరొక్క సారి అర్థించాడు రఘూ.

ఉద్విగ్నశోకావేశ స్ఫురణగా కొంత కదలిక కనిపించింది రఘూకు ఆమెలో.

అతడు కుర్చీలోనుంచి లేచి ఆమెకు ఎదురుగా వెళ్ళి నిలబడ్డాడు. వినమితముఖియైన ఆమె అతనిని చూడలేదు. ఆమెను పలకరించాడు దగ్గరగావంగి – 'రాగిణీ దేవి– నిన్నే–ఇలాచూడు–నేను నీమనస్సునొప్పిస్తే క్షమించు. నేనేమైనాఅపచారంచేశానా... తెలిసి నేనేం చేయలేదు. చనువుతో నేను అన్నవి యేమైనా బాధకలిగించి ఉండవచ్చు మన్నించు' కింకర్తవ్యతా మూఢునిలాగా రఘూ అలా కిటికీ దాకా పోయి నిల్చుని ఆలోచించ సాగాడు.

చిన్నతనంలో– తల్లిదండ్రీ పోవటం విధి రేపిన తుపాను – గూడు పాడై తల్లి పిట్ట తప్పిపోతే రెక్కలురాని పాలపిట్ట విధివిధాన నిహతి! క్షతగాత్రంతో బిదపడి ఏ చెట్టు మొదటనో ఉసురు నిలిచి ఉడిగిపడివుంటే ఏపుణ్యాత్ముడో కాచి రక్షించి రెక్కలిచ్చి నిలబెట్టినట్లు ఏమేమిటో ఆలోచన గుండె బరువెక్కింది.

ఆ పాలపిట్ట రాగిణి. మేనమామ పేదవాడైనా కంటికి రెప్పలా కాపాడి కరుణించిన దాత. ఆమె జీవితాశాలోకవిధాత. సంగీతం నేర్పించి చేతనయినంత వరకు చదివించాడు. తనకు రెక్కలు వచ్చేసరికి అవి ప్రసాదించిన ప్రత్యక్ష దైవతం మామయ్య మరణించాడు. తనకు తనే మిగిలింది. ఇంట్లో పెద్దదిక్కు అత్త...ఇదీ రాగిణి జీవితం!

ఎప్పుడో రాగిణి వినిపించిన ఆత్మకథ రఘూ మనస్సులో ప్రతిధ్వనించింది. కంటి వెంట వేడి కన్నీరు జాలుగా ప్రవించి రివ్వున వీచే చల్లగాలికి చల్లనారి ఆరిపోతున్నది. ఆ నిశ్శబ్దవేళ అలాకొన్ని క్షణాలు సాగింది.

'రఘు బాబూ' బరువుగా వెనకనుంచి హీన స్వరంతో పిలుపు.

రఘు చలించి వెనుదిరిగాడు. తన హృదయందాక ఎదిగి నిలుచున్న మానవతా స్వరూపమా అన్నట్లు రాగిణి నిలబడివుంది. కాలాంభోధరాలు క్రమ్మి జడివానకురిసి వెలిసి ప్రశాంతమైన వినీల విశాల ఆకాశంలాగా ఆమె నిర్మలవదనం అతని కళ్లకు అద్దినట్లు కనిపించింది. ఆమెలో అణగిన సహనశీలం ప్రస్ఫుటితంచేస్తూ నెన్నుదురు కాంతిగా విశాలంగా ఉన్నది. ఆమెలోని అనుభవం, శీలం, సంస్కారం జ్యోతిర్మయంగా ఆమె నిడుదకన్నులలో సాక్షాత్కరించాయి. తుఫాన్‌లో దెబ్బతిన్న పాలపిట్ట చంటిబిడ్డను చూసినంతటిజాలితో రఘూ నిలువునా నీరయిపోయాడు. అయితే మరుక్షణంలో పెరిగి పెద్దదై ఉత్తుంగ వియత్తల వీధులలో విశృంఖలంగా ఎగుర నేర్చిన తరువాత ఆపాలపిట్ట పిల్లను చూసిన సంతృప్తిని కూడా రఘూ పొందాడు.

'ఇందాక మీరన్న దేమిటి రఘూ' ఆమె జలుబు శేష వినిపించే మంద్రగాత్రంలో ప్రశ్నించింది.

'అన్నది ఇంత బాధకలిగిస్తుందనుకోలేదు రాగిణీ. బహుశా నేనన్నమాటలు నీకు బాధ కలిగించి ఉంటాయి. అంతేనా' అనునయంగా అంతఃకరణతో అడిగాడు రఘూ.

'ఇంకా నన్ను పరీక్షిస్తున్నారా. నిజమే నాకు బాధకలిగింది. అయితే దానికి పరిహారమేమిటో తెలుసా.' ఆమె గాలిపెదవులు మరొక్కసారి వణికాయి. కన్నుల్లోకి ఆమె సూటిగా చూడలేకపోయింది. ముఖంలో భయసంభ్రమాలు ధ్వనించే ఒక అలసత్వం అలలు రేగింది. ఉద్వేగభావప్రభంజనంలో కనురెప్పలు చిగురుటాకుల్లా కదిలాయి. గ్రీష్మానిలాహతికి ఎండి మోడైన నిశ్చల ప్రకృతి హృదయంపై రాలిన తొలకరి జల్లు తెరలాగా ఆమె చూపులు ఆవేదనా భారంతో బరువెక్కిన అతని హృదయంలోకి దూసుకున్నాయి.

'పరిహారం చెప్పందే ఎలా తెలుస్తుంది' ఊహించి స్వరకల్పనచేసే ట్యూన్ కాదుగా' రఘు తేలికగా అనగలిగాడు.

రఘూకు దగ్గరగా కొంచెం జరిగి, 'అన్నది ఆచరించటమే నేమో!' అందించే ఊహల్లో రఘూ కళ్లలోకి ఆమె నిశ్చలంగా క్షణం చూసి లేతువెలుతురులోంచిముఖాన్ని తనఛాయ తెరలోకి తిప్పుకుంది.



చిత్రం: టి. భూమాదేవి, చిత్తూరు.

# ★ అన్వేషణ ★

(31-వ పేజీ తరువాయి)

కృష్ణమూర్తి కోపంతో ఉగ్రుడై పోయాడు. రాణీ! నువ్వు అలా నవ్వేమాటయితే నాటకాలనుంచి విరమించుకొని నవ్వుతూ కూర్చోవడం మంచిది యింట్లో! కృష్ణమూర్తి తీవ్రంగా నిరసించాడు రాణిని.

కృష్ణమూర్తి మాటల్లో మందలింపు కన్న ఏదో అనురాగంతో కూడిన ప్రత్యేకమైన కోపం బాగా నూపింది రాణికి. కృష్ణమూర్తి ప్రవర్తన, పదేపదే మందలింపు, తన్ను ప్రత్యేకంగా అవమానించినట్లు భావించింది. నాటకాలలో గలిగిన అభిరుచి చంపుకోలేక పరమహంస వెళ్ళిపోయాక తిరిగి స్వయంగ కృష్ణమూర్తిని కలుసుకొని నాటకాలలో వేస్తానని వినయంగా తన ఒగ్గడం వల్ల, కృష్ణమూర్తి తన పై సర్వాధికారాలు ఉన్నట్లు సంచరిస్తున్నాడు అనుకుంది రాణి.

'సరేలెండి... నేను నవ్వుతూనే యింట్లో కూర్చుంటాను! అంటూ తన బేగ్ తీసుకుని చరచర వెళ్ళిపోయింది రాణి. కృష్ణమూర్తి ఆశ్చర్యపోయి, ముఖ భంగిమలు సరళంగా మార్చి ఆమెను పిలిచినా రాణి తిరిగిరాలేదు. ఆమె వెంటబడితే తనకు గౌరవభంగమని ఊరుకున్నాడు కృష్ణమూర్తి. రాణి నిష్క్రమణతో రిహార్సల్సు స్తంభించి పోయాయి కొద్దిరోజులు.

తరువాత కృష్ణమూర్తి వెళ్ళి రాణిని బతిమాలాడు యీ నాటకం అయేదాకానైనా నటించమని. రాణి చివరకు ఒప్పుకుంది. నిష్క్రమణ నాటక ప్రదర్శన జరిగింది. రాణి, శివరాం, భీమారావు పాత్రలు అద్భుతంగా ఉన్నాయన్నారు ప్రేక్షకులు. నగరిలో వివిధ ప్రదేశాలలో నాటకం మళ్ళీ మళ్ళీ ప్రదర్శింపబడింది. కృష్ణమూర్తికి దర్శకుడిగా పేరు ప్రతిష్ఠలు ఇనుమడించాయి. కాని రాణి కృష్ణమూర్తిమీద చనువు పూర్తిగా తగ్గించుకుని ముభావంగా మసలసాగింది. ఇక ముందు నాటకాలలో నటించనని స్పష్టంగా చెప్పేసింది. కృష్ణమూర్తి యిరుకునపడి పతమతమౌతూ బాధపడసాగాడు. శివరాం వీరి ప్రవర్తనల్లోని పరివర్తన గమనించక పోలేదు.

ఒకరోజు నాటక ప్రదర్శన పూర్తిచేసుకుని శివరాం యింటికి రాగానే రాత్రి పదిగంటలైనా యింటినిండా విద్యుద్దీపాలు వెలుగుతున్నాయి. ఇంట్లో జనం అలికిడి వినిపించింది. వీధి తలుపులు ఓరగా తీసి ఉన్నాయి.

బ్రహ్మయ్యగారు మంచంమీద ఓరగా పడుకుని మూలుగుతున్నారు. సుభద్రమ్మ ఆయన కడుపు వేడినీళ్ళ బుడ్డితో కాచుతోంది. ప్రక్కనే ఉన్న యూకలిప్టస్ ఆయిలు వాసనలు గుమ్మున గది అంతా వ్యాపించాయి. ఇరుగుపొరుగు అమ్మలక్కలిద్దరు గదిలో ఒకమూల నిలుచుని సంప్రదిస్తున్నారు.

శివరాం రాగానే అమ్మలక్కలు తల వంచుకుని పమిటలు సర్దుకుని, కొప్పులు సవరించుకుని, గబగబ అంగలు వేసుకుంటూ, ముసిముసినవ్వులతో నిష్క్రమించారు. బ్రహ్మయ్యగారికి కడుపునొప్పి ఉపద్రవంగా వచ్చి గంటనుంచి బాధపడుతున్నారని తల్లి చెప్పింది శివరాంకు. శివరాం తాతయ్యను పలకరించాడు. ఒక్క నిముషం యింట్లో ఉండకుండా, యింట్లోవాళ్ళకంటే వీధిలో మనుష్యుల యోగక్షేమాలు ఎక్కువ అవసరంగా తిరుగుతున్న శివరాం రాత్రి ఆలస్యంగావచ్చి బాధ మధ్యలో పలకరించడం బ్రహ్మయ్యగార్కి పుండుమీద కారం చల్లినట్టయింది. సమాధాన మియ్యక మామూలు ధోరణిలో మూల్గసాగారు. పరిస్థితులు తన పై భీష్మించుకున్నాయని గ్రహించుకున్నాడు శివరాం. తక్షణం డాక్టరును తీసుకువస్తానని బయలుదేరాడు. మాట్లాడని బ్రహ్మయ్యగారిలో సంచలనం కలిగింది. ప్రొద్దుననగా పోయి రాత్రి యింటికివచ్చిన మనిషిని మళ్ళీ వీధిలోకి డాక్టరుకోసంతో లేవని మధనపడ్డారు లోలోపల. సుభద్రమ్మ దృశ్యం చూస్తూ ఏమీ అనలేక ఊరుకుంది.

అరగంటలో డాక్టరు కారుమీద వచ్చారు. బ్రహ్మయ్యగారి శరీరం, వక్షం పరీక్షించారు. ఒక యింజక్షను పొడిచారు. మందులు యిస్తానని శివరాంను వెంటబెట్టుకు పోయాడు. శివరాం తిరిగి యింటికి వచ్చేటప్పటికి రాత్రి పన్నెండుగంటలయింది. అప్పుడు విస్తరిముందు కూర్చుని చల్లబడిన మెతుకులు ఆరగిస్తున్న శివరాంను చూసి సుభద్రమ్మ బాధపడింది. బ్రహ్మయ్యగారు వాత్సల్యంతో కరిగి పోయారు.

చేతులు కడుక్కుని గదిలోకి వచ్చిన శివరాంను పిలిచి ఇంతరాత్రి ఎందుకురా పోయి డాక్టరును పిలుచుకు వచ్చావు... పాపం!...నీ భోజనం మరీ ఆలస్యమై పోయిందే! అన్నారు ఆప్యాయంగా బ్రహ్మయ్యగారు.

'ఫరవాలేదు తాతయ్యా!' అంటూ నవ్వుతూ శివరాం పక్కమీద వాలాడు.

తాతయ్యా మనస్తత్వాన్ని అర్థం చేసుకున్న శివరాం కొంతకాలం యింటిపట్టున మసలుతూ తల్లికి ఆయనకు కొంత మానసిక సంతృప్తి యివ్వడం మంచిదని నిర్ణయించుకున్నాడు. తీరిక సమయాల్లో యింట్లో కూర్చుని తాతయ్యతో కబుర్లు చెబుతూ కాలక్షేపం చేసేవాడు.

శివరాం దృష్టి పొరుగింటి గృహాల మీద మసిలే వ్యక్తులమీద వాలింది. ఇంతవరకు ఎవరెవరో తెలియని శివరాంకు, ప్రతి వ్యక్తితో మాట్లాడకపోయినా ఫలానా వారి తాలూకు అని మాత్రం గుర్తుపట్ట గలుగుతున్నాడు. ★

(ఇంకా వుంది)

# ★ జీవనరాగం ★

ఆ మధురానుభూతితో కోటి కొత్త సంగీత ప్రవంతులు రఘూ మానస సరోవరంలోంచి జాలువారినాయి.

'సంగీత దర్శకుడికి కొత్త పరీక్ష పెడుతున్నారు అయితే' అన్నాడు రఘూ నేల చూపు చూస్తూ వెనుదిరిగి అడుగులు వేస్తూ-

'ఏమిటో అది' లితర్కంగా అడిగింది రాగిణి.

'హృదయవీణను అనురాగానికి మేళవించడం-'

ఇద్దరూ రసవాహిని పొరలి కలకలమన్నట్లు నవ్వుకున్నారు ఒక్కసారి. ఆ వేళలో గోడ గడియారం 'ఠంగు'న గంట కొట్టింది. ఆమెజడలో శిలంలా కనిపించకుండా దాగిన సంపెంగ ఘుమాయింపు అతని హృదయానికి ప్రథమంగా కొత్తగా సోకింది.

'అయితే రేపేనన్నమాట ప్రయాణం. నా కింతకన్నా కావలసింది యేముంది-' అనురాగం ఆలాపించుకుంటూ మీరు ఏకోకిల గానంతోనో అక్కడె శ్రుతికలుపుకుని నన్నుమరచి పోగూడదా ......నా జీవితవీణ మీరందించే సరికొత్తరాగ రచనకు ఆశగా ఎదురుచూస్తూ ఉంటుంది సుమా.'

ఇద్దరి ఆర్ద్రమైన నవ్వుల వెలుగులో రాగిణి సెలవుతీసుకుంది. ★

(ఇంకా వుంది)


## నారసింహ లేహ్యము



బంగారుతో చేరినది. మేహము, బలహీనత, నిస్సత్తువ వగైరా హరించి బలము రక్తవృద్ధి కల్గించును. 20 టి డబ్బి రు. 3-8-0 పోస్టేజి రు. 1-1-0

పి. ఎ. ఎ. అండ్ కంపెనీ ఆయుర్వేద సమాజం, పెరిదేపి (PO) నెల్లూరుజిల్లా.



# సవరాగం

## వేటూరి సుందరరామమూర్తి

(గతవారం తరువాయి)

రెండో కంటికి తెలియకుండా అనుకున్న ప్రకారం ప్రశాంత ప్రపంచంలో పల్నాటి సీమలో మాచెర్ల స్టేషన్‌లో రైలు దిగాడు సంగీత దర్శకుడు రఘూ. అతనితో పాటు సాయంగా ప్రక్క వాద్యం పద్మనాభం కూడా వచ్చాడు. ఎర్రమట్టి ప్లాట్‌ఫారం నిండా రాలిన పండురావి ఆకులతో పసుపు కుంకుమలు తీర్చినట్లున్నది మాచెర్ల రైల్వే స్టేషన్.

పద్మనాభం మాచెర్ల ఊరు బాగా యెరుగున్నవాడు. అతను పల్నాటివాడు కావడం వల్లనే ఎగబెట్టి వెళ్ళడానికి రఘూ కోరికపై అతను వచ్చాడు. రఘూకు కావలసిన సరంజామా కోసం అతను ఊళ్లోకి వెడుతూ రఘూను స్టేషన్‌మాస్టర్‌కి పరిచయంచేసి అతని గదిలోనే కూర్చోబెట్టాడు.

అక్కడి ప్రజలంతా పల్లెటూరి పల్లెవాటు కట్టులో వస్తాదుల్లా ఉన్నారు. బలిష్ఠమైన ముక్కు, తీవ్రంగా ఎర్రవారుగా ఉన్న కళ్లు, గండ్రతనం కొట్టవచ్చినట్టున్న ముఖం. గండరాళ్ళ నిలువు విగ్రహాలు. కొత్త తీరాలకు తోచిన అయోమయపు చాటుసాటిలా రఘూ పరిసర వాతావరణం గమనిస్తూ మధ్య మధ్య పనిలో నిమగ్నుడైన స్టేషన్‌మాస్టర్ వేస్తున్న ప్రశ్నలకు సమాధానాలిస్తున్నాడు. తాను కొన్ని ప్రశ్నలు అడుగుతున్నాడు.

సాయంకాలం నాలుగుగంటలకు కారులో రఘూ, పద్మనాభం, కొత్తగా కుదిరిన వంటవాడితోను కావలసిన సరంజామాతోను బయలుదేరారు. పెట్రోలు తామే పోయించుకొని డ్రైవర్‌కు మామూలు యిచ్చే పద్ధతి మీద స్టేషన్‌మాస్టర్ ఒక స్థానిక వర్తకుని కారు ఏర్పాటు చేయించాడు.

మాచెర్ల ఊరులోంచి కారు పోతుండగా అక్కడ చాలా షాపులకు 'నాగార్జున సోడా షాపు', 'నాగార్జున వస్త్రాలయం', 'నాగార్జున విహార్' ఇలా బోర్డులు కనుపించాయి. తను వెళ్ళబోయే ప్రాంతంకూడా ఆ నామధేయం కలదే— నాగార్జునకొండ. అక్కడ కృష్ణవేణిపై నిర్మిస్తున్న బ్రహ్మాండమైన ప్రాజెక్టుకూడా నాగార్జున నామాంకితమే. ఒక్కసారి రఘూ నాగార్జునుని గురించి సర్వశాస్త్రాలు తెలిసినవాడనీ, సిద్ధపురుషుడనీ తాను విన్నవి జ్ఞాపకంరాగా, సంగీత శాస్త్రంలో నాగార్జునునికి ప్రవేశం ఉండేదేమో ననిపించింది. ఆ విషయం తెలిసిన వాళ్లను ఎవరినయినా అడగాలనుకున్నాడు వీలుచిక్కినప్పుడు.

ఉత్తుంగ పర్వతశ్రేణికి రివ్వున ఎగి పోతున్న కారులోంచి అల్లంతదూరా చిత్రకారుడు రచించిన దివ్యచిత్రాలుగ శోభస్కరంగా కళ్ళను, మనస్సును సంతో పెడుతున్న మనోహర దృశ్యాలపై చూస్తూ రఘూ— వాటిస్నేహం — ఆశ్రయ కోరి తాను ఆ ప్రపంచంలోకి అడుగుపెట్టి విషయం జ్ఞాపకం చేసుకున్నాడు. మాచె ఊరువిడచి కారు పర్వత ప్రదేశంలోకి ప్ర శించింది. మెలికలు తిరుగుతూ ఎత్తు పల్ల లతో అనంతంగా పాములా వంపులు తిరు తున్న దారి సవరసకన్నడ రాగప్రస్తార లాగా ఉన్నది. రాళ్ల బాటలో వడుస్తున్న కారునక్రాల సవ్వడి, దానితో మిళితమై కారు ఇంజన్ శబ్దం వరదలో ఏరు ఝో పెడుతున్నట్టుగా ఉన్నది. చెవుల్లోకి దూ కుంటున్నది ఈదురుగాలి. దూర దూరా కొన్ని పర్వతాలు నిశ్చల తపస్సమాధిలో మునిగిన సంయమీంద్రులవలె గంభీరముగా కనిపిస్తున్నవి. తనలో దారిగడచినకొద్దీ కల గుతున్న ఆహ్లాదంలో, రఘూకు రాగిణి చెప్ప మాటలు రూపందాల్చి ఎదుట నిలుస్తున్నట్టుగ




## పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ సరియైన దర్శనుగురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేది, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపండి.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీలగాయతు 12మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయముకలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, విధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జిలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవయినా వున్న యెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన ఫోకట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. DevDutt Shastri, Raj Jyotishi (WP-13) Jullundur City.




'ఈనో' మరియు 'ఫ్రూట్ సాల్ట్' అను మాటలు రిజిస్టరు చేయబడిన ట్రేడు మార్కులు
గ్లాక్సో లేబొరెటరీస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్


ఉన్నాయి. భువినుంచి దివికి సశరీరంగా పయనిస్తున్నట్లు రఘూ తలపోశాడు.

'ఆకసము భూమి అంటేసలాడే' అపర వైజయంతంలో పునర్జన్మ ఎత్తినట్లు రఘూ దిగాడు. కొండపైన విహార యాత్రీకులకు వసతికల్పించే ఒక సుందర ఆరామంలో అతడు ఒక కుటీరం అద్దెకు తీసుకున్నాడు. ఏదో చెప్పరాని ఔన్నత్యం అనుభవిస్తున్న హృదయంతో రఘూ కుటీరంలో ప్రవేశించాడు. పద్మనాభం సరంజామా సర్దడంలోనూ వంటవాడు ఇతర సంభాళింపుల్లోను నిమగ్నులయ్యారు.

నిడుపాటి సరుకుచెట్లూ, విశాలమైన మైదానాలు, కొండలు, కోనలు, లోయలు, చుట్టూ పెట్టని కోటల్లాగా ఆవరించుకుని కౌగలించుకుంటున్న పర్వతశ్రేణి, మధ్య కోనల్లోంచి మలుపులు తిరిగి మెలికలు తిరుగుతూ నీలి చీనాంబరం కట్టిన లతాంగిలా ఒయ్యారంగా తరలిపోతున్న కృష్ణానది – ఒక్కసారి గాలి పీల్చుకు నేందుకు అలా బైటికి వెళ్ళిన రఘూకు కనిపించిన సుందర దృశ్యాలు. ఇన్ని అందాలు, ఇంతఆనందం, సమృద్ధిగా ఒక్క చోట, కాలపరిమితి లేకుండా, టికెట్ కొనకుండా, తెరమీద కాక, నిజంగా అనుభవంలో సాక్షాత్కరిస్తాయని రఘు ముందెప్పుడూ అనుకోలేదు. రక్తం ఒక్కసారి ఆనందాతిరేకంతో జలజలా నాడులలో ప్రవహించింది. ఏదో అలజడిలా లోన ఆనందం ముప్పిరిగొన్నది.

బంగారువన్నెకు తిరిగిన సూర్యకాంతి. కొంచెంగా చలిగాలులు– నిటాగ్గా పొడుగ్గా ఉన్న నీడలు. పర్వత శ్రేణిమీదనుంచి సూర్యుణ్ణిచూసే తనకన్నకూడా ఇంకా పల్లంలోకి పోతున్నాడు. ఆ దృశ్యం తన్మయుడై చూశాడు రఘూ. కోలాహలంగా రకరకాల పక్షులు, పిట్టలు కేరింతలాడుతూ తమ తమ గూళ్ళకు చేరుతున్నాయి. ఆ వనీ ప్రదేశంలో జీవుల దైనందిన వ్యాపారానికి రాత్రి విశ్రాంతి చేరువౌతున్నట్లు రఘు గ్రహించాడు. భీమ్‌ప్లాస్ లో ఒక్కసారి నేదతీరేలాగా ఒక్క విశాలస్వరం అలాపించాడు ఉత్సాహంగా. వెనుదిరిగాడు. ఆ నాదం ఒక్కటే ఆ చుట్టుపట్లనీ ఆవరించింది. కొండలు, కోనలు గంభీరంగా ఆ నాదం విని ప్రతిధ్వనించినయ్. రాచుకు పోయిన తనగొంతు ప్రౌఢంగా, స్వచ్ఛంగా వెనుకనుంచి అశేషంగా నినదిస్తుండగా కనుమసక చీకట్లో కుటీరంచేరాడు రఘూ. వెంటనే వేడికాఫీ అందించాడు వంట చేస్తున్న వెంకన్న – సామాను జాగ్రత్తగా అమరుస్తున్నాడు పద్మనాభం.

అతని విహారకాంక్షకు, సత్యానంద రస పిపాసకు కలిపురుషుడు 'అంతా ఒక్క పాటేనా' అన్నట్లు తెరలాగాడు. కుటీరంలో వెంకన్న వంటచేస్తుంటే పక్కనేవున్న బెడ్డింగుమీద కూర్చొని కిటికీలోంచి బయటి ప్రపంచాన్ని రఘు వీక్షిస్తున్నాడు. కిటికీలోంచి రివ్వున దూసుకువస్తున్న చల్లనిగాలి అతనికి నవజీవనం ప్రసాదిస్తోంది. గుబురుగున్న చెట్లు, జీబురున్న చీకటి, ముదురు నీలిరంగులో అనంతాకాశం అసంఖ్యాకంగా మెరసిపోతున్న నక్షత్రాలు, హంసల్లాగా అంగుబాటులో తేలిపోతున్న తెలిమబ్బులు కిటికీఅవతల కటికచీకటిలో ఉంటూండి ఉడి గుండి మిరుమిట్లు గొలుపుతున్న మిణుగురు పురుగులు – "ఏమిటివి వెంకన్నా – ఆ మెరిసేవి?" అంటూ ప్రశ్నించాడు రఘూ వెంకన్నను. మిణుగురుపురుగులు అన్నాడు వెంకన్న. వాటినిచూస్తుంటే తనలో తనకు జిలిబిలి 'జలతరంగ' ధ్వనులు వినిపింపసాగాయి.

భోజనందగ్గర క్రిందకూర్చోటం పట్టిచ్చినట్టుంది రఘూకి జొన్నరవ్వరొట్టెలు రెండు వరి అన్నం, కారం, ఉప్పూ దిట్టంగ వేసి ఉబాయించిన వంకాయబజ్జీ. గడ్డపెరుగు— ఉండవలసిన సంభారం సాంబారు లేదు. జొన్నరొట్టెలు బొద్దుగా మన్ను తిన్న పాముల్లే పడివున్నాయి కంచంలో. రఘు రొట్టెముక్క తుంచడానికి చాలా అవస్థ పడ్డాడు. చపాతీలాగే ఉంటుందనుకున్న రఘూకి అది నములుంటే చప్పగా రావడం నోరుఅంతా కొట్టుకుపోవడం జరిగింది. నోటి పూతి వాడకిమల్లే తయారయింది నోరు— ఒకేమంట. అంకెళ్ళ చెప్పిచేసినయ్ నములగా నములగా—వరిఅన్నం వంకాయబజ్జీ వేసి కలుపుకుని ముద్ద నోట్లో పెట్టుకున్నాడో లేదో గంగవెర్రులెత్తినట్లు 'వాటర్ వాటర్' అని గోలపెట్టాడు రఘూ. ముచ్చెమటలు పోసినయ్ రఘూకి. దబ దబా ఆత్రంగా మంచినీళ్ళు అర్చు కొర్చుకుని తాగాడు రఘు. పద్మనాభం అందుకుని 'వెంకన్నా – ఏమిటివంట? పాత చెప్పులల్లే నలిగిచావని రొట్టెముక్కలూ, నోరంతా మండిపోయే పచ్చడీని' అన్నాడు 'అదేంటి బాబూ నోట్లో వేసుకుంటే కరిగిపోతుంటే- చక్కగా ఎర్రవాగ్గా వేగి రొట్టెముక్క – కావాలంటే పచ్చట్లో కారం ఓరవ్వ తగ్గిసా సెహానించి' అన్నాడు దేశవాళీమాటల్లో తీరుగా వెంకన్న. మిగిలిన అన్నంలో గడ్డపెరుగు వేసుకుని తిన్నాడు రఘు. దహించుకుపోతున్న ఆకలిలో ఆ గడ్డపెరుగు అతనికి అమృతప్రాయంగా ఉంది. రసనకు సంతృప్తి కలిగింది. కడుపునిండా మంచినీళ్ళు తాగాడు.

కింద బెడ్డింగు పరుచుకుని గోడ వానుకుని కూర్చున్నాడు రఘు. హోరుగా పెనుతూ బయట ఈదురుగాలి వీస్తోంది. చూరుకు వేళ్లాడుతున్న గుడ్డిదీపం గాలికి ఊగుతూన్నది. తిన్నచోట్ల శుభ్రంచేసి ఎదురుగా కూర్చున్నాడు వెంకన్న. పక్కనున్న హార్మోనియంపెట్టెపై వేళ్ళతో లలితంగా దరువు వేస్తూ ఏదో ఆలోచిస్తున్నాడు రఘు. పద్మనాభం పక్కగదిలో సామానులు అమర్చడంలో ఉన్నాడు.

'వెంకన్నా, నీకేమైనా పాటలొచ్చా' అన్నాడు రఘు.

'ఎక్కే నా మొహం. నాకేం వచ్చునండి బాబూ, మోటచాకిరీ చేసుకు బతికేవాణ్ణి.'

'మీ దేవూరు?'

'మాచెర్లనండి.'

'మీ ఊళ్లో మంచిపాటకులెవరైనా ఉన్నారా?'

'అయ్యో, మా వూళ్లో లేకేమండి. ఈ చుట్టుపట్ల మా ఊర్ని కొట్టేది లేనేలేదండి. ఇటు సత్తెనపల్లి, పిడుగురాళ్ల ఈమధ్యలో పాతాసి బసవయ్యంటే యమపేరన్నమాట. నేతి చిరతపటి తత్వం అంగుకున్నాడంటే మళ్ళీ రేజీ యిరిగిపోతుందండీ'

ఈ మాటలకు పొరలి నవ్వాడు రఘు. స్థానిక సంగీతస్థాయిని లీలామాత్రంగా తెలుసుకున్నట్టు భావించాడు.

మళ్ళీ అందుకున్నాడు వెంకన్న "ఇప్పుడిప్పుడు కుర్రకారంతా వచ్చి, సినిమాపాటలంటూ లల్లాయిపదాలు మొదలెట్టారుగానండి యెనకటిపాట లెక్కడ – యెనకటి పాటకు లెక్కడ. నమ్మినా సరే నమ్మకపోయినా సరే గానండి బాబూ — మాచెర్ల దాసుగారనీ మొన్నటిదాక కూడా ఉన్నారండీ ఆయన గజ్జెకట్టి స్టేజీమీద నిలబడి గొంతు విప్పి 'శంభో' అనగానే చెట్లమీద కాకులన్నీ ఒక్కసారి లేచి బిట్లు ఎగిరిపోయేవండి – నిద్రపోతున్నవాళ్లు ఒక్కమైన ఉలిక్కిపడి లేచేవాళ్లండి. హర్లాం గిసపడేదండీ ఆగొంతు- గాస్‌లాంతేర్లు ఆమోతకి ఎగిరిపడి ఆరిపోయేవండి – అయ్యో – ఆకాలం అంతా తీరిపోయింది – ఇప్పుడెవడికొక్కావాలండీ – హరికథలూ, తత్వాలూ, తరంగాలూ – ఎక్కడ చూసినా ఈ సినిమాలు – ఎలికమీద పిల్లి, పిల్లి మీద ఎలిక కతలూ, లల్లాయిపదాలూ–" అన్నాడు ఉపన్యాసధోరణిలో వివిధ రసాలు ప్రదర్శిస్తూ వెంకన్న—

వస్తున్న నవ్వాపుకుని ఆ అమాయకత్వానికి సంతోషించాడు రఘు.

'మరి సినిమాపాటలంటే నీకిష్టంలేదా వెంకన్నా' రఘు ప్రశ్నించాడు.

నిశ్చితాభిప్రాయం వ్యక్తంచేసే చూపుతో చూపుడువేలు తిప్పుతూ సూటిగా వెంకన్న 'బాబూ, పాటంటే భక్తీ, భావమూ ఉండాలి. బుద్ధి కలిగించాలి. అంతేగాని

పెరీరా వారి
షిమార్
కుటుంబానికంతా
ఉపయోగపడు దగ్గు నివారిణి
అన్ని షాపులలోనూ దొరకును
వ్యాపార వివరములకు వ్రాయండి
విల్‌ఫ్రెడ్ పెరీరా ప్రైవేట్ లి.
మద్రాసు-7
53-TG




సర్వ గర్భాశయ వ్యాధులను పోగొట్టి, ఆరోగ్యమగు సంతానము కలుగజేయును. అన్నిచోట్ల దొరకును. సీసా 2-8-0
కృష్ణా లేబరేటరీ బెజవాడ

## తెల్ల వెంట్రుక లుండవు

రంగులనుచూచి మోసపోవద్దు. అది తాత్కాలికము మా సువాసన "విశ్వకళ్యాన్ తైలం" అనేక వనమూలికలతో ఆయుర్వేదపద్ధతిలో తయారైనది. 50 సం॥ వయస్సువరకు వెంట్రుకలను నల్లగా వుంచును ... మెదడుకు చల్లదనమిచ్చును. ఉన్మాదము, తలనొప్పి వగైరా జబ్బుల రానీయదు. "జ్ఞాపకశక్తి", కంటిచూపును వృద్ధిచేయును. కొద్దిగా నెరసివుంటే ఒక సీసా రు. 5; 3 సీసాలు రు. 12. సగము నెరసివుంటే ఒకసీసా రు. 6; 3 సీసాలు రు. 15. పూర్తిగ నెరసివుంటే ఒక సీసా రు. 7-లు 3 సీసాలు రు. 18-లు పనిచేయలేదని ఋజువుపర్చిన పూర్తి సొమ్ము వాపసు చేయబడును. కోరినవారికి పూచీ.

INDRA AYURVED BHAVAN,
(A. P.) P.O. Rajdhanwar (H. Bagh)

అందమునకు
ఆరోగ్యమునకు
వసంత్
సబ్బులు



వసంత్ సోప్ వర్క్సు లిమిటెడ్,
వసంత్ నగర్ :: మదరాసు.



తరచుగా
మూత్రవిసర్జన

తరచుగా మూత్రము వెలువడుట మిక్కిలి ప్రమాదకరమైనచిహ్నము. శరీరాన్ని గుల్లచేయగమేకాకుండా యీ వ్యాధి, తనబంధంలో చిక్కిన వారిని ఆరోజాకారోజు మృత్యువుకు ఆపన్నుని చేయును. ప్రథమదశలో శారీరక మానసికశ్రమను ఉద్రేకించకుండుట, నడుములో నొప్పి, జీర్ణ మాంద్యము, కౌడల్లో తిమ్మిరి, నరముల బలహీనతతో యీ వ్యాధి పొడచూపును. పై లక్షణములతోకూడిన వ్యాధికి వెంటనే తగిన చికిత్స చేయించకున్నచో, అధిక దాహం, ఆకలి, గొంతు, నోరు యెండుట, దురదలు, కాళ్ళలో నగుల్లు తూకంతగ్గడం, శరీరమంతా పోట్లు, కీళ్ల నొప్పులు, కంటిపొరలు, క్షయ, గడలు, రాచపుండ్లు, యిట్టి భయంకర బాధాకరమైన వ్యాధులు యెన్నో సంభవింపవచ్చును.

"వీనస్‌ధారమ్" మాత్రలు వాడి, అనేక వేల మంది తమబాధల నుండినివారణపొంది మృత్యుకరాళమునుండి రక్షింపబడిరి "వీనస్ ధారమ్" శాస్త్రీయ పద్ధతులమీద, ప్రాచీన యూనాని వైద్యవిధానప్రకారం అమూల్య ఓషధుల, శాకపదార్థముల, ప్రాణాధిక క్షారముల సారముతో తయారైనవి. "అమిత దాహం తగ్గి.... పలుమారు మూత్రవిసర్జనచేయు అవసరము, 2 లేక 3 రోజులలోనే మీకు చాలాభాగము నివారణగును కొద్ది రోజులలోనే మీకు సగానికిపైగా స్వస్థత చేకూరినట్లనిపించును. "వీనస్ ధారమ్" కొద్ది వ్యయముతో, సుఖముగా, తేలికగా సేవించవచ్చును. దీనికి ప్రత్యేకపథ్యము లేదు నిరాహారముతో నుండే అవసరంలేదు. రోగులు పుష్టికరమైన ఆహారము తినేందుకై రోగులు యిదివరకటికంటే యెక్కువరకాల ఆహారపదార్థములు తినికొనవచ్చును. వివరములు గల ఇంగ్లీషు కరపత్రములు అడిగినచో ఉచితముగా పంపబడును.

ధర: 50 మాత్రల సీసా రు. 6-75
ప్యాకింగు పోస్టేజి ఉచితము.
లభించు స్థలము:
VenusResearch Laboratory (A.PW)
P. O Box No. 587, Calcutta.


# ★ జీవనరాగం ★

కుక్కలూ నక్కలూ అరుస్తున్నట్లు యేం చేంటోపాడు మోతలు - అయ్యో పెట్టి పాడు లల్లాయిపదాలు పాడితే పిల్లా మేకా యేమైనా బాగుపడతారా అంట. అసలు ఈ సినిమాల్తో వచ్చింది దేశానికి చేటు. పిల్లలు చెప్పిన మాట వినకుండాపోతున్నారు' అని ప్రకటించాడు.

రఘూ కోరికపై, రఘూ, వెంకన్నా కిట కిట లాడుతూ బిర్రబిగిసిన తలుపు తెరుచుకొని రివ్వున ఎగబోసుకుంటున్న గాలిలోకి వచ్చారు. కృష్ణపక్షపు కటిక చీకటి. ముదురు నీలంరంగులో విశాలాకాశం, చిత్ర-చిత్రంగా అసంఖ్యాకంగా మెరసిపోతున్న కోటాను కోట్ల నక్షత్రాలు రఘూకు నివ్వెరపాటు, ఆశ్చర్యం, క్రమంగా ఆనందం కలిగించాయి. స్వతహాగా భగవంతునిలో విశ్వాసంగల రఘూ 'ఈ విశ్వరూపంలో నేనెంత' అనుకున్నాడు. స్వల్పప్రజ్ఞగల బుద్ధితో ఆ విశ్వరూపానికి అతడు నివ్వెరపడడం సహజమే. గుబురుకున్న చెట్లలోంచి వ్యాపిస్తున్న చిమ్మచీకట్లు, మిణుగురు పురుగులు చూసి ఆకాశమే భూమిదాకా ఆవరించుకుంది కాబోలు ననుకున్నాడు రఘూ. జోరున ఎగబోస్తున్న గాలిపాటులో అతని బలహీన శరీరం జీవాలు నింపుకుంటున్నట్లు ఉత్సాహం కలిగింది. 'ఇది దృశ్యం కాదు - అనుభవం' అనుకున్నాడు రఘూ. ఆ అనుభూతిని పట్టలేని అల్పహృదయంతో తబ్బిబ్బయాడు. తన మనసులో ఏవేవో మధురమైన కలవరాలు కలిగి అన్నీ అన్ని రకాల జిలిబిలి రాగాలుగా కూనరాగాలు తీశాడు రఘూ.

అలానడచి కొంతదూరం రఘూ వెంకన్న వెళ్ళారు. అంతటితో ఆపర్వతం ఆఖరు. అది ఆకొండ అంచు. అక్కడనుంచి గంభీరమైన ఒకలోయ. ఆలోయలోనుంచి చల్ల చల్లని నెమ్మగాలులు రివ్వునవీస్తున్నాయి. ఆ లోయలో ఏవో మిణుకు మిణుకుమంటూ దూరంగా కనిపిస్తున్నాయి. ఒకవేళ నక్షత్రాలు లోయల్లో పారే కృష్ణలో ప్రతిబింబిస్తున్నాయేమో ననుకున్నాడు. అవి కేవలం ప్రతిబింబాలుగా లేవు. చుట్టూ మిణుగురు పురుగులు, అనంతాకాశంనిండా లక్షలాది నక్షత్రాలు, ఎక్కడో లోతుగా ఉన్న కొండలోయలోనూ మినుకుమినుకుమంటూ కళికలే. 'ఏమిటవి-వెంకన్నా ఆ లోయలో వెలిగేవి' అడిగాడు రఘూ.

'ఏవో చెంచులగూడెంలో దీపాలై ఉంటాయి. లేకపోతే అదేమైన పల్లెపట్టయినా అయిఉండాలి' అన్నాడు వెంకన్న.

చెవుల్లో చాలాసేపటినుంచి గీవురుగా పురుమంటూ రొదగా ఉంది. అవి కీచురాళ్ళని, ఎక్కడో దూరంనుంచి వినిపించే ఒక వింతధ్వని 'వరుడుజాతి' నక్కలదని వెంకన్న చెప్పాడు. కీచురాళ్ళరొదతో శ్రుతి కలుపుకుంటే దైవతస్వరచ్ఛాయ రఘూకు కనిపించింది.

క్రొత్త ప్రపంచంలో నూతనానుభూతులకు పులకిస్తూ రఘూ ఆ రాత్రికి కుటీరంచేరి పరచిఉన్న పక్కపై శయనించాడు. అంతకుముందే అన్నీ సర్ది అలసిఉన్న పద్మనాభం గుర్రుపెడుతున్నాడు.

కుటీరంలో వెచ్చగా ఉంది. కీచురాళ్ళ రొద అట్టే వినిపించడంలేదు. నేల విడచి గాలిలో తపస్సు చేస్తున్న యోగిలా గుడ్డి దీపం మిణుకుమిణుకుమంటున్నది. కిటికీలోంచి ఉండుండి ఆత్మీయంగా చల్లగాలి తాకుతున్నది. రఘూ ప్రక్కపై ఒత్తిగిల్లిన ఆ క్షణంలో కనురెప్పలు బరువై మూసుకుపోయాయి. వాటికింద అతని కళ్లలో రాగిణి రూపు నిశ్చలంగా నిలచిపోయింది.

* * *

చిత్రచిత్రానుభూతులతో ఆందోళిక రాగంలా సాగిపోతున్నది రఘూజీవితం. ప్రక్కవాద్యం పద్మనాభం ఆ మరునాడే వెళ్లిపోయాడు. తను ఒంటరివాడై పోయాడు. క్రొత్త ఆత్మీయుడు వెంకన్న ఒక్కడే మిగిలాడు. అప్పటికి రఘూ నాగార్జునకొండచేరి వారంరోజు లయింది.

అతని ఆరోగ్యం కొంత చక్కబడింది. గొంతు స్ఫుటంగా, సుగమంగా ఉండి అతని ఆనంద ప్రకటనకు సాధనగా ఆలాపన సాగుతున్నది. కుటీరంముందు కొండఅంచున కూర్చుని అతడు ఎదర లోయను తిలకిస్తూ, చుట్టుపట్ల తిరుగుతూ సుఖంగా ఏ బాధ్యతలూ లేకుండా కాలం గడుపుతున్నాడు. ఇన్నాళ్ళుగా వాయిదా వేస్తూవచ్చిన రఘూ అక్కడ ఒక చెట్టు మొదట కూర్చొని రాగిణికి ఉత్తరం వ్రాయడానికి ఉపక్రమించాడు. అది చల్లని సాయంకాలపు వేళ.

చిరంజీవి రాగిణీదేవికి-ఆశీర్వచనములతో. నేను వారంరోజులనుంచీ జాబు వ్రాయాలనుకుంటూ వ్రాయలేకపోయాను. నీ సలహా ప్రకారం-ఇంతదూరం వచ్చి ఒంటరినై పోయాను మొదట్లో-కాని ఇక్కడ ప్రతి అణువు నన్ను ఆకర్షించి ఆనందం కలిగిస్తూంది. ఈ ఉత్తరం వ్రాస్తుంటే ఇటు ప్రక్క దక్షిణపులోయలోంచి వీచే చల్లగాలులు నన్ను ఎంత ఆత్మీయంగా స్పృశిస్తున్నాయో నీకు నా అక్షరాలు చెప్పలేవనుకుంటాను. ఈ గాలుల చల్లదనం చూస్తే నీ చల్లని చూపులు సైతం అసూయతో ఎర్రబడిపోతాయి!

ఇక్కడ నేను పొందుతున్న అలౌకికానందాన్ని పురస్కరించుకుని, నాకీ

ఆప్యాయంగా ఆహ్వానం ... 

ఆస్కారం కలిగించినందుకు ముందుగా నీకు కృతజ్ఞత తెలుపుకుంటున్నాను.

ఇక్కడ చల్లగాలులు నిత్యం ఆప్యాయంగా తాకుతూ పరామర్శిస్తాయి. చుట్టుపట్ల కొండలన్నీ చల్లని పచ్చని చెట్లతో చుట్టూ వారకుని కౌగిలించుకున్నట్లు ఉంటాయి. అమ్మ ఒడిలో ఆదమరచి నిద్రపోయే పసిపాపలా నేను ఈ లోయల్లో హాయిగా విశ్రాంతి తీసుకోవచ్చు. ఇక్కడ నాతో మాట్లాడటానికి ఎవ్వరూ లేరు—జిలిబిలి పలుకులు పలుకుతూ, అర్థంకాని భాష మాట్లాడే రకరకాల శుకపికాలు తప్ప ఈ ఒంటరితనంలోకి ఎప్పుడు ఎవరు వచ్చి పలకరించినా నా ఆనందానికి అంతు ఉండదు. ఆ అదనుకోసం ఎదురుచూస్తానే అనకో. కాని ఈ క్రొత్తలోకంలో నన్నెవరు పల్కరిస్తారు?

కృత్రిమంగా ఆనందం, కల్పించుకుని, డబ్బువెచ్చించి, కాలపరిమితితో దాన్ని అనుభవించే ప్రపంచంనుంచి సంబంధంలేని ఈ మరోప్రపంచంలోకి వచ్చిపడ్డ నేను అపారానందాన్ని పొందుతున్నాను.

పరస్పర విశ్వాసాలు ఉఛ్వాసాలుగా గాని బ్రతికే జనసమ్మర్దంలోంచి, ఎన్నడూ ప్రకృతిసౌందర్యాన్ని, కనీసం విశాలాకాశాన్ని సూర్యచంద్రాగులను కూడా చూడటానికి నోచుకోని వ్యావృతులనుంచి డాక్టర్లండగా ఆరోగ్యానికేమని, ఫ్యానులుండగా చల్లగాలికేమని ధీమాలుపోతూ బ్రతికే పాడుప్రపంచంనుంచి నేను నీ కంటి వెలుగుకిరణం చూపించినదోవనే ప్రయాణించి ఈ సువిశాల సుందర ప్రపంచంలోకి వచ్చాను.

ఉంగరాల్లోపొదిగే రంగురాళ్లూ, సంగీత పరికరాలు బాగుచేయడానికి అప్పుడప్పుడుపయోగించే ఆకురాళ్లూ, రోడ్లన్నీ సిమెంటుచేయడానికి తోలే కంకరరాళ్లూ ఇటుకరాళ్లూ — ఇటువంటి నిర్జీవమైనరాళ్లు తప్ప యెరుగని నేను ఇక్కడ సంగీతరసోత్తేజం కలిగించే సజీవమైన కీచురాళ్ళను చూశానుసుమా. అవి కనపడవట! విన్నాను. మద్రాసులో జవరాళ్లూ, నట్టువరాళ్లూ సజీవమైన రాళ్ళేకదా అంటావేమో — అంటే నేనేం చెప్పలేను. ఇక్కడ మామూలు రాళ్ళుకూడా సజీవమైనవిగా నేను భావిస్తాను. అక్కడ సజీవమైనవికూడా జీవిస్తున్నట్లు నేను భావించలేను. ఎందుచేత అంటే కారణం అదంతా కృత్రిమలోకం.

నా అనుభవాలు గడచిన కొద్దిగంటల్లోనే ఎన్నో ఉన్నాయి. రాత్రి నిద్రతిస్తే అనుక్షణం ఒక అనుభవమే—నీళ్ళల్లోంచి బయటపడేసిన చేప ఎలా గాలికి ఉక్కిరిబిక్కిరి అవుతుందో, నేను నిశ్శబ్ద నిబిడాంధకారంలో రాత్రి అలా కాసేపు ఉక్కిరిబిక్కిరి అయ్యాను.

మరొక్కమాట రాగిణీ—సంగీతం అనేది ఎక్కడుందని నీ ఉద్దేశం? కళాకేంద్రాల్లోనూ, స్టూడియో రిహార్సల్ రూములోనూ లేదు. నా ఇరవైమూడేళ్ళ జీవితం వాటిల్లోనే గడిపాను చాలావరకు. ఆ అనుభవంతోనే సుమా నేనీ మాటలు అంటున్నది. సంగీతం అనేది ఇక్కడ పుట్టి నిత్య ప్రవర్ధమాన మవుతున్నది రాగిణీ! మన గాన పిపాసకొద్దీ ఈ సంగీతాన్ని కృత్రిమంగా అందించుకునేందుకు, అనుభవించేందుకు మనం వివిధ సంగీత వాయిద్యాలు ఉపయోగించుకుంటాం. భగవంతుని ఆరాధనకు మానవ నిర్మితమైన విగ్రహాలు ప్రతిష్ఠించుకుని భక్తులు పూజించడంలేదు? అలాగే అనంతమైన సంగీతాన్ని విశ్వనాదాన్ని అనుభూతికి మేళవించుకుని తరించడానికి మానవుడు పడేపాట్లన్నీ ఆ పరికరాలు. విగ్రహం దైవానికి ఎంతవరకు ప్రతినిధి? మన గానం ఈ విశ్వసంగీతానికి అంతే ప్రాతినిధ్యం వహిస్తుంది.

ఒక్కసారి నీవే ఆలోచించు. కీచురాళ్ల నిస్వనం—హోరుగాలిలో స్వరం ఎంతవరకు ఏ వాద్యం పలకగలదు? పలికితే సహజత్వం ఎంతవరకు ఉంటుంది.

ఈ స్వరార్ణవంలో నేను-సాధనద్వారా లోతులు చూసి తరించాలని ఉవ్విళ్లూరుతున్నాను.

ఏ సత్కార్యానికైనా ఉత్సాహాన్నిప్రసాదించే ఉదార హృదయం నీది. నాకీ జీవితంలో మిగిలిందల్లా ఒక్కటే తృప్తి. నీ విశాల నేత్రాల చల్లని చూపుల సాయంతో నేను ఎంత పురోగతినైనా సాధించుకోగలను. అసలు నీ శ్రేయోభిలాష నాలో నిత్యంవినిపించే మధుర సంగీతం.

పొడుగాటి ఉత్తరం రాశాను. పాడి మాటలు కావనే భావిస్తాను. విచిత్రం రాగిణీ! పాడిదగ్గు కూడా రావడంలేదు. ఒక్క సంతోష విషయం చెప్పి ఈ ఉత్తరం ముగిస్తాను; అంటే త్వరలో రెండో ఉత్తరం రాస్తాను.

నేను సిగరెట్లు మానేశాను. అసలు ఇక్కడ తాగ బుద్ధి కావడంలేదు.

వెంటనే జాబు వ్రాస్తావుకదూ—మన ప్రొడ్యూసర్లు ఏమన్నదీ—ఎవరేమనుకున్నదీ—పద్మనాభం క్షేమంగా చేరిన సంగతీ.

అభిమానపాత్రుడు,
రఘు.

(ఇంకావుంది)


ఒక కప్పు
కమ్మని ఆంధ్రాకాఫీ త్రాగండి

ఆంధ్రా కాఫీ

దాని రుచి, సువాసనలు మీలో ఎంతో చురుకును పుట్టించి మీకు మిక్కిలి తృప్తిని కలుగజేయును.

ఆంధ్రాకాఫీ ఇండస్ట్రీ
H. O: 2 వ లైను బ్రాడీపేట, గుంటూరు-2.



కుమారి మాత్రలు (Regd)
ఋతుకాలములో అనేక బాధలుపడే స్త్రీలకు అనుకూలమైన ఔషధం సాదా రు. 3. స్పెషల్ రు. 5. ఎక్స్ట్రా స్పెషల్ రు. 8. పెద్ద మందుల షాపులన్నింటిలో దొరుకును.
P· Devee & Co.. (AP) Calcutta 4C



డాక్టర్ డిగ్రీ పొందండి!
ఇంటిలో తీరికగా కూర్చొని వుండేప్పుడు, పోస్టల్ ట్యూషన్ పొంది, ప్రభుత్వ రిజిస్ట్రేషన్ పొందిన కాలేజి ద్వారా మీరు డిప్లొమా పొందవచ్చును. ఉచిత ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి.
Indian Homeopathic College,
(AWM) Jullundur City.

# జీవనరాగం

## వేటూరి సుందరరామమూర్తి

(గతవారం తరువాయి)

ది శరదృతువు. రాత్రి వేళ కాలేదు. సాయంకాలం ముదిరింది. రఘూ లేఖ గించేసరికి పశ్చిమదిశాంగి పర్యంకంమీద య్యాడు తలవాల్చాడు. వ్రాసిన లేఖను కొక్కమారు రఘూ తిరిగి చదువుకొన్నా . తనలాగా, తన మనోభావాలలాగా, తన నికిలాగా తన శైలికూడా మారిన విషయం కడు గుర్తించాడు. 'నీ అభిమానపాత్రుడు' నే చివరి మాట చదివే వేళకు చీకటి బాగా సిరి అక్షరాల నిజరూపం బాగా కనిపించను. ఇంతలోనే ఆకుల నీడలు పడీపడనట్టు లేఖపై పడటం రఘూ చూశాడు. గలగల గుతున్న రావి ఆకులలోనుంచి అలవా తహాసంలా చందమామ కనిపించింది. యలోనుండి కొండపైకి షికారు వచ్చిన గాలులు రఘూ శరీరాన్ని తాకి మనస్సును మోమో పరామర్శించాయి. వివిపించని ఏవేవో సమాధానాలు రఘూ మనస్సులో ప్పుకున్నాడు.

గత వర్షర్తు లక్షణము గాను, ఆగామి హేంత ఋతు చిహ్నము గాను ఆరాత్రి ప్రసను లో మంచు పొడిపొడిగా రాలుతున్నది. ంచు పరదాల చాటున కొండలు, కోనలు, ట్లు, . చేమలు—ఇవన్నీ దోబూచులాడు న్నట్టుగా ఉన్నాయి. ఆ మంచు తెరలలో దరి చెదరి తారలు కొన్ని తళుకుమన్న మున తరుణులవలె మెరుస్తున్నాయి. వెన్నె ల రెక్కలువచ్చి ఎగిరిపోతున్నట్టు నవ్వడి స్తూ తెల్లకొంగలు బారులు బారులుగా గురుతున్నాయి.

ఈ ప్రకృతి శాంత ఆనంద శోభనంలో ఘు పరవశుడైనాడు. గుండె వేగంగా స్పందించింది. హార్మోనియం పలికించుకుంటూ గాన్నేపు వెన్నెలలో పదాలు పరదాగా డుకోవాలనుకున్నాడు. వెంకన్నను పిల గాడు. బదులు లేదు. ఆ వెన్నెలవానలో తడిసి గాను కట్టిన గుడిసెలాగా కుటీరం ఎర్రగా ట్టుపెన కనిపిస్తున్నది. ఆనందానుభూతికి వ్యక్తీకరణలేక అతని హృదయం బరు క్కింది.

రఘూ నడచి లోపలకు వెళ్లాడు. పొయ్యి పె గిన్నెలు కాలుతున్నాయి. వెంకన్న లేడు. కుటీరం వెనుక భాగానికి రఘూ వెళ్లి క వింత దృశ్యం చూశాడు. అంతే ఒక సహజ దృశ్యాన్నే అనుకోనకుండా చూశాడన్నమాట.

అక్కడ ఒక చెట్టు తిన్నెపై కూర్చున్న వెంకన్న తన వృద్ధాప్యపు కంఠస్వరంతో వెక్కివెక్కి ఏడుస్తున్నాడు. అతను రఘూను చూడలేదు. ఏమిటీ వింతకి రఘూ కొంచెం ఆలోచించాడు. వెంకన్న దగ్గరకు మెల్లగా నడచి వెళ్ళి వెనకనుంచి అతని భుజంపై చేయి వేశాడు. వెంకన్న కొంచెం ఆశ్చర్యపోయి చకితుడై రఘూవంక చూశాడు. అతని కళ్లు వాచి ఎఱ్ఱబడి వెన్నెల్లో వెక్కిరిస్తున్నాయి. కాలువకట్టిన కన్నీటిని తుడుచుకుంటూ—పేలవంగా నవ్వి ససంభ్రమంగా 'షికారు అయిందా బాబూ' అన్నాడు వెంకన్న. అంతలో అలా స్వస్థుడై వెంకన్న ప్రశ్నవేసి సమాధానం అపేక్షించకుండా గుడిసెలోనికి వెళ్ళిపోవడం రఘూకు మరింత ఆశ్చర్యం కలిగించింది.

యాభై ఏళ్ళు పైబడ్డ వెంకన్న ఒక తరహా మనిషి. అతను వయస్సుకుమించిన వృద్ధుడులా కనిపిస్తాడు. అతని ముఖం అనేక నిగూఢ అనుభూతులు పొందినట్లు ఉంటుంది. అతని గొంతులో చిన్న కదలిక ఉంది. అది శిల పరిపక్వతను స్ఫుటంగా తెలియజేస్తుంది.

అతనికి ఏదైనా మెత్తని విషయంవిన్నా, జాలికొల్పే ఏ సంఘటన చూసినా వెంటనే కన్నీరు అప్రయత్నంగా కన్నులలో నిండుకునేది. తానై కొన్ని ఆర్ద్రమైన విషయాలు మాట్లాడబోయినపుడు గొంతు పెల్లగిలి వచ్చేది కాదు. తాను చెప్పదలచుకొన్న దానికి బదులు కంటనీరు ఉబికివచ్చేది. అతణ్ణి ఆర్ద్రహృదయుడుగా రఘూ మొట్టమొదట గుర్తించాడు.

అయితే—ఇవన్నీ చూస్తే వెంకన్న జీవితంలో ఏదో అవ్యక్తమైన నిగూఢమైన గాథ ఒకటి ఉండి ఉండాలనిపించింది. ఏదో పెద్ద దెబ్బతగిలిఉండాలి. లేదా—మహాజాలికరమయిన ఘట్టం అతని గతజీవితంలో ఉండాలని ఎవరైనా అనుకుంటారు. అతను జీవితంలో ఏకాకి. ఒకఉదయమే రఘూ వెంకన్నను అడిగాడు. 'మీ ఆవిడ పోయిందికదా—నీకు పిల్లలు లేరా' అని. ఎందుకు అడిగానా అన్నంత పశ్చాత్తాపంకూడా పొందాడు. ఆ ప్రశ్న అడిగినప్పుడు వెంకన్న శోకావేశానికి లోనుఅయ్యే పరిస్థితిని అతికష్టంమీద ఆపుకున్నాడు. సమాధానం చెప్పనేలేదు.

ఈ కొద్ది అనుభవంలోను వెంకన్న ప్రవర్తనలో అట్టడుగున నిగూఢంగా, అవ్యక్తంగా మెదలుతున్న ఈ కథను బయటికి లాగాలని కూడా రఘూకు అనిపించింది.

కుటీరంలోకి వెళ్ళిన వెంకన్నతోబాటు రఘూకూడా వెళ్లాడు. హార్మోనియం బయట చెట్టుక్రింద పెట్టుకుని వెంకన్నను పిలచాడు. వెంకన్న సంగతి తెలుసుకోవాలన్న రఘూ ప్రయత్నం వ్యర్థమయింది. వినయంగా నే-పనితొందర పేరుతో వెంకన్న విషయం చెప్పలేదు. అయితే ఎప్పుడో చెబుతానన్నాడు వెంకన్న. ఆ సమయం ఎప్పుడుకి ఎటువంటిది?

వికలమైన మనస్సు సంగీతం కోరగా, సంగీతం పాడుకున్న హాయినిద్ర కోరింది. ఆ చల్లని వెన్నెల రేయిలో తన కుటీరంలో వెచ్చగా నిద్రించాడు రఘూ.

* * *

లోకంలో ఉదయకాలమంత మనోహరమయిందిలేదు. ఉషస్సులో సకల జీవులు తమ పుటకను జ్ఞాపకం తెచ్చుకుని పులకిస్తాయి. ప్రతిరోజూ జీవితంలో ఒక పుటక లాటిదే. సువిశాల ప్రపంచమంతా చీకటి తెరలో దోబూచులాడి—గుట్టుచప్పుడు కాకుండా నిశ్శబ్దంలో నక్కి తెల్లవారుతుండగా తిరిగి కలకలా నవ్వుతూ హృదయ వైశాల్యంతో దర్శనమిస్తుంది.

పక్షులు వృక్షపటలిపై చెలరేగుతూ కిలకిలారావంతో కోలాహలం చేస్తున్నాయి. సూర్యోదయం ఇంకా కాలేదు. డికాషన్లో పోస్తున్న పాలలాగా క్రమంగా చీకటిలోకి తెల్లని ఉదయ కాంతులు జొరబడుతున్నాయి. సూర్యుడు కనిపించకుండానే అలుముకుంటున్న కాంతి, చర్మచక్షువులకు కానరాకుండానే భగవంతుడు జీవులపై వెదజల్లే కరుణాప్రసారంలా ఉన్నది.

వెంకన్న తెల్లవారుఝామునే లేచి పాలకు వెళ్లివచ్చి కాఫీ పెడుతున్నాడు. కాలకృత్యాలు అంతకుముందే తీర్చుకుని నుదుట శ్రీ వైష్ణవనామం దిద్దుకుని, రామదాసుకీర్తన చల్లనిరాగంలో పాడుకుంటున్నాడు. పరిపక్వమయిన గాత్రంతో ఆ కీర్తన ఏదో జీవిత వేదాంతాన్ని బోధిస్తున్నది.

రఘు మేల్కొన్నాడు. కళ్లు తెరచి చూస్తే—కుటీరం—క్రిందరాలిన తాటియాకు

ముక్కలు - తాటినిట్టాళ్ళు - కిటికీలోంచి బయట కనిపిస్తున్న సువిశాల వన్యప్రాంతం లోయలు కొండలు, హృదయానందనమైన వెంకన్న గీతం -

జిల్లుమని వీస్తున్న చలిగాలికి వణుకుతూ వంగి వంగి నడుస్తూ వెంకన్న ఇల్లు చక్క దిద్దుతున్నాడు తత్వం పాడుకుంటూ. కుంపటిపై గిన్నెలో నీళ్ళు తెర్లి ఆవిరికి ఎగిరి ఎగిరి పడుతున్న మూత రఘూను లెమ్మని తొందరిస్తున్నది. కళ్ళు తెరిపినబడి కాలకృత్యాలు తీర్చుకొని.

కాఫీ సేవించాడు రఘూ.

తెల్లగా తెల్లవారింది. మంచుతెరలు చించుకుని తరలి వస్తున్నది. బంగారునీరులా లేయెండకాంతి- వెంకన్న గీతం సన్నగా శ్రావ్యంగా ఆలపిస్తూనే కసవు చిమ్ముతున్నాడు. బయట కొండరాయి తిన్నె మీద కూర్చున్న రఘు 'వెంకన్నా-నీవు పాడే కీర్తన యే రాగం' అని ప్రశ్నించాడు మెల్లగా. ఆ పాటలో లీనమైన రఘూ ఆ దేరాగంలోకి చేరకపోవడంతో ఆశ్చర్యపోతున్నాడు. ఏవో కొన్ని రాగాలఛాయలు ఉన్నా - ఒకటీ రెండూ కాదు. అనేక ఛాయలు అస్పష్టంగా ఉన్నాయి. ఆ గీతంలో కేవలం శారీర స్వారస్యంగాని, రాగమధురిమగానీ రఘూను ఆకర్షించలేదు. శ్రుతీ, ప్రక్క వాద్యాలు వాటి ప్రసక్తే లేదు. మరి ఏమిటి అందులో మహిమ? మొత్తంమీద ఆ పాట అతన్ని కరగిస్తున్నది. అలా తను బహుశః అనలేడు. అనడానికి రాగం అంతకన్నా బాగా అనగలడు. కాని ఆ ఆర్తి, హృదయం అందులో తను ప్రతిష్ఠించలేననుకున్నాడు రఘు. ఉషఃకాలంలో, ఆ ప్రకృతిసీమలో, ఆ రీతిలో, నిర్మలంగా, హృదయపూర్వకంగా చేస్తున్న ఆ గానం రఘూను మైమరపించడంతోపాటు ఏదో అంతర్వర్తినిగా స్మృతిని కలిగించింది. వెంకన్న చెప్పాడు: 'మా పాటల్లో రాగాలు ఉండవు బాబూ. ఉంటే మాకు చేతకానూ కావు. అందులో ఉండేదల్లా భక్తిరసం.' రఘూ హృదయంలో తళుక్కుమంది-ఒక కొత్తవిషయం. సంగీతం రక్తికట్టడానికి కావలసిన అమూల్యరసం - 'భక్తి' అనుకున్నాడు. అయితే ఆ రసం సిద్ధించడానికి సైతం సాధన అవసరం అని అతనికి తెలుసు.

వెంకన్న పెట్టిన వేడినీళ్ళు పోసుకుని, విజయపురివైపు నడిచాడు రఘూ ఆ ఉదయకాలంలో - వెంకన్న కూడా తోడుగా నడిచాడు. దాదాపు ఒక మైలు పట్నం చిముక్ బూట్లతో నడవడం కష్టమైంది రఘూకు. ఆ కొండరాళ్ళ గండ్రతనానికి అకుల్లాంటి చెప్పులు తాళలేకపోయాయి. ఎత్తుపల్లాల్లో నిటారుగా దిగుతున్న కయ్యల్లో, ప్రయాసపడుతూ నడుస్తున్నాడు రఘూ వెంకన్నను అనుసరిస్తూ. తుమ్మచెట్ల క్రిందరాలిన పసుపుపచ్చపూవుల దొంతరలోపడి సూర్యకాంతి మరింత పచ్చనై ప్రకాశిస్తోంది. అరుణవర్ణంలోంచి క్రమంగా ప్రౌఢుడౌతున్న బాల సూర్యుడు రఘూ వెంకన్నలతో పాటు అల్లంతదూరాన ఉండి జతగా వస్తున్నాడు. గుట్టలచాటునుంచి, చెట్ల గుబురులనుంచి మధ్య మధ్య తొంగిచూస్తున్న సూర్యుణ్ణీ, ముందుదారిని, చూస్తూ నడుస్తున్నాడు రఘూ- వెంకన్న తల వొంచుకుని నడుస్తున్నాడు. దూరదూరంగా మనుష్యులు కనుపిస్తున్నారు. మానవుల ఉనికికి పెట్టని విశేషణాలుగా ఉండే కోళ్ళు, కుక్కలు, కూడా ఆ చుట్టుపట్ల కనిపించాయి. ఏటవాలు గుట్టకు చెయ్యి చూపుతూ వెంకన్న 'అదే విజయపురి' అన్నాడు. రఘూ ఒక్కసారి తాము నడచివచ్చిన వెనుకదారి చూసుకుని 'ఇప్పటికి కొత్త మనుష్యలోకంలోకి వచ్చామన్నమాట' అన్నాడు అప్రయత్నంగా.

విజయపురి ఊరబయట నుంచి రఘూను కొంచెం వింతగా చూడడం మొదలుపెట్టారు జనం. నిన్న సాయంకాలం వ్రాసిన ఉత్తరం అక్కడ తపాలాపెట్టెలో జారవిడిచాడు రఘూ పప్పులూ ఉప్పులూ కొని పాలవాడితో పాలు బాగా పిందలకడ తెస్తూ ఉండమని చెప్పి, కూరా నారా కొని వెంకన్న సాగాడు. రఘూ అనుసరించాడు. అప్పుడు ఎనిమిది గంటలవుతుంది.

విజయపురి వీధివెంట నడుస్తున్న రఘూకు కొంత బెరుకుతోచింది. అందరిలోకి తన వేషం పట్టిచ్చినట్లుగా ఉండటంతో చాలామంది నిటార్గా నిలబడి తనవైపే చూస్తున్నారు. అక్కడి వారి వేషభావలు రఘూకూడా చోద్యంగానే చూడసాగాడు. వీధినిండా పేడనీళ్లు చల్లి ముగ్గులు ముచ్చటగా తీర్చి ఉన్నాయి. వేదూడలు తోకలెత్తి అక్కడక్కడ గంతులేస్తున్నాయి. ఒక అరుగుమీద పండుముసలి- ఒక తాత కొలుసుపడి ముసలి పేనుతున్నాడు వణుకుతున్న చేత్తో వడలిన మోకాళ్లమీద. జియ్యర్‌దాసు మంచి గుమ్మడికాయ ఆకృతిలో మెరుస్తున్న రాగిపాత్ర నెత్తిన కుదురుగా పెట్టుకొని, కాలిగజ్జెల ఘలంఘలతో చిరతలు మోగిస్తూ భజనగీతం పాడుతున్నాడు. ఆ పాట వింటూ మెల్లగా సాగుతున్నాడు రఘూ. అతనికి ఆ జియ్యర్ వేషం నేటి సినిమా నారదుడి వేషంకన్నా ఎంతో బాగా, సహజంగా ఉంది. క్రిందికి దిగిఉన్న చూరులోనుంచి కుందిలో జొన్నలు తొక్కుతూ కూనలమ్మపదంపాడుతున్నారు కొందరు అతివలు. ఆయాసంతో కూడిన హుంకారంతో, గాజుల సవ్వడితో దంపుడు శబ్దంతో వారి జానపదగీతం ఎంతో రక్తి


# LEUCODERMA

(శ్వేత కుష్టు)

వలన యెంతమాత్రం భయపడనక్క లేదు. మావద్ద గల ప్రఖ్యాత ఆయుర్వేద ఔషధములు సులభముగా, నమ్మకంగా తెల్ల, ఎఱ్ఱ మరేరకమైనపాడైనను, శరీరంలో యేభాగమునందున్నా పోగొట్టును. వేనకువేలు మా మందు విజయమునుగూర్చి ప్రశంసిస్తున్నారు. వైవ్రూత, లోనికి మందు సీసా 1 టి

రు. 7/- మాత్రమే.

Vaidyaraj Ramsharam Lalgup (AP.)PO. Rajdhanwar(H.Bagl






# ★ జీవనరాగం ★

...న్నది. వెంకన్నా, చూశావా రఘు.
...టు ఎంత బాగుందో' అన్నాడు తన ... గ్రామం మెల్లిగా వెనకబడుతున్నది.
...ం తోటివాడితో పంచుకుంటూ గోడకు పిడకలు కొడుతున్నారు కొందరు


## పళ్లువచ్చునప్పటి బాధలా?

**పిరమిడ్ బ్రాండ్ గ్లిసరిన్ పళ్లువచ్చునప్పటి బాధను సులువొనర్చును**



పళ్లువచ్చునప్పటి బాధలా? పను చిగుళ్ల వాపులా? మీ వ్రేలికి మెత్తని గుడ్డ చుట్టుకోండి. దానిని పిరమిడ్ గ్లిసరిన్‌లో ముంచి లేత పనుచిగుళ్ల మీద మెల్లగా రుద్దండి. త్వరితంగా శమన మగును — దాని తియ్యని ప్రీతిమైన రుచిని పిల్లలు ఇష్టపడుదురు. ఇది శుద్ధమైనది, ఔషధరీత్యాను, సౌందర్యకారిగాను, కాంమార్యం నిమిత్తమున్ను, ఇంట్లో అనేక ఇతర విధములుగాను ఉపయుక్తమైనది, ఒక సీసాను దగ్గిరుంచుకోండి.




**ఉచిత**

కరపత్రము: ఈ కూపన్ పూరించి, హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్ పోస్టు బాక్సు నం. 409, బొంబాయి. ఈ చిరునామాకు పోస్టు ద్వారా పంపండి.

పిరమిడ్ బ్రాండ్ గ్లిసరిన్ "ఇంట్లో" ఉపయోగించే విధముల తెలిపే ఉచిత కరపత్రమును దయచేసి నాకు పంపండి.

| నా పేరు మరియు చిరునామా | నా కెమిస్టు పేరు మరియు చిరునామా |
| --- | --- |
| ______________________ | ______________________ |
| ______________________ | ______________________ |
| ______________________ | ______________________ APWM |

PYG-13-X30 TL ఉత్పత్తిదార్లు: హిం.లి.లి. (ఆ) బ్ర.లి., బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, మద్రాసు.


మునసమ్మలు. కర్రమీద ఓరగా వాలి నిలబడి చుట్ట కాలుస్తున్నాడు ఒక రైతు రఘూ నశైపనిగా చూస్తూ. ఒక పల్లపడుచు 'తోటకూర, గోంగూర, బీరకాయలు' అని ఖంగుమనే గొంతుతో కేక వేస్తూ సుడిగాలిలా ఒక సందులోనుంచి మరో సందులోకి దూసుకుపోయింది. కూరలమ్ముతూ, విసురుగా చేతులు ఊపుతూ, నెత్తిన బుట్ట ఓయ్యారంగా పెట్టుకొని కాలిగజ్జెల సందడితో ఆమె తనముందుగా మిలమిలలాడే కళ్లతో కొడవలివంటి బులాకీ ముక్కుకు తగిలించుకొని పక్కసందులోనికి పోయిన తీరు 'తోడి' రాగ ఆరోహణా క్రమంలోని విసురులాగా, వడిలాగా తోచింది.

మజ్జిగ, వెన్న, వాసనలు, పేడనీళ్లు చల్లిన ఘాటు పల్లెటూరి వాతావరణానికి ముఖ్య విశేషణాలు. ఆ వూరు విడవగానే అతనికి ఆ వాసనలు అట్టే కనిపించలేదు.

ఆ ఊళ్లో నడుస్తున్నంతసేపూ అనుభవ వైవిధ్యం పొందిన రఘూకు ఒక్క చేమన్యలో అంతరాయం కలిగింది. ఒక కాపలాకుక్క అతని పట్నపు వేషాన్ని చూసి కొంతదూరం వెంబడించి అరచింది. అది వలుగుకూ మాడడానికికూడా కొంత హేతువైంది.

ఊరి బయటకురాగానే మళ్ళీ మలుపులతో ఎత్తుపల్లాలతో పచ్చని చేళ్లమధ్య భూమాత పాపటలాగా ఉన్న కాలిబాట నిడుపుగా కనిపించింది. కాళ్లు అప్రయత్నంగా పడుతున్నయ్. వెంకన్న భుజం మీద పొట్లకాయలు నిస్సహాయంగా నడక ఊపుకు ఊగుతున్నాయి నేలవైపు చూస్తూ.

తుమ్మచెట్లమీద ఊసరవెల్లులు_తీరికగా కూర్చుని మెడతో వెక్కిరిస్తున్నాయి. సూర్యుడు ఎరుపు, తెలుపురంగులే మార్చగలడని, తాము అన్నిరంగులూ చిత్రంగా మార్చగలమన్న ధీమా వాటి చురుకుకళ్లల్లో కనిపిస్తున్నది.

క్షణం తీరికలేనట్లు భ్రమరం పూవు పూవుకు తిరిగి సంగీతం పాడుతూ మధువు నాస్వాదిస్తున్నది. బంభరంలో పేరుకున్న పేరాసకు కొంతసినీ ప్రపంచం జ్ఞాపకం వచ్చింది రఘూకు. ఊళ్లో పాటలూ పద్యాలు పాడుతూ ఇంటింటికీ తిరిగి తిండులాలు సంపాదించుకుంటున్న జియ్యరీ కూడా జ్ఞాపకమొచ్చాడు. సృష్టి వైవిధ్యంలోని సారూప్యత రఘు గుర్తించాడు.

అలా తిరిగివస్తానని చెప్పి వెంకన్నను యింటికి పంపాడు రఘూ.

విశాల శాఖోపశాఖలతో వింజామరలు వీస్తున్న వృద్ధవృక్షాల ఛాయలు భూతలంమీద అనంతంగా పరచుకొని ఉన్నాయి. బారెడు తోకతో ఎర్రటి ఛాయలు, ఉదారంగా రెక్కలు, తెల్లటి పొడగల పక్షులు ఆవృక్ష శాఖలపై చికపిక మంటూ జిలిబిలి పలుకులు పలుకుతున్నాయి. దూరా గా న

తూర్పు వేపుగా తంబుర మీటుతున్నట్లు స్పష్టంగా ఒక ధ్వని వినిపిస్తోంది. రఘు శబ్దం వచ్చే వైపు మెల్లగా అడుగులు వేయసాగాడు. ఎండకు మాడుతున్న పచ్చిగడ్డిలోంచి వెచ్చని ఆవిరులు కాళ్ళకు తాకుతున్నాయి. ఘాటుగా పసరు వాసన వేస్తోంది. ఉండుండి చల్లగాలి తెరలు ఆప్యాయంగా సోకుతున్నాయి. పడమర నుంచి తూర్పుకు అడుగులు వేస్తూ సూర్యుడి గమనానికి ప్రతికూలంగా వెడుతున్నాడు రఘూ. తాను అన్వేషిస్తున్న పిట్ట సవ్వడి ఉన్నట్లుండి మరో దిశ గా వినిపించింది. దాని అన్వేషణలోనే అడుగులు వేస్తూ నడుస్తున్నాడు రఘూ. కొంత దగ్గరౌతున్నట్లు తిరిగి దూరం దూరం గాను ఎనిపిస్తున్న ఆపిట్టను కళ్ళార చూడాలి. దగ్గరలో ఉండి ఆ నాదం వినాలి అని రఘూ కుతూహలం. ఇంతకూ ఆపిట్ట కనిపించదేం. ఇది పిహంగాలా? విహరించే వింత స్వరాలా రఘూ హృదయంలో ఆవేదన కలిగింది. ఒక్కసారి కనిపించరాదూ ఆపిట్టే. ఇంతగీ తన గానరసం వెదజల్లరాదూ. కేవలం పాట వినాలనేగా తనకోరిక! తను వెన్నాడుతున్నాననేనా అది మరీమరీ పరుగెత్తుకు దూరదూరాలకు పోతున్నది?

నిరాశా, నిస్పృహా రఘూ హృదయాన్ని ఆవరించాయి. కళ్లు ఒక్కసారి తిరిగి కాళ్లు ఒణికాయి. కాఫీ సంగతి జ్ఞాపకానికివచ్చింది. పదిగంటలకల్లా మళ్ళీ ఒకసారి కాఫీ పడితేనే గాని అతనికి నాసన్న మనస్సులో ఉండదు కళ్ళు తిరుగుతాయి. ఈ స్వరాన్వేషణలోపడి తాను అది మరచిపోయాడు.

వెనుదిరిగి అడుగులు వేయడం సాగించాడు. అశేషంగా చెట్లు అవరించి పందిరిలా ఉంది తాను నడచివచ్చిన దారంతా పల్లంగా ఉంది. తాను ఎత్తుప్రదేశంలోకి వచ్చినట్లు తెలుస్తోంది. వృక్షకాండాలు నిట్టాళ్ళుగా గుబురుగా ఉన్న శాఖలు కప్పిన చలువపందిళ్ళుగా అతనికి తోచినాయి. తన కుటీరం ఎక్కడో తెలియలేదు. ఎటుపోవాలో తోచలేదు. అడుగులు తడబడి నడువలేకపోయాడు. కాళ్ళు లాక్కుపోతూ కళ్ళు తేలిపోతున్న రఘూ ఒక విశాలవృక్షం క్రిందకు చేరి కూర్చున్నాడు. ఆచెట్టు మొదలు బాను బోలేయారు. బారులు తీరి చింతనిప్పుల్లా ఉన్న ఎర్రటిచీమలు మెరుస్తూ ఆ చెట్టుపై పాకుతున్నాయి. కొండచీమలంత ఉన్న ఆ చీమలు నడుస్తున్న నిప్పుకణాల్లాగా మెరమెరలాడుతున్నాయి. వాటిని చూడటానికి అతనికి యెంతో ముచ్చట వేసింది. పొనపొనలాడుతూ పగడాల్లాగా దొరలి పోతున్నాయి చీమలు. అవి కుడతాయని అతనికి తెలుసు. ఆబాధ తేలుకుట్టినట్లే ఉంటుంది. భగవంతుడు వేరె డేంజర్ లైటు అవసరం లేకుండా వాటి రఘురూపం ఎర్రటి ఎరుపులో చిత్రించిన పనితనం అతనికి ఆనందం కలిగించింది. వీణపై అరాభితాగ తానం వాయిస్తూన్న వరుసన అలా వెళ్ళిపోతున్నాయి చీమలు.

ఎడంగా జరిగి ఒక కొండరాయి అనుకొని కూర్చున్నాడు రఘు. పైన ఆకాశంలో చాలా ఎత్తున్న ఎగురుతున్నది ఒంటరిగా ఒక గరుడపక్షి. ఉత్తరదిక్కుగా తెలిమబ్బు లలముకొంటున్నాయి. తీక్షాగ్ని సంతప్తుడై ఉగ్రనారాయణుడైన సూర్యునికి దిక్పాలకులు వీస్తున్న వింజామరల్లా దూరదూరాల తేలుతున్న తెలిమబ్బులు రఘూకు కనిపించాయి. సూర్య పురోగమనానికి కొలతలు వేస్తూ చేతి గడియారం పదకొండు దాటుతున్నది. గువ్వలు గూ గూ అంటూ ఎక్కడో మూలుగుతున్నాయి. పరిసరాలలో ఎవరో మూలుగుతున్నట్లు అతను భావించాడు. ఇలా అనేక సద్వడులు చేరువలో మనుష్యుల ఉనికిని స్ఫురింపజేస్తున్నాయి. కాని ఎవరూ కనిపించరు. మాలకాకులు ఎర్రటి నోళ్ళు తెరచుకొని వ్యాకృతితో వాలుతూ పోతున్నాయి. రెమ్మల మీద ఉడతలు తోకలెగరేస ఎలుగు పెడుతూ చిలిపిగా దూకుతూ పరుగెడుతున్నాయి. కందిరీగ రంధ్రాన్వేషణా ప్రవృత్తిలో రఘూ చెవులవద్ద రొద పెట్టి వెళ్లింది. నోరు పారేసుకొని సీతాకోక చిలుకలు చుట్టుపట్ల తంగేడు పూలను మూచూచి పారిపోతున్నాయి.

అల్లంత దూరాన దొనెలా తిరిగి భూతలం ఆకాశాన్ని చుంబిస్తోంది. చూస్తూ వుండగా రఘూకు అక్కడ మనుషులు వస్తున్నట్లు కనిపించింది. భూమిలోంచి పుట్టుకు వస్తున్నట్లుగా మనుషులు బారుగా మెల్ల మెల్లగా బయటకొస్తున్నారు. వాళ్లు తన వైపే రావడం రఘూ గుర్తించాడు. ఆరితేరిన నడకతో ఈటెలూ, కర్రలు పట్టుకొని ఎర్రకుచ్చుల తల పాగాలతో వాళ్లు చేరువనేకొద్దీ రఘూకు ముచ్చెమటలు పోశాయి. ఒక దండులా వేగంగా వస్తున్నారు వాళ్లు.

రకరకాల తెలుపు, నలుపు, ఎరుపు, పసుపు పూసల దండలు మెళ్ళో వేసుకొని తలకు మొలకు చుట్టుకొన్న జింక తోలు పటకాలతో కారిమీసాలతో మెలికలు తిరిగిన కండరాలతో వీరుల్లాగా వాళ్ళు నడుస్తున్నారు. రఘూకు నుంచోవాలో, లేచి వెళ్ళిపోవాలో తోచలేదు. వాళ్ళంతా తనను వింత జంతువును చూసినట్లు చూస్తారు తప్పదు. ఇంకేమైనా చేస్తారాళ్ కొంపతీసి దొంగలముఠా కాదుకదా. జానపద చిత్రాలలోని దొంగల గుంపులు, కొండజాతులు అతనికి జ్ఞాపకం వచ్చాయి.

అందరిలోకి అగ్రగామిగా ముందు నడుస్తున్న మనిషి నడివయస్సు దాటిన వాడు. కొంచెం కుదిమట్టంగా మిగతి వాళ్ళకన్న ఒక గుప్పెడు పొట్టి కురచగా ఉన్నా కలగలుపు నెరుపు గడ్డంతో మెలితి మీసాలతో ముఖం గంభీరంగా ఉంది. పాటి కనుబొమ్మలు, వాటిక్రింద తీక్ష ఉన్న ఎర్రటి కళ్లు. ఆ కళ్ళ చూపు కొంత నిదానము—హుందా తనము కని న్నాయి. అనుభవ పరిపక్వత ద్యో మాతున్న ముఖంతో అతను దగ్గరకు వ నిలచాడు. వెనుక గుంపంతా మాట్లాడకుం హావభావాలేం ప్రదర్శించకుండా చూ న్నారు

రఘు లేచి నిలబడ్డాడు. 'ఒర్నా వ ఆపాదమస్తకం ఒక్కసారి శోధించిన చూసి ప్రశ్నించాడు అగ్రగామి.

వెంటనే ఆ ప్రశ్నకు ఏం సమాధా యివ్వాలో, ఎట్లా యివ్వాలో తోచలే రఘూకు.

'నా పేరు రఘూ—ఈ కొండమి దారితప్పి వచ్చాను. మా ఇల్లు కనిపించలే జవాబిచ్చాడు రఘూ.

'ఏసీమ మీది? ఏడకొచ్చినవ్? ఎ పోవాలి?' తిరిగి ప్రశ్నించాడు ము నాయకుడు.

ఆ ప్రశ్నల్లో తన గోడుకు కొంత చో దొరికిందని భావించాడు రఘు. ధైరకు ఇలా అన్నాడు. 'చూడండి. నేను పట్న నించి వచ్చాను – ఈ కొండమీద అద్దెలకి కుటీరాల్లో ఒక దాంట్లో చేరాను. చోటికి రావడం ఇదే క్రొత్త. ప్రొద్దుటే 'తంబురా పిట్ట'ను వెతుక్కుంటూ వచ్చా దారి తప్పాను. ఇంటికి ఎట్లా పోవా తెలీలా" అన్నాడు రఘూ దీనంగా అక రతో.

'ఏది! గిట్టా తిన్నగున్న గుట్టకాడ పాక

(45 వ పేజీ చూడుడు)

శ్రీమద్భగవద్గీత
వ్యాఖ్యాత:
కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
వెల రూ. 4-00

| | |
|---|---|
| బుడుగు | రూ. 1-2 |
| టామ్‌సాయర్ | ,, 2-0 |
| కాంచనద్వీపం | ,, 1-5 |

పోస్టేజి, ప్యాకింగ్ ఖర్చులు ప్రత్యేకము
ఆంధ్రగ్రంథమాల,
7, తంబుచెట్టివీధి, మద్రాసు-1

# ★ జీవనరాగం ★

(31-వ పేజీ తరువాయి)

వచ్చుకొన్నావ్వేవా?! అన్నాడు ముఠాలో ఒక నిడుపాటి పడుచు వీరుడు.

జీవితంలో జానపద చిత్రచ్ఛాయలు జొరబడ్డ రఘూ 'అవునవును' అన్నాడు ఆశగా.

'అరే - ఈ ముడిని నా గుట్టకాడ దిగబెట్టిరారా' అన్నాడు నాయకుడు.

ముఠాలోంచి పొడుగాటి వీరుడు బయటకి వచ్చాడు. కర్రలు చేతబట్టి బరబరా సాగిపోయింది దండు. రఘు తనలో తను వాళ్ల కట్టుకు, క్రమశిక్షణకు, ఉదారతకు, ఉపకారబుద్ధికి, హుందాతనానికి వేయి దండాలు పెట్టుకున్నాడు.

'నడుదొరా' అన్నాడు పడుచు వీరుడు.

వాళ్లు వచ్చిన వైపు తిరిగి 'ఇటు మీరెక్కడనుంచి వస్తున్నారు' అన్నాడు రఘు.

"మాది ఈమైన పడి ఐమూల్న పోతే సెంద్రవంక కోనలో గూడెం" అన్నాడు వీరుడు.

మళ్ళీ అడిగాడు రఘూ చనువు తీసుకుని 'ఆ యెత్తుగా ఉందే - ఏది అక్కడ భూమి ఎత్తుగా లేదూ, ఆపైన పోతే ఏముంది?

'పెద్ద కోనుంది దొర! సాలా పల్లంగా లోతుకుపోతాది' అన్నాడు మళ్లా వీరుడు.

అప్పుడు రఘూకు అర్థమైంది. వాళ్లు పల్లంలోంచి ఎత్తు కెక్కుతూ వస్తుండటంవల్ల భూమిలోంచి పుట్టుకువచ్చినట్లు కనిపించిన విషయం.

మెల్లిగా దారితీశాడు రఘు. "సరేగాని నేను వచ్చానని నీ కెట్లా తెలిసింది ఆ గుడిసె లోకి?" ప్రశ్నించాడు.

'ఓ అదే తెలీదట్లా - మొన్న మునిమాపున గూడెం తిరిగిపోతుంటే గుడిసెలో యెలుగ్గని పిచ్చింది - ఎవరో వచ్చుంటారని అనుకున్నా—' అన్నాడు వీరుడు.

'గూడెంనుంచి ఎక్కడకు పోతున్నారు మీరంతా—' రఘు అడిగాడు.

పడమటికోనలో వేటకి పోతున్నట్లు తెలుసుకున్నాడు. వాళ్లంతా కొండజాతి సుగాలీలనీ బోధపడిందతనికి, కుందేళ్లు, లేళ్లు జింకలు వేటాడి తిరిగి సాయంకాలం ఇల్లు చేరుకుంటారని, రానుపోను పదిమైళ్లదూరం రోజూ వచ్చిపోతారని రఘూ గ్రహించాడు.

ఎన్నెన్నో సరదాగా విషయాలన్ని చెబుతూ కుటీరం దగ్గర రఘూను దిగవిడిచాడు వీరుడు. సంతోషంతో ఒకరూపాయి జేబులోంచి తీసి యివ్వబోయాడు రఘూ— మో చెయి అడ్డంతిప్పి నిరాకరించాడు వీరుడు. 'కట్టంచెయ్యందేకానీ ముట్టందొరా' అన్న వీరుడిమాటకురఘూ మెచ్చుకున్నాడు. ఇదుగో నీ పేరడగటం మరచాను అన్నాడు రఘు.

"రాజులు" అన్నాడు వీరుడు. నిజానికి అతనిలో రాజులు శివితో మూర్తీభవించారను కున్నాడు రఘూ. మునిమాపున కనపడతావా అన్నాడు రఘు.

అంగీకారం వెల్లడించి పిక్కబలంతో పిట్టలా రివ్వున వెళ్ళిపోయాడు రాజులు.

సాయంకాలం కావడంతో కొండకోనల్లో రఘూ జీవితం మరొక్క దినం గడిచింది. అస్తాద్రి మూపురం పైకి చేరుకుంటున్న సూర్యుడు జీవిత వేదాంతం తెలిసిన తాత్వికునిలా హసిస్తున్నాడు.

పడమటిదిశన సూర్యుని నడిపెత్తిన పొడిచిన కారుమబ్బు తెన్ను కావిరంగులో మెరుస్తున్నా కడుపంతా నల్లగా ఉంది. దేహం కావిబట్టతో కప్పినా కాలుష్యం మనస్సులో కాపురంచేసే కుహనాయోగిలా ఆ కారుమబ్బు నిర్లిప్తంగా ఆకాశంలో వేలాడుతున్నది.

'దొర' ఎవరో పిలిచారు. చల్లగాలికి బయట కూర్చుని దిగంత విశ్రాంత సౌందర్యం తిలకిస్తున్న రఘు వినోదంగా చూశాడు. అరుణకాంతుల్లో ప్రతిఫలిస్తున్న సుగాలీ వీరుడు రాజులు నవ్వుతూ వంగి వణ్ణం పెట్టాడు.

వెంకన్నతో చెప్పి రఘు రాజులుతో బయలుదేరి కులాసాగా నడచిపోసాగాడు. రాజులువాళ్ల చంద్రవంక కోనచూపిస్తానని రఘూను ప్రొద్దున వాళ్లు కలుసుకున్న గుట్టలమీదకు తీసుకువెళ్లాడు.

శ్యామాయమానమై గంభీరంగా విశ్వచిత్రకారుని అలేఖ్య చిత్రలేఖనంలా కన్నుల గట్టిన ఆ కోన చూడగానే రఘు మనస్సు ఉల్లోలమైంది. ప్రకృతిసౌందర్యం ముందు వినశ్వరమయిన పట్టణ సౌందర్యం ఎంత అల్పమో, అసహ్యమో అతనికి ద్యోతకమైంది. ప్రకృతి మాత ఒడిలా ఉన్న ఆ కోన రఘూను ఆహ్వానిస్తున్నట్లున్నది.

ఇక్కడ పుట్టిపెరిగి, ఈ తల్లి ఒడిలోనే తలదూర్చుకొని బ్రతికే సకల జీవరాశీ ఎంత ధన్యమైనది! ఇక్కడ క్రూరజంతువులు సైతం ఎంత అదృష్టవంతమైనవి! సంభ్రమానందకుందిల హృదయారవిందుడై రాజులు భుజం తట్టి, వస్తున్న ఆనందావేశాన్ని గుటక మింగుతూ 'ఎంత అందమైందోయి మీకోన!' అన్నాడు రఘూ. ఆ సమయంలో వేయి జన్మలు పులకించి కవితలు మొలకెత్తగల చల్లని గాలి ఆ కోనలోంచి విసురుగా రఘూకు తాకింది.

రఘూకు వెంటనే ఒక సందేహం వచ్చింది. ఇంత లోతుగా అగాధంలా ఉన్న కోనలోకి ఎట్లా దిగి వెడతారు. ఈ సుగాలీలంతా అని. రాజులు నడిగాడు.

"మాకు డొంకలుంటయ్ దొర. ఈ ఐమూల్న సడి పోతీసంటే మసక జీకటి కింటికి జేర్తా" నన్నాడు రాజులు.

రఘుకు ఆ కోన చూడాలని, రాజులుతో వెళ్ళి తిరిగిరావాలని కొండంత ఆశ ఉన్నది. కాని వెళ్లడం రావడంకూడా గండాలే. మనస్సు ముందుకు దూకుతున్నా కాళ్లు వణకి వెనకాడుతున్నాయి.


పెద్ద ముత్తయిదువు భూమాత నుదుటన తిలకంలా అరుణ సూర్యుడు అందగించాడు. చుట్టుపట్ల నీడలు పెరిగి మసక చీకట్లుగా అలుముకొంటున్నాయి. ముచ్చటగా మలుపులు తిరిగిన కృష్ణాప్రవంతి కోనలోంచి కొండల్లోంచి ఎక్కడో లోతున పరుగు లిడుతోంది.

"రాజులు! మీ కోన నాకు చూపిస్తావా" అన్నాడు రఘూ.

'రా దొరా' అన్నాడు రాజులు కళ్లతో ఆహ్వానిస్తూ.

'వస్తాను సరే—మళ్ళీ యింటికెట్లా రావడం. చీకటిపడిపోతోంది —' రఘు ప్రశ్నించాడు.

(సశేషం)



చిత్రం: బి. వి. సత్యమూర్తి, రామచంద్రపురం

# జీవనరాగం

(గతవారం తరువాయి)

'తెల్లవారేదాకా పొద్దుండగా వస్తాదొరా' అని నింగికేసి వేలు చూపాడు రాజాలు. ఆ చూపుడు వేలు చూపిన ఆకాశం మూడు గంటలు స్ఫురింపజేసింది రఘూకు.

వర్షాసు అనుకున్న ప్రకారం మధ్యాహ్నం మూడింటికి వచ్చాడు రాజాలు. వెంకన్నతో చెప్పి రఘూ బయలుదేరాడు. వకవకా కొండఅంచుకు వచ్చారిద్దరూ. ఇక ఇటూ అటూ లోయకు దిగాలి. చెకుముకి రాళ్లక్కడక్కడ చురుక్కున మెరుస్తూ కళ్లు మిరుమిట్లు గొలుపుతున్నాయి. చెట్టుమీద కోతులు పిల్లలను పొట్టకు కరచుకొని ఒక చెట్టుమీదనుంచి మరోదానిమీదకు దూకుతున్నాయి. రఘూకు ధైర్యం వచ్చింది. రాజాలు చేయూతనివ్వగా అగాధంలా ఉన్న కోనలోకి దిగటం ప్రారంభించాడు రఘు. పల్లపువాలులోకి నడవడం నిమిత్తమాత్రంగా జరుగుతున్నా పడిపోకుండా తమాయించుకోవడం ప్రయత్నపూర్వకంగా రఘూ నిర్వహించుకున్నాడు. రఘూ చేయిపట్టుకున్న రాజాలు ఒక్క దమ్ముకు వాలు వెంబడి పరుగు తీశాడు. ఆకాశంనుంచి క్రిందికి పడిపోతున్నట్లు ఉక్కిరిబిక్కిరి అయిపోయాడు రఘు. 'రాజాలూ మెల్లిగా-మెల్లిగా' అని మధ్యలో తాను అన్నా రాజాలు వినిపించుకోలేదు. ఓ అంటూనే ఉరకలు వేశాడు.

కోనలో దిగేసరికి రఘూతలలోకి ఆవిరులు క్రమ్మి తల దిమ్మెక్కింది. ఒళ్ళు హూనమైపోయింది. ఎదురు దెబ్బలు తగిలాయి. కాళ్లు తడబడ్డాయి. లోపల్నించి రేగిన ఆయాసప్రభంజనానికి అతడు చెట్టులా ఊగిపోయాడు. ఒళ్లంతా వణికింది. వెను తిరిగి చూశాడు. తాను దిగిన కొండచరియ విరుచుకు పడుతున్నట్లు భయంకరంగా ఆకాశమంత ఎత్తున ఉంది. ఆయాసపడుతున్న రఘూను చూసి రాజాలు జాలిపడుతున్నట్లు నవ్వాడు. 'ఏం దొరాగట్ల అగుపడ్తవ్-గిట్ల మెల్లంగబోతే మల్లయింటికి మునిమాపున జేరబోతేనా' రాజాలు అడిగాడు.

రఘూ అక్కడ ఒక రాతిపై కూర్చున్నాడు. అతనికి కళ్లు తిరిగాయి. 'దాహంగా వుంది. మంచి నీళ్లు కావాలి' అన్నాడు రఘూ. 'గల్లంతబోతే, కిట్టలో దప్పిగ్గావలసి వంటే-జర అడుగ్గై దొరా' అన్నాడు రాజాలు.

చేయికలశాలనిండా నీరునింపి తోణికిస్తున్నట్లు కృష్ణ అలలసవ్వడితో రఘూపు శ్రవణమాత్రోపశమనం కలిగిస్తోంది. లేచి మెల్లిగా కృష్ణఒడ్డుకు చేరాడు. ఆ చల్లటి కోనలో ఇరుకైన వాలుకాల్వల్లో గండ్రరాళ్ల దొంతరలో సందడిస్తూ తరలిపోతున్నది కృష్ణమ్మ. పెద్ద బండరాళ్లకు కొట్టుకొని సుడులు తిరుగుతూ అలలతో కరకురాళ్లను సైతం అనునయిస్తూ సాగిపోతున్న ప్రవాహం-సంసారంలో నరకయాతనలూ, ఎదురుదెబ్బలూ తింటూ కూతురాలు కాక

## వేటూరి సుందరరామమూర్తి

మంచిరోజులకోసం మందహాసంతో ముందడుగు వేసే పరమసాధ్విలా ఉన్నది. కృష్ణ నీటిలో మాతృవాత్సల్యంవంటి చల్లదనం ఉన్నది. దోసిళ్లతో నీరు అరగా అరగా త్రాగి కళ్లు మొహం తడిచేతులతో తుడుచుకుని ఒడ్డెక్కి దారిపట్టాడు రఘూ. ఏటి ఒడ్డునే వెనకనుంచి ఇళ్లకు తిరిగివస్తున్న గొర్రెలూ, మేకలూ మందలు మందలుగా తోలుకొని కొందరు సుగాలీలు వస్తున్నారు. మే మే అంటూ మందలో మేకలూ, గొర్రెలూ ఒకే రొద పెడుతున్నాయి. ధూళి మబ్బులు రేపుతూ వస్తున్న మందలు చూడడానికి సందడిగా ఉన్నాయి. గొర్రెలకాపరులు చిన్నకూనలను మెడపైన పెట్టుకొని నడుస్తున్నారు.

అక్కడ కొండపల్లపు దరియలలో జొన్నచేలు వేశారు. ఎక్కడ చూసినా దోసతీగలు కాళ్లకు పెనవేసుకుంటున్నాయి. బంగారుముద్దల్లా పెద్ద దోసకాయలు నిగనిగలాడుతూ కనిపించాయి. ఏటిమీదుగా విసురుగా వీచేగాలికి జొన్నచేలు తివ్వమంటూ సంగీతం పాడుతున్నాయి. చేలతో గాలి గుసగుసలాడుతుంటే కృష్ణమ్మ గలగల నవ్వుతున్నది. ఇక్కడ తనతో రాగిణి ఉంటే ఇవన్నీ చూసి చాలా ఆనందించేది అనుకున్నాడు రఘు.

అప్పటికింకా బాగా ప్రొద్దువాటారకపోయినా ఆ లోయలో అట్టే సూర్యకాంతి లేదు. చీకట్లు ముసరకపోయినా వెలుగు మందంగా ఉంది.

అక్కడ ఒక గుట్ట మలుపుతిరిగాక రాజాలూ, రఘూ—ఎదర దగ్గరలోనే గూడెం కనిపించింది. ఆసక్తితో ఆ గూడెం చూస్తూ అడుగులు తడబడ్డ రఘూకు మంచి ఎదురుదెబ్బ తగిలింది. ఆ బాధను రాజాలు అనునయించాడు.

'ఇదిగిదే మా గూడెం దొరా' తీవిగా అన్నాడు రాజాలు. ఆ ఊరిని వాళ్ళు కోనగూడెం అని పిలుచుకుంటారు. వ్యవహారంలో కోన అనో, గూడెం అనో అంటారు.

ఆ గూడెంలో ప్రవేశించగానే తీర్చిదిద్దినట్లున్న కుదురుటైన గుడిసెలు, శుభ్రమైన బాటలు కనుపించాయి. ఊరి మొదట పెద్ద రావిచెట్టు ఉన్నది. రాజాలు దారి తీయగా రఘూ సరాసరి ఆ చెట్టువద్దకు వెళ్లాడు. అది విశేష శాఖోపశాఖలతో విశాలంగా ఉన్నది. దాని మొదలంతా దట్టంగా పసుపు కుంకుమలు పట్టించి ఉన్నాయి. ఆ చెట్టుకు ఒక పెద్దతొర్ర ఉన్నది. ఆ తొర్రలో ఒక దీపం వెలుగుతున్నది. ఆ చెట్టు కొమ్మలకు గుడ్డపీలికలు అక్కడక్కడ చుట్టి ఉన్నాయి.

చెట్టుదాకా వెళ్ళి వెనక్కి తిరిగి రఘూ ముఖం చూశాడు రాజాలు. ఎల్లి చెట్టువైపు తిరిగి మోకాళ్లమీద నిలబడి చెట్టుకు మోకరిల్లాడు అతను.

---

పోకులాడి భార్య ఎప్పుడూ హోటళ్ళలోనే ఉంటూ ఒకరోజున పల్లెటూరి భర్తకు హోటల్ బిల్లుతో సహా ఒక ఉత్తరం వ్రాసింది డబ్బు పంపమని.

'బిల్లుకు సరిపడా ధాన్యం అమ్మి డబ్బు పంపుతున్నాను. అయితే ఇంత ఖరీదులు పెట్టి హోటళ్ళకు బేరం చెయ్యకు' అని ఆ భర్త తిరుగు జాబు వ్రాశాడు.

* * *

"ఇద్దరు పెళ్లాలతో తలబొప్పి కడుతోంది అబ్బబ్బబ్బ".

'కారణం?'

'పెద్దావిడకు చెడవాగుడు అలవాటు, చిన్నావిడకు మౌనం అలవాటు, వీళ్ళను చేసుకోటం నా_పొరపాటు.'

---

'ఏమిటిది' అన్నాడు రఘు.

'సెవుడు చెట్టుదొరా. మాగూడాన కొలం తెక్కేటేముంగల ఈడ చెటుకు మొక్కాలి'

జానపద చిత్రంగా మారిన జీవితంలో కథానాయకుడులాగ రఘూ రాజులు చెప్పినట్లు మొక్కాడు. తనతోపాటు రఘూ నుదుట కూడా బొటనవేలితో తిలకం అంటించాడు రాజులు దీటుగా నవ్వుతూ.

చెట్టుమీద పిట్టల కోలాహలం మనస్సును అతి మృదువుగా నొక్కి సొక్కజేసే జంత్రసమ్మేళనంలా జిలిబిలిగా వినిపిస్తున్నది. ఆ ప్రాంతం అంతా రఘూ కలయచూశాడు. ఇంతలో వెనుదిరిగిచూస్తే రాజులు కనిపించలేదు. పక్కనన్నీ పొదరాలు. ఒక గుడిసె వాకిటిలోంచి తెల్లటి పావురమొకటి రెక్కలు టపటప కొట్టుకుంటూ నేలబారుగా రివ్వున ఎగురుతూవచ్చి చెట్టు తిన్నెపై వాలింది. రఘూకు దాన్ని చూస్తే ఎంతో ముచ్చట వేసింది. ఆ తెలుపు తెల్లని తెలుపు. బొద్దుగా గుండ్రంగా ఉన్నది పావురం. దాని కళ్ళు చిత్రవర్ణాలతో తళతళలాడుతున్నాయి. చిట్టి ముక్కూ, చిన్న కాళ్ళూ ఎర్రని ఎరుపులో ఉండి- ఆ తెలుపు రంగుకు వింత అందాన్ని చేకూరుస్తున్నాయి. ఆకృతి గొన్న శోభలా, అందంలా ఎగిరివచ్చిన పావురాన్ని ముక్కుతో చప్పున పట్టుకుని చేత చిక్కించుకున్నాడు రఘూ. అది టపటప రెక్కలు కొట్టుకుంది. మెడ అటు ఇటు ఆడిస్తూ మిలమిలా చూసింది. తన కాలి గోళ్ళతో రఘూ చేతులకు చక్కిలిగింతలు పెట్టింది. ఉండుండి ఓరగా చూసింది. రఘూ దాన్ని ముద్దుగా రెక్కలు నిమిరాడు. దాని చిన్నారి మెడను దువ్వాడు. తిన్నెపై కూర్చుని దాంతో ముచ్చటపడుతుండగా అతనికి అందెల రవళ్లు వినిపించాయి.

రఘూ కళ్లకు మరిరెండు క్షణాలు గడవకుండా ఆశ్చర్యకరమైన దృశ్యం కనిపించింది. బెదరుతున్న పెద్ద కళ్లు, చెదిరిన ముంగురులు - పున్నమిచందమామకు కనుముక్కుతీరులు తీర్చినట్లున్న ముఖం-ఎవరో సుగాలీ పడుచు - క్షణం ఆశ్చర్యంతో రఘూను ఆపాదమస్తకం ఆమె అనిమిషకాంతలా రెప్పలార్పక చూసింది. మరుక్షణంలో క్షణంలో సగం సేపట్లో నేకళ్లార్చి చూసింది. ఆమె ఒక సచేతనా శిల్పంలా ఉన్నది.

మోకాళ్లకు కొంచెం క్రిందికి దిగిన చోళీ, నాభినుంచి కొంతవిడిచి బిర్ర బిగిసి ఉన్న రవిక, మిలమిల మెరుస్తున్న అద్దాలతో మెరసిపోతున్న వోణీ - సెలవంక లాంటి ముక్కుపుడక, మెళ్ళో తెల్లటి-చిన్న పూసలు - ముంజేతులకు తెల్లటి దంతపు గాజులు రెండు - ఇత్తడి గాజులు రెండు, చెవులకు లోలాకులు ధరించిన ఒక పదహారేళ్లకు మించని సుందరతి.

మొదట్లో క్షణం నివ్వెరపాటుతో ఆమె చూసింది. రఘు తెల్లబోయి చూశాడు. తాను పట్టుకున్న పావురం ఎంత ముద్దుగా ముచ్చటగా అందంగా ఉన్నదో అంతకు ముందు తెలియలేదు గాని-ఆ సుగాలీపడుచు అచ్చం పావురమంత అందంగా ఉన్నది. ఆమె నివ్వెరపాటుకు కారణమేమిటి? తన వేషమూ - కాదు అసలు తానే ఆమెఆశ్చర్యానికి కారణం అనుకున్నాడు. పావురాన్ని అతను వదలలేదు. ఆమె పావురం కోసం వచ్చింది. అది ఆమె పెంపుడు పావురం కావచ్చు - ఆ సుగాలీ పడుచు భాషలో ఏదో అన్నది - తనచేతులో పావురము గింజుకులాడింది ఇటు పావురం వంక అటు ఆమెవైపు రఘూ చూశాడు. ఆమె మళ్లీ పిలిచింది. పావురం రఘూ చేతిలో పెనగులాడింది. రెక్కలు టపటప కొట్టుకుంది. ఆమె తన ముంజేతి ముత్యాలగాజులు మోగించి మళ్ళీ గట్టిగా పిలిచింది. రఘూ చేతిలో పావురం గిలగిలలాడింది— ముక్కుతో వేళ్ళన్నీ పొడిచింది - కాలి గోళ్లతో రక్కింది - ఒక్కుపుగా చేజారి రివ్వున యెగిరిపోయి, సుగాలీ పడుచు భుజంపై వాలింది తీవిగా-జన్మజన్మాలుగా అదే తనగూడు అయినట్లు అది ఆమె రెక్కగూడునకెక్కి ఆమె చెవుల్లో కువకువలాడింది. తనమీద ఫిర్యాదు చేసింది. రఘూ వైపు ఆమె కొంచెం చిరుకోపంగా చూసి నట్లు చూసి ఆపావురాన్ని చేత్తో నిమిరి హుషారించింది

ఆ పావురం రివ్వున తననుంచి ఏ క్షణాన ఎగిరిపోయిందో గాని అది తిరిగి రాలేదు. రఘూ మనస్సు కూడా ఆ సుగాలీ పడుచు పైకి ఎగిరిపోయింది. ఇదంతా చూసి వెనక




"దేశంలో ఆహారధాన్యాలకొరతకు కారణం ముఖ్యంగా ఏమిటంటే..."

చిత్రం: ఎమ్. వెంకటేశ్వరశాస్త్రి, కాకినాడ.

చెట్టుదగ్గర ఉన్న రాజులు విరగబడి నవ్వాడు. రఘూ ఉలిక్కిపడ్డాడు. చేయి దాచేసుకున్నాడు. రాజులు నవ్వుతు కొంతనిస్తూ ఆ పిల్ల నవ్వింది పెనవులు జాలిగా వంచి, ఆ నవ్వు కొంత ఆ తెల్ల పావురం ఎగిరివచ్చినట్లే ఉంది. తన మనస్సు తనకు అందినట్లే ఉంది. కాని మరుక్షణంలో ఆమె ఆ ప్రక్కగుడిసె అరుగుమీదఉన్న కడవ వంకన తెల్లకుని-పల్లపువాలుగా ఏటి వైపు-ఆనందంతో పరవళ్లు త్రొక్కే మనోభావంలా- ఆకటిమొవ్వపై పడి జారిపోయే నీటిబింగువులా- వీణాతంత్రిపై జిలిబిలి నర్తనతో పరుగుతీసే లావణ్యవతి మునివ్రేళ్లలాగా-కదనకుతూహల రాగ అవరోహణ క్రమ స్వరరంజనలా వేగంగా హొయలతో ఆమె దూరదూరాన తీరానికి వెళ్ళిపోయింది. ఆమెతో ఆ పావురమూ వెళ్ళిపోయింది.

రఘూ హృదయాకాశ వీధిలో ఆ మూల నుంచి ఈ మూలకు ఒక మెరపుతీగ ఒరసుకొని మెరిసిపోయింది. ఇక చీకటివంటి మనోవికారం మిగిలింది.

'పదు దొరా గూడెంలోకి ముని మా ప్రయూసుకు నేను' అన్నాడు రాజులు. తర్వాత రఘూ ఆ గూడెం అంతా తిరిగి చూశాడు. అక్కడి గూడెం నాయక్ అతన్ని ఆదరించి ముగ్గిన మంచి దోసపండు ఒకటి - కొంపులవంటి రేగుపళ్ళు ఇచ్చాడు. ఆ గూడెం అందరూ అతన్ని వింతగా చూశారు. అందర్నీ అతను మనస్సెక్కడో ఉంచుకొని చూశాడు. అతని కళ్ళలో అన్వేషణ ఉన్నది గాని వింతలేదు. గూడెం నాయక్ అతన్ని ఆ మూడురోజులకు వాళ్లు చేసుకునే తిండాలలో ప్వాటపెటి పెట్టి పాటందుకుని సంతోషపెట్టమని కోరాడు చేతులుమోడ్చి - అప్రయత్నంగా అలాగే నన్న రఘూ మనస్సులో ప్వార్థం కలుక్కుమన్నది. ప్వార్థానికి సంగీతం పరికరంగా మారింది - అతని ప్వార్థం లోతెంది కాదు. అమాయికమైనది-

ఆ గూడెం నాయక్ తోలిరోజు రఘూ కొండపై దారితప్పినప్పుడు రాజులు నప్పగించి ఇంటిదారి చూపినవాడు. అతని ముఖంలో గాంభీర్యమూ కళ్లలో తెలివి-కంఠస్వరంలో ఔదార్యం కనిపిస్తాయి. ఆ గూడెంలో వంద వంద గజాలపొడవునా చెట్లకొమ్మలకు కర్రలు కట్టి కత్తెనారకు పురి ఎక్కిస్తున్నారు కొందరు. మరికొందరు గోతాలూ, పంచులు నేస్తున్నారు. ఆ గూడెంలో వారి ప్రముఖ జీవిక కత్తెనార సంచీల అమ్మకం. పాలు - పెరుగు అమ్ముతారు. రేగుపళ్లు పరికిపరి బియ్యానికి అమ్ముకుంటారు. దోసకాయల వ్యాపారం ఏటా కొన్ని నెలలపాటు చేస్తారు

(44 వ పేజీ చూడుడు)



## నారసింహ లేహ్యము

బంగారుతో చేరినది. మేహము, నిశ్శక్తి, నిస్సత్తువ వగైరా హరించి బలము రక్తవృద్ధి కల్గించును. 20 తు డబ్బీ రు. 3-8-0 పోస్టేజి రు. 1-1-0

కె. వి. ఏ. అండ్ కంపెనీ ఆయుర్వేద సమాజం. పెరిడేపి (PO) నెల్లూరుజిల్లా.

## కుమారి మాత్రలు (Regd)

ఋతుకాలములో అనేక బాధలుపడే స్త్రీలకు అనుకూలమైన ఔషధం సాదా రు. 3. స్పెషల్ రు. 5. ఎక్స్ట్రా స్పెషల్ రు. 8. పెద్ద మందుల షాపులన్నింటిలో దొరుకును.

P. Devee & Co., (AP) Calcutta 40








# ★ జీవనరాగం ★

(23-వ పేజీ తరువాయి)

ఈ విశేషాలన్నీ చూసి బాగా చీకటిపడుతున్నందున రాజులుతో సహా తిరిగి తన కుటీరం చేరాడు రఘూ అతిప్రయాసమీద. వెంకన్న పెట్టిన వేడినీళ్లుపోసుకుని, వేడి అన్నం తిని మౌనంగా పడుకున్న రఘూకు వెంటనే నిద్రపట్టలేదు. అతనేదో నిగూఢముగా ఆలోచిస్తున్నాడు. వెంకన్న కిటికీటలాడే బిగ్గరలు తెరుచుకుని బయటకు వెళ్ళాడు. కృష్ణపక్షపు చీకటిలోకి పోచ్చుకెళ్ళిన వెంకన్న లీలామాత్రుడై తర్వాత అసలు కనపడలేదు. రఘూ మాపుకు కొంతసేపటికి ఒకచిన్న వెలుగు కనిపించి ఆరిపోయింది. అది దాదాపు ఒకదీపం వెలిగించినట్లుంది. తరువాత నిప్పురవ్వలా కనిపించింది. రఘూకూడా మెల్లగా చీకట్లోకి వెళ్ళాడు. వెంకన్న చూడలేదు. అతడు ముంగాళ్ళమీద కూర్చుని చుట్టకాలుస్తున్నాడు. రఘూ వినకోంగా వెళ్ళి కొంచెం దగ్గాడు. వెంకన్న చుటతీసి 'నిద్రపట్టలేదా బాబూ' అని అడిగాడు. దానికి రఘూ సమాధానం చెప్పలేదు. 'వెంకన్నా పొగత్రాగవచ్చా' అన్నాడు. వెంకన్న నవ్వి 'పొగబండెక్కవచ్చా' అని మళ్ళీ ప్రశ్నించాడు. అంతటితో ఆ సంభాషణ సమసిపోయింది. రఘూకు సిగరెట్లభ్యాస విచిత్రంగాపోయింది. నిత్యనూతనమై మారాకుతొడుగుతూ లతికలు కుసుమించేచోట నిరీవమైన ధూమలతలు సృష్టించడం అతనికిఇష్టం లేకపోయింది. సిగరెట్‌తోపాటు పొడిదగ్గు—ఆ దగ్గుకు అందోళనపడే రాగిణినిగూర్చిన ఆలోచనలు అతనికి కొంచెం తగ్గిపోయినాయి.

* * *

ఆ మూడోరోజున సుగాలీ నాయకుడు, రాజులు, మరికొందరువచ్చి రఘూను తిరణాల సంబరాలకు రమ్మని కోరారు. వారికి భోజనాలు గూడెంలోనే వండకునే ఏర్పాట్లు చేశామన్నారు. రాజులు హార్మోనియం తీసుకున్నాడు. రఘూ వెంకన్నలు సుగాలీలను అనుసరించారు. కోనకోనంతా కోలాహలంగా పచ్చతోరణాలతో కళకళలాడుతున్నది. సాయంసంజలో రాతి తిన్నెదగ్గర కవుకు చెట్టుసమీపంలో రఘూ పాటకచేరీ ఏర్పాటుచేశారు. అక్కడ సుగాలీ కుటుంబాలన్నీ చేరాయి. పిన్నలు. పెద్దలు, స్త్రీలు, అంతా చేరారు. వారంతా రలంకారి పావడాల అలంకారాలతో, పూసల హారాలతో ఉత్సాహంగా ఉన్నారు. తిన్నెపై పరచిన కితవార జంపఖానాపై రఘూ కూర్చున్నాడు. సుగాలీ వీరుడొకడు హార్మోనియం తెచ్చి తల్లక్రిందులుగా రఘూ ముందు పెట్టాడు. ప్రక్కనే కూర్చున్న వెంకన్నకు నవ్వు ఆగింది కాదు. మన సంగీతం తల్లక్రిందులు చేశారు సుగాలీలు అంటూ దానిని సరిగా పెట్టాడు వెంకన్న. ఎక్కడో జనం వైపు వెతుకుతున్న కళ్ళు ఇటు త్రిప్పి ఆ మాటకు నవ్వాడు రఘూ. పదేళ్ళలోపు పిల్లలంతా ముందు ముందుకు వచ్చి కూర్చున్నారు వింతగా చూస్తూ. రఘూ తొలిసారిగా హార్మోనియం మీట నొక్కినప్పుడు పలికిన స్వరానికి వాళ్లందరికీ సంభ్రమం కలిగింది. పిల్లలు చేతులు దరుచుకుంటూ ఒకళ్ళ మొహాలు ఒకళ్లు చూసుకుని ఫక్కున నవ్వుకున్నారు. అనర్గళంగా పాట సాగింది. రఘూ ఎక్కువగా జానపద గీతాలు పాడాడు. మధ్యలో కూర్చున్న నాయకుని ప్రక్కన ఇంతలో తొలినాడు చూసిన సుగాలీ పడుచు వచ్చి కూర్చున్నది. అతని ఒడిలో మోచేయి మోపి ఆమె దమవుగా కూర్చున్నది. తెల్లపావురం ఇంతలో రివ్వున ఎగిరివచ్చి ఆమె తలపై తెల్లతామరలా వాలింది. దానిని చేత్తో పట్టుకున్నది ఆ పడుచు. మధ్య మధ్య నాయకుణ్ణి ఏవేవిటో హార్మోనియం చూపుతూ ఆమె అడుగుతున్నది. నాయకునితో సహా ఆమె కొంచెం ముంగుకువచ్చి కూర్చుని ససంభ్రమ చంచల నేత్రియై హార్మోనియం జిలిబిలిపలుకులు విని మోహావివశ అవుతున్నది. రఘూ తదేకదీక్షగా కంఠవైశాల్యంతో సుగమ సంగీతవాహిని పారువారిస్తున్నాడు. ఆమె మనస్సు పరవశ మౌతున్నది. అతను ఉత్తేజితు డౌతున్నాడు. ఆమె కన్నులు మూసింది. ఆ గానతరంగిణిలో ఆమె నావలా తేలిపోయినది. సోలిపోయినది. అందరూ ఆ సుగమ సంగీతామృత వృష్టికి తడసి ముద్దలైనట్లు స్తబ్ధులైనారు.

ఆ వేళలో రఘూ మనస్సొక వెల్లిపెల్లు అతని సంగీత మావెల్లి పోరు. సుగాలీ కన్య ముఖ చంద్రదర్శన మాత్రమున అతని మనసు మొదట చెరువై దబకలాడింది. పిదప సరోవరమై కల్హారపంక్తుల నిండార విచ్చి వికసించి హాసంగినది. ఒక పరిణతవేళకు అది మహాసముద్రమై ఉప్పొంగి ఉల్లోలమైనది.

రఘూ విసరిన వరప సంగీత స్వరజాలంలో ఆకోనగూడెపు నివాసులంతురూ మీనములై మేను మరచినారు. ఒక కులాయ పతనవిచికకు సుగాలీకన్య మోముపై చెదరిన ముంగురులు సైతం నర్తించి తమరసికత వెల్లడించుకున్నాయి.

నాయకుడు తండాలను నాట్యం చేయమని ఆజ్ఞాపించాడు. పడుచులంతా ముంగుకు వచ్చారు తక్కినవారంతా వెనుకకు వెళ్లారు. మధ్యన కర్రలు పాతి నూనె గుడ్డలుచుట్టి

దీపావళీలు వెలిగించారు.

నారు రంగురంగుల చోళీలతో, పూసల హారాలతో రెండుమూడు తండాలుగా చుట్లుగా తిరిగి చప్పట్లు చరుస్తూ నాట్యం ప్రారంభించారు. సుగాలీకన్య వారితో కలసి నాట్యంలోకి రాలేదు. నాయకుడు 'రజనీ' అని ఉరిమాడు. ఆ ఉరుమును ఆమె నెమలిలా విన్నది. ఆమె ఈ అరపురుతండాలో చేరి అగ్రగామిగా నాట్యం మొదలుపెట్టింది. రఘూ పాట క్షణం ఆపాడు ఆ నాట్యానికి లయగా ఎలా సాగాలో అతనికి ముందు తెలిసిందికాదు. 'కానీ దొరా పాటపెట్టి పలికించు' అన్నాడు నాయకుడు. సుగాలీకన్య అడుగులలయతో హార్మోనియం పలికింది. ఆమె చప్పట్లకనుగుణంగా అతనిపాట కొనసాగింది. మనుష్య పాడకుండా, పదం లేకుండా తండాలు, నటుపాటతో కాలంగడిపే వారు. ఈ కొత్తపాట నూతన చైతన్యం కలిగించింది. వాళ్ళ నాట్యానికి కొత్త సొగసు చేకూర్చింది. అందెల, మువ్వల సందడులతో సుగాలీపడుచులు మైమరచి పంచవన్నెల నెమళ్ళు పురివిప్పి ఆడినట్లుగా నాట్యంచేశారు. నవలావణ్యవిలాసిని లనడుమ రతివలె ఆమె నాట్యంచేయగా నాటిరాత్రి సంబరములు, దేవుడికొలుపులు ముగిసినాయి. రాజులు రఘూను గట్టిగా కౌగలించుకుని ఎత్తివేశాడు. ఆమె నాట్యవిలాసానికి నాయకుడు సుగాలీకన్యను కౌగలించుకొని తలపై ముద్దుకున్నాడు. వెంకన్న నాయకుడిదగ్గరకు వచ్చితన ఆనందంవెల్లడించాడు. సుగాలీకన్య తనకు 'దేవుడిచ్చినబిడ్డ' అని నాయకుడన్నాడు. ఆమాటకు వెంకన్నలో ఏవో పరిపరి ఆలోచనలు పరుగులెత్తాయి. నాయకుని కళ్ళలో గిర్రున నీళ్ళు తిరిగాయి. తల్లిలేని పిల్ల అని ఆమెతలను నాయకుడు తనహృదయానికి హత్తుకున్నాడు. వెంకన్న ఆమె పేరేమిటని నాయకుణ్ణి అడిగాడు. చెప్పమని ఆమెనే ఆజ్ఞాపించాడు నాయకుడు. బెదురుతున్న కళ్ళతో జాలిగా వెంకన్నవైపు చూసి 'రజని' అన్నది ముక్తసరిగా మనుష్యభాషలో భీతహరిణము పలికినట్లుగా ఉన్నది ఆమె మాట. సుక్క పొడిచేపొద్దయిందని వెళ్ళమన్నాడు నాయకుడు.

ఆ రాత్రి రఘూ-వెంకన్న యిద్దరూ నిద్రపోయినట్లే లేరు. తెల్లవారే వేళ వెంకన్న లేచి కూర్చుని ఏదో శూన్యంలోకి చూస్తూ ఆలోచిస్తున్నాడు. రఘూకు ఏదో అనుమానంగా ఉంది. తనకు రజని చేసిన నాట్యభంగిమలు ఆమె సౌందర్యమూ కన్నులలో మెదలటంతో కలతనిద్రపట్టింది. వెంకన్న ఆలోచన యేమిటో అతనికి అంతుపట్టలేదు.

'ఏమిటి వెంకన్నా రాత్రంతా నిద్రపోయినట్లే లేదు. తీవ్రంగా ఏదో ఆలోచిస్తున్నావు'

'ఏకేం లేదుబాబూ' ఈమాటలు భారం చేసిన గొంతు పలికినట్లు వినవచ్చాయి.

రఘూ లేచి దగ్గరగా వెళ్ళి వెంకన్నతో 'నువ్వెన్నాళ్ళుగానో నాతో అసలువిషయం చెప్పక బాధిస్తున్నావు వెంకన్నా. నేను నీబిడ్డవంటివాణ్ణి కాదూ- నాతో దాపరికం ఎందుకు- నీ బాధ యేమిటో నాక్కూడా చెప్పరాదూ- నేనంత పరాయివాడినా" అని అనునయంగా అడిగాడు.

'బాగా సెలవిచ్చారు బాబూ- నేను చెబుతానే అనుకోండి- పైగా నాబాధ మీరుకూడా విని బాధపడాల్సి రావటం మినహాగా దానివల్ల మంచి యేంజరుగుతుంది. పిచ్చివారు గాని- పరాయివాణ్ణిగా చేసి చెప్పకపోవటం కాదు బాబూ-! ఇక వెంకన్న మాట్లాడలేక క్షణం ఆగి- 'అరేబాధ తీరేబాధ అయితే చెప్పకున్నా- విన్నా బాగుంటుంది. నాది అటువంటిదికాదు రఘు బాబూ' అని గద్గద కంఠుడై అన్నాడు.

రఘూ పెద్ద ఒట్టుపెట్టుకుని వెంకన్నను బలవంతపెట్టాడు. ఇరుకున పెట్టాడు. వెంకన్న చెప్పక తప్పిందికాదు.

వెంకన్నకు ఇరవయ్యోయేట మేనకోడలితో పెళ్ళి అయింది. అతనికి లేక లేక నలభైయేళ్ళకు లోచ్చిన పడ్డ కొంపలో వెలుగురేకలా ఒక ఆడపిల్ల కలిగింది. వెంకన్నకు మగపిల్లలంటే మోజు. ప్రాయపు సూర్యుడు పడమటికి తిరిగినప్పుడు కలువవిచ్చినా అతడు అట్టే ఆనందించలేదు. అతని భార్య అమందానందం పొందింది. ఆ పిల ముమ్మూర్తులా తల్లిపోలిక. ఆ పిల్ల పుట్టినప్పటినుంచీ ఆమె శరీరం దెబ్బతిన్నది. జబ్బుతో ఆమె బాధపడటం తరచుగా జరిగేది- కోటప్పకు మొక్కుబళ్ళు చెల్లించాలని, శరభయ్యను దర్శించాలని ఉన్న రెండెడ్లబండిలో శివరాత్రి తిరునాళ్ళకు వెళ్ళాడు వెంకన్న. అప్పుడు తన బిడ్డకు మూడేళ్ళ వయస్సు. మహాజనంలో అపరిమితమైన తొక్కిడిలో వెంకన్న భార్య కొలుపులు చెల్లించడంలో కళ్ళుతిరిగి పడిపోయింది ఆ బేజారులో వెంకన్న పిల్లమాట మరచాడు. అసలు ఆ పిల్ల పుటకతోనే తన ఇంటికి ఇటువంటి విపత్తులు వచ్చాయా అనే మూఢ అనుమానాలు అతని కుండేవి. త్రొక్కిడిలో భార్యను మంటపానికి బుజంమీద మోసుకు వచ్చాడు వెంకన్న. ఒక నాటువైద్యుడు ఏదో కలకం తీసియిచ్చి నాడి బలహీనంగా ఉండనీ, రక్తం లేక పాలిపోయిందని చెప్పి విశ్రాంతిగా అలాగే పడుకోనియ్యమన్నాడు. కనురెప్పలు బలహీనంగా తెరచి చూస్తూ పాప యేదని భార్య అడిగేదాకా వెంకన్న ఆ విషయం ఆలోచించనేలేదు.

దేవాలయమంతా సంబరాలూ, సంతలూ అన్నీ తిరిగిచూశాడు వెంకన్న. ఆనాడు మధ్యాహ్నం ఒంటిగంట మండుటెండలో తిండి తిప్పలు లేక గుండెలు బాదుకుంటూ వెంకన్న పరుగులుపెట్టాడు. ఎందరినో అడిగాడు. పక్షుపక్షులు అడిగాడు, అతనికి పాపదొరకలేదు. రిక్తచేతులతో అతను తిరిగి



# ★ జీవనరాగం ★

భార్యముఖం చూడలేక అలమటించిపోయాడు. ఆమె నోట్లో చుక్కెడు నీళ్ళు పోసినవాళ్లయినా లేకపోయారు. సాయంకాలం అయింది. జగజ్జ్యోతి ధ్వజస్తంభానికి ప్రేలాడింది. గుడిబయట ఒకటే కోలాహలం ఎంతయినా వెంకన్న కాళ్లు గుడివైపు నడవలేకపోయాయి. అతని మనస్సు భార్యను గురించి, ఆందోళన పడుతున్నది - వెళ్లలేడు- వెళితే 'పాప' సంగతి తనేం చెబుతాడు!

కాలువలు తీర్చి వస్తూ పోతున్నారు మహాజనం. ఊరిబయట కొండమలుపున ఉన్న వెంకన్నకు "ఎక్కడపుట్టిందో ఎక్కడపెరిగిందో మహాతల్లి పార్వతమ్మలాగా పసుపుకుంకాలతో వెళ్ళిపోయింది - శివరాత్రి పూటా" అనే అమ్మలక్కల మాటలు వినిపించాయి. వెంకన్న చెవులు గట్టిగా మూసుకున్నాడు. ఊపిరి స్తంభించిపోయింది. ప్రపంచం తలక్రిందులైపోయింది. ఛా! భగవంతుడు లేడా. ఇంత పని జరుగుతుందా. ఏమిటీమాటలు ఎవరి పాలిటకి...అనుకున్నాడు వెంకన్న.

ఆ శివరాత్రి అతనిపాలిట కాళరాత్రి అయింది. భగవంతుడూ. తనూ ఇద్దరూ మిగిలారు - గుళ్ళూ గోపురాలు రాళ్ళు రప్పలూ చెట్లూ చేమలూ-నదులూ సముద్రాలూ-అన్నీ స్థిరంగా ఉన్నాయి. తను వాటితోపాటు ఈ లోకంలో ఉండిపోయాడు. ప్రియ భార్యా వియోగ బాధాసంతప్తుడై వెంకన్న జీవితం మనోకల్పిత వానప్రస్థంలో గడుపుతున్నాడు. జీవితాశేషం భారంగా ఇసకలో నడకలా ఉంది సుదీర్ఘంగా. కారణ జగత్తుల' మరణించిన వెంకన్న జీవచ్ఛవమై ఉన్నాడు. అతని బిడ్డ ఏమయిందో-ఎక్కడ ఉందో-అదంతా ఆ దేవుడికి తెలిసే ఒకటే తెలియకా ఒకటే-అయినా తనకు తెలిసి మాత్రం ఏమిటి ప్రయోజనం? ఆ తెలిసే వన్నీ కొట్టప్పకే తెలుస్తే మంచిది-మిగిలిన జీవితం వెళ్ళబుచ్చడమే అతని బాధ. అయితే ఎప్పటికయినా తన బిడ్డ అంటూ కనిపిస్తే ఒక్కసారి నేత్రానందం జ్యోత్స్న అయిన తన గృహలక్ష్మిని జ్ఞప్తికి తెస్తుంది. పోలికలన్నీ ఆ తల్లివే-అంతకు మించి వెంకన్న జీవితానికి పరమవాంఛ చరమవాంఛ లేనేలేవు.

వెంకన్న ఆవేశం రఘూ గుండెలో ప్రతిధ్వనించింది. రఘూ గుండె బాధతో కృంగిపోయింది.

వెంకన్న కళ్ళు తుడుచుకుని తన పంచతో నే రఘూ కళ్లు కూడా తుడిచి-"అదుగో ప్రొద్దెక్కిందబాబూ నే నిక పోవాలి మూర్యాడి కెప్పుడూ యింతవరకు తెలీదు' అన్నాడు.

రఘూ గట్టిగా వెంకన్నను కౌగలించుకున్నాడు 'నువ్వు ఒక మహానుభావుడివి వెంకన్నా. చూడు ఆ ఎదురుగా ఉన్న కొండకన్న నువ్వు ఎంత ఎత్తుగా గంభీరంగా కనిపిస్తున్నావో' అని దుఃఖావేశంతో అన్నాడు రఘూ

రఘూ మనస్సులో ఎప్పటికయినా వెంకన్న కూతురు ఎక్కడవున్నదో వెతికి తెలుసుకుని తండ్రినీ కూతురినీ కలపాలనే ధర్మావేశం పరవళ్లు త్రొక్కింది. కాని అందుకుగల అవకాశాలు? ఆచరణ కనుపడించలేని ఆశకాన్ని సుదీర్ఘనిశ్వాసంగా నిట్టూర్చాడు రఘూ.

వెంకన్నకు ఆ సుగాలీ కన్యనుచూస్తే ఏదో చిరస్మృతి కలిగింది. మనస్సు కంతిరిగింది. ఆ సంగతి రఘూ మాత్రం చెప్పలేదు. నాయకుడు తనకు దేవుడిచ్చిన బిడ్డ ఆ పిల్ల అన్నాడు. అయితే గవుడు తీసుకుపోయిన తనబిడ్డ మాటేమిటి? గవుడు తన దగ్గర తీసుకుని నాయకుడికిచ్చాడా తన బిడ్డను? ఏమిటీ ప్రశ్నలు. ఎవర్ని అడుగుతే ఎవరు చెబుతారు. వెంకన్న కీఆలోచనే కలతగామారింది. వంటో నలత కూడా వచ్చింది. తల తిరిగిపోయింది. ఎన్నడో జరిగిపోయిన కథకు తిరిగి తనలో పెల్లుబికింది వ్యథ. కొండల్లోకి ఒంటరిగాపోయి పెద్దపెట్టున ఉన్మాదంతో అరచాడు. ఆ విశ్వ ప్రకృతిని ప్రశ్నించాడు, నా బిడ్డ ఏమయింది. ఎక్కడుంది? చెప్పరేం, చెప్పండి.


ఆ ప్రశ్న ఒక్కటి, కొండలూ కోనలూ విన్నాయి. వినగానే తిరిగి అవన్నీ అన్ని కంఠాలతోను మళ్లీ ప్రశ్నించాయి. వాటికి కూడా ఆ రహస్యం తెలియాలి. తెలియజెప్పమంటున్నాయి. ఆ అరుపుల ప్రతిధ్వనులకు చెట్లమీది పిట్టలు చెల్లాచెదరై బెదరి ఎగిరిపోయాయి. భూనభోంతరాలకు ఆ ప్రశ్నలు రెక్కలువిప్పి ఎగసిపోయాయి. తన ఒక్క ప్రశ్నకు వేయి అవే ప్రశ్నలు బదులు వచ్చాయి. వెంకన్న జీవితం బదులులేని ప్రశ్న! అతడు తిరిగి కుటీరం చేరాడు. ★

(సశేషం)






వేటూరి సుందరరామమూర్తి



ఒక సాయంకాలం సరిగా ఎత్తిపోతలవైపున మళ్ళీ రఘూ జానపదగీతం హార్మోనియంపై పలికించి, తానూ పాడాడు. రజని అప్సర కన్నెలా తూలేగాలిలో కేళీనాట్యం చేసింది. రఘూ సంగీతం రజని నాట్యానికి హేతుభూతమైనట్టే.

రజని నాట్యం రఘూ సంగీతానికి సాధన. అంతేకాదు ఆమె సాన్నిహిత్యమే అతనికొక మధురసాహిత్యం. ఆమెతో స్నేహాన్ని అభిలషిస్తుంది అతని ఆత్మ. ఆమె సాక్షాత్కారంకోసం తపిస్తాయి అతని కళ్ళు. ఆమె నాట్యం అతని సంగీతానికి స్వరకల్పన చేస్తుంది. ఆమె ముఖకవళికలు, కదలికలు అతని రాగప్రస్తారంలో కళలై మెరుపులై రసోత్తేజం కలిగిస్తాయి. రజనీ రూపప్రకృతిలో అతని హృదయారామం వసంతశోభలతో విరబూస్తుంది. ఆమె అతనికి బహిఃప్రాణమైనది.

చీకటిపడుతున్నది. కోనకు తరపు దిశన వెనుకనే రఘూ రజనీ కూర్చున్నారు. ఆమెకు పాటపైపైనే దృష్టి. అతనికి ఆమె సౌందర్య పరిశీలనమే పని. ఆమె అతను వినిపించే సంగీతానికి ముగ్ధురాలు అవుతుంది. అతను ఆమెలో వినిపించని మధుర సంగీతం ఊహించుకుని మానసశ్రవణాలతో విని పులకిస్తాడు. కోనలో సంబరాలు ముగిసి పక్షం గడిచింది. అప్పటినుంచీ రఘూ పాటపైనే సుగాలీలు కదులలేదు. కొన్నాళ్ళు అక్కడే ఉంచి అప్పుడప్పుడు పాటపాడి వినిపించమన్నారు. దానివల్ల వాళ్ళ కోనలో చక్కని నాట్యకళ అభివృద్ధి అవుతుందని వాళ్ళు ఆశించారు. సప్తస్వరాలలో 'మొదటి రెండూ' అని ఆమోదించాడు రఘూ. అప్పటినుంచీ ఆ కోనకు అతిథి రాని సాయంతనం లేదు. గంటల తరబడిగా రజనితో ఏకాంతం అతనికి అనుకోనకుండా లభ్యపడింది. క్రమంగా ఇతర సుగాలీపడుచులు రావడం తగ్గించారు. అతని సంగీతం ఆమెకే ఉద్దేశించినట్లున్నది.

ఆ రోజు చీకటిపడుతున్న వేళ. కోలగా ఉన్న దశమిచంద్రుడు వంగిపై బారెడెత్తున తూర్పుకోనలోనుంచి తొంగిచూశాడు. అపత్సన్యాసం పుచ్చుకుని కన్నుమూసిన తాత్వికునిలాగ సూర్యుడు కావిచెన్నుతో అస్తంగతుడైనాడు. ఎదురుగా తాడిచెట్టు ఎత్తునుంచి జీవనభారం మున్నట్టు అరవైగోజులు ఎత్తిపోసే ఎత్తిపాతల జలపాతం. ఆ జలపాతంలోని సవ్వడి గాంధార రాగానికి మేళవించవచ్చు. అలా మేళవించుకుని అతనేదో ఆలాపన మొదలుపెట్టాడు. పాటపైపైన మోచేయిని ఆన్చి ముందుకు ఒరిగి రఘూ ముఖంలోకి చూస్తున్నది రజని. ఆమె అలా కళ్ళుమూసుకున్నది. ఆమె సంగీతంలో అలా కరగిపోవడం పరిపాటి. ఆమె కనులుమూసిన వేళ సచేతన చంద్రకాంత శిల్పంలా ఉన్న ఆమె లావణ్యరూపం రఘూ కన్నులారా చూశాడు. అందమైన కోనలో ఆమె చందమామవంటిది. నిటనిలువునా మధురమైన చెఱకుగడను కోయకొసి పండుపండుతే ఎంత మధురంగా ఉంటుందో తెలియదు కాని — అందాలకోనలో ఆమె అంత అందమైన కుంపినపుబొమ్మ! ఇలా రఘూకు విచిత్రాలోచనలు. అతడు క్రమంగా ఆలాపనఆపి ఆమెనే చూస్తున్నాడు. ఆమె నెన్నుదురున వింత పోయగాలొలికించే ముంగురులు గాలి నాగుల తాకిడికి ఉంగరాలై చెదురుతున్నాయి. శిరక్కుల సితచంద్రికలు గుట్టుచప్పుడు కాకుండా చుట్టుప్రక్కల వ్యాపించాయి. విసరికొట్టడం తగ్గించి వాలుప్రొద్దు చలిగాలులు మందమందంగా వచ్చి పలకరిస్తున్నాయి. ఆమెమెడ స్ఫటికంలా స్వచ్ఛంగా, నాజూకుగా కొంచెం పొడుగ్గా ఉన్నది. ఆమె ముక్కు మొవ్వు నుంచి వెలువడి వికసించక ముందున్న మొగలి మొగ్గలా నునుపై కొనదేరి ఉన్నది. ఆమె కనుబొమ్మలు ధనుస్సులు కావు. అవి నీలి హంస గాలిలో తీరికగా జాచిన రెక్కల్లా ఉన్నాయి. ఆమెముక్కు, కనుబొమలూ ఒక చిత్రమూర్తి కలిగి కొనముక్కుగల వెలిరాయంచ నీలి



# ★ జీవనరాగం ★

రెక్కలుచాచి తీరిగ్గా తేలి గాలిలో ఎగిరిపోతున్నట్లు ఉన్నది.

ఆలాపన ఆగినది. కొన్ని క్షణాలకు ఆమెకు మెలకువ కలిగింది. మసకవెలుగులో రెండు నక్షత్రాలు తళుక్కుమన్నట్లు ఆమెకళ్ళు మెరిశాయి. ఏటూ తోచక అతను ఆకాశం వంక చూశాడు. చంద్రుడు, తారకలు, తెలిమబ్బులు, హాయిగా విశాలంగా ఉన్నాయి. ఆమె కళ్ళు తెరచి అలాగే ఉండిపోయింది.

చంద్రుడనే చంద్రకాంతశిల తన ఆలాపనకు కరగి ఆవిరులై తెలిమబ్బులుగాను చినుకులై చుక్కలుగాను ద్రవీభవించినట్లు ఆకాశంకేసి చూస్తూ రఘూ ఊహించుకున్నాడు. చినుకులురాలిన చంద్రకాంతశిలాద్రవం రజనిపైకురిసినట్లు ఆమె ధరించిన అద్దాలరవిక ధగధగ మెరిసింది.

అతడు హార్మోనియం మీటలునొక్కుతూ ఆమెవైపు చూసి ఒకమాట అడిగాడు. 'ఆ చందమామ, నక్షత్రాలు నీ కెలా కనిపిస్తున్నాయి.' ఇదీ ప్రశ్న - ఆకాశసంసార ద్యుతులు కళ్ళలో ప్రతిఫలించగా ఆమె మెరిసారించి తల పైకెత్తి ఒయ్యారంగా చూసింది. అప్పుడామె సారంగివలె ఉన్నది.

అతని ప్రశ్నకు ఆమె చెప్పిన సమాధానం ఆమె అంతటి అందంగానూ ఉంది. నేలపై నూకలు చల్లినట్లు చుక్కలన్నీ చెదరిపడి ఉన్నాయి. కోలగా ఉన్న చందమామ తన తెలిపావురంలా ఉన్నది. పావురం నూకలు ఏరుకు తింటున్నట్లున్నదని రజని సమాధానం చెప్పి చమత్కారంగా నవ్వింది!

రెండు కొండల నడుమ అనంతంగా కృష్ణ ప్రవహిస్తున్నది. అంగులో ఒకకొండ ముందుకువంగి రెండవ కొండను చుంబించబోతున్నట్లున్నది. జీవితంలో సంయోగం కోరే ప్రేయసీ ప్రియుల మధ్య తెలియకుండా జారిపోయే కాలసరిత్తులా ఉన్నది కృష్ణవేణి. రఘూకు ఆ దృశ్యం అలా అనిపించింది.

'రజనీ'—కొత్తపల్లవి ఎత్తుకున్న సాధకునిలాగా రఘూకంఠం కొత్తగా పిలచింది. ఆమె సూటిగా అతని కళ్ళల్లోకి చూసింది. అతనిగొంతు వెనుకాడి మాటరాలేదు. 'ఏం దొరా' అని అడిగింది రజని.

'నాతో పట్నం వస్తావా'

మూటకట్టిన బొండుమల్లెలు గుమ్మరించినట్లు మురిపాల పాలనవ్వు నవ్వింది రజని.


'దేనికి' అని అడిగింది.

తాను సమాధానం చెప్పలేని తొలిప్రశ్న ఎదుర్కొన్నాడు రఘు. ఆ ప్రశ్న అతనిలో పేరుకున్న మనోవికారం ప్రకటింపజేసింది.

'నీ ఆట నా పాట కలుపుకుని బ్రతుకుదాం' అతను అన్నాడు.

'అయితే నన్ను గని పెట్టుకున్న వాళ్ళేమవుతారు దొరా' సూటి చూపులకు అనుగుణంగా ఆమె తిరిగి ప్రశ్నించింది.

'నీతోనే ఉంటారు. నీవు సంపాదించి పెడితే తింటారు' అంటూ ఆమె అపరంజి



[illegible]
[illegible] 7-2-148 [illegible]

చేతిని కిన్నెరలా తన చేతిలోనికి తీసుకున్నాడు రఘు.

ఆ తీసుకున్న చేయి క్షణం నిటార్గా బిరుసుగా బిగుసుకుపోయింది.

మరుక్షణంలో దంతపు గాజుల గలగలతో సున విగాసవంటి ఆ చేయి రఘూచేతిలోనుంచి జారిపోయింది.

ఆమె కదిపిన చేతిదంతపు గాజుల గొణుగు కిన్నెర అపశ్రుతులు పలికినట్లున్నది.

జానపదుల అమాయికత్వాన్ని తక్కువ చేసి చూస్తున్నావు సుమా అని హెచ్చరించినట్లున్నది.

తనలో ఏదో గుటు రట్టుకొని రాకాసి రచ్చకెక్కి వికటాట్టహాసం చేసినట్లున్నది.

ఆమె తనలో ఆలపించుకుంటున్న కళ్యాణీరాగంలో రెండు దీపకరాగ విషమ మూర్ఛనలు వినిపించినట్లున్నది.

అతని మతి మెత్తని హృదయంపై రాళ్ళ వడగళ్ళ జడివాన కురిసినట్లున్నది.

'పాపం ఆపి మాటమీరావు పరే—గంత తక్కువ జాతిగ ఎంచుకొనేవు దొరా' అని కుంకుమపుచెంగు విసురుగా త్రిప్పుకుంటూ దూరం జరిగి ఆమె ఈ మాట లన్నది. పొంగబోతు జ్రరిపోతు పొంగుపాల తోక విసరి చెల్లిన కొట్టినట్లున్నది ఆమె వైఖరి. రఘూ నిశ్చేష్టుడైనాడు.

ఆలోచన పెడదారినిబట్టి పరుగులు పెట్టి బోర్ల పడగా అతని మనస్సు ఠణికినట్లున్నది. ఎదురుగా ఎత్తిపోతల నిరంతరపతనానికి గుర్తుగా కనిపించింది.

రజని అదరిపడి ఎదర చెట్ల గుబురుపై చూపులు నిగుడ్చి చూసింది. రఘూకు భయం వేసింది. అక్కడ ఏదో కదలిక కనుపించింది. ఎవరో మసలినట్లున్నది. అంతలో గుబురుల చాటుగా ఎవరో పరుగెత్తినట్లున్నది. రఘూ గుండె దడదడలాడింది.

అప్పటికి తానెంతటి అవస్థలో ఉన్నదీ రఘూకు అర్థమైనది. ఒక వేళ ఏ సుగాలీవీరుడో చూస్తే అనుమానించి తనను ఏమి చేసినా చేయగలడు. వారితో స్నేహం ఎంత తీయనిదో కయ్యం అంత కరుకైనది. ప్రాణాంతకమైనది, తానే స్థితిలో ఉన్నదీ అతనికి అర్థం కాలేదు. విసరుతున్న గాలులు అక్కడినించి పొమ్మని ముందుకు తోస్తున్నాయి. చంచలాలైన మేఘాలు పరుగెత్తమని తొందరిస్తున్నాయి.

రజని లేచి నిలబడింది. అతనూ లేచాడు. ఆమె అతనివైపు చూసింది. అతనికళ్ళు నిర్లిప్తంగా నిర్వికారంగా ఆమె కళ్లను చూశాయి. ఆమెకళ్ళు పాటపెట్టె పైకి వ్రాలినాయి. రఘూ ఆమె ముఖమే చూస్తున్నాడు. 'పొద్దు వాటారింది. పోతా దొరా' అన్నది ఆమె. ఆమెకళ్ళు పరిసరాన్ని భయంతో అనుమానించినట్లున్నాయి. అంతలో మువ్వలు సవ్వడించాయి. ఆమె వెన్నెల పొరలలో కలసిపోయింది.

రఘూ యింటికి చేరుకున్నాడు. వెంకన్న యింట్లో లేడు. పూర్వం ఎంతో ఉల్లాసంగా ఉన్న ఆయిల్లు ఇప్పుడు బిక్కు బిక్కు మంటున్నది. తన మనస్సు కూడా అట్లాగే బిక్కు బిక్కు మంటున్నది అతనికి ఏమీ తోచలేదు. ఒంటరితనం భయపెడుతున్నది. వెంకన్న ఉంటే బాగుండును అనుకున్నాడు. అతను లేడు. హార్మోనియం ముందుపెట్టుకూర్చుంటే కొంత తోస్తుందేమో ననిపించింది. దానితో తన ఆవేశం తన భయంకూడా కొంత తొలగవచ్చు. మనస్సు ఊరకే ఉంటే భయం వేస్తుంది. హార్మోనియం జ్ఞప్తికి వచ్చింది. వెంటనే రజని తన ముందు నిలచినట్లయింది ఆమె తన నిక్కడ తిరస్కరించినది. రాగిణి ఇట్లా తిరస్కరించేదా. ఈ ఊహే తనకు విచిత్రమనిపించింది. రాగిణి తన మనస్సులోకివచ్చి యెంత కాలమయింది! ఆవిడ వ్రాసిన జాబులకు తాను జవాబులుకూడా సరిగ్గా వ్రాయటం లేదు. రజని తన మనస్సును ఆకర్షించింది. ఆమె శరీరంలో సంగీతం ఉంది. ఆమెపాదంలో లయ ఉంది. ఆమె అంగభంగిమల్లోభావనా సామగ్రి ఉంది. ఆమె నవ్వుతుంటేరాగం వినిపిస్తుంది. ఆమె మూర్తి రాగమేళ-రాగిణిలో ఈ విశేషాలు ఉన్నట్లు తనకు ఇప్పుడు అనిపించడం లేదు. ఆమె అందము వేరు. ఈమె అందము వేరు.

రజని సితచంద్రికాహ్లాద రజన్నిటాల. ఆమె, పండువెన్నెలలో వెన్నలో తేనె పోసి రంగరించి చేసిన బొమ్మలాగ ఉంటుంది. స్నిగ్ధమైన ఆమె చెక్కుటద్దాలు అరపండిన బంగనపల్లి పసిమితో నునుపుగా ఉండి ఆమె అందానికి శోభనిస్తాయి. నిడుపాటి ఆమె చేతులు, కొనదేరిన ఆమెముక్కు, వినయ చంద్రునివంటి ఆమెనవ్వు—కేవలం ఈభౌతిక సౌందర్యానికి రఘూ ముగ్ధుడయినాడు. ఆమె నర్తన అతని సంగీతానికి లయకాగా, ఆమె రూపు అతనికి నేత్రానందనమైనది. ఉల్లాసమైనది. ఆమె సాక్షాత్కార మాతని మనోవనిలో శరదిందుచంద్రికలను వెదజల్లుతుంది. ఈ తలపులు నిండినవేళ బోదవంకరతిరిగిన దూరపు తుమ్మచెట్టుసయితం అతనికి ఆమె నిలుచున్నట్టే కనిపిస్తుంది. గలిబిలి అలలఅలవోక సవ్వడులు కూడా ఆమె కాలి అందెల సందడులైఆమె వస్తున్నట్టే అనిపిస్తుంది.

రఘూ రాగిణిని గూర్చి కూడా ఆలోచన చేశాడు.

రాగిణిలో అందం లేకపోలేదు, కాని అది కేవలం అందంకాదు. అందానికి అనుబంధంగా ఆమెలో ఏదో ఆకర్షణ ఉన్నది. అది దైహికమైనది మాత్రము కాదు. ఆమె రూపు ఉల్లాసకరముకాదు. కొన్ని పవిత్ర భావనలు రేకెత్తించ గల ఆకృతి ఆమెలో

కాంఫరాల్
బిళ్లలు
అజీర్ణ విరేచనములు, నీళ్లవిరేచనములు,
కలరాకు అమోఘముగాపనిచేయును
అన్నిషాపులలోదొరకును
కాంఫరాల్ లేబరేటరీ, పాలకొల్లు.

స్త్రీల ఆరోగ్య సౌభాగ్యములకు
లోధ్ర



కేసరి కుటీరం
ప్రైవేట్ లిమిటెడ్
రాయపేట, మద్రాసు-14

ఆంధ్రప్రదేశ్ ఏజంట్లు
మెసర్సు సీతారామ్ జనరల్ స్టోర్సు ఏజెన్సీస్
విజయవాడ, సికిందరాబాదు.


27 సంవత్సరాలుగా 55,000 టాన్‌సిల్సు కేసులకుపైగా ఆపరేషన్ లేకుండా
* టాన్ సినాల్ *
Tonsinol For Tonsils గొంతుకలో కండలు, దగ్గును, సమస్త గొంతువ్యాధులను కుదిర్చును. 40రోజులకు రు.9-00; 20 రోజులకు రు. 5-00.
'సాపినాల్' ముక్కులో కండలు, వాసన తెలియకుండుట, గాలిరాకుండుట, మొదలైన సమస్తవ్యాధులను ఆపరేషన్ లేకుండా కుదుర్చును. పెద్ద బుడ్డి 4-50; చిన్న బుడ్డి 2-50. 1, 2 సార్లుఆపరేషన్ చేసియు కుదరని కేసులను గ్యారంటీగా కుదిర్చును. అన్ని మందులషాపుల్లో దొరుకును. చెవుడుకు మందు పెద్దబుడ్డి 3-75; చిన్నది 2-00.
బంగారంచేరిన సర్వోటమాత్రలు. బలహీనతనుపోగొట్టి ఆనందమును, ఆరోగ్యమునువృద్ధిచేయును. 40రోజులకు 15-00 20 రోజులకు 8-00. వి. పి. చార్జీ లేదు:
టాన్‌సినాల్ లేబరేటరీ
డాక్టర్ డి.అప్పారావు LIM (టాన్‌సిల్సు గొంతు, ముక్కు, చెవి స్పెషలిస్టు)
58 గోవిందప్పనాయకన్ వీధి, మద్రాసు-1

# ★ జీవనరాగం ★

ఉన్నది. ఆమె మధురానురాగ కలిత. ఆర్ద్ర ముఖంలో సంస్కారం మహత్తరమైనదిగా భావనా చలిత. భయ వినయ కందళిత, ఆమె దేశదేశాలకు అనేకులు ధర్మ సందేశాలు


**PAKCO** ప్యాకో స్లో-స్పీడ్, కోల్డు స్టార్టింగ్ క్రూడ్ ఆయిల్ ఇంజనులు

—: ప్రత్యేక లక్షణములు :—



* పనిచేయ ప్రారంభించుట తేలిక
* తక్కువ ఇంధన ఖర్చు
* క్రమమైన నడక
* దిట్టమైన నిర్మాణం
* ఎక్కువ మన్నిక
* అద్భుతంగా పనిచేయును
* బాష్ ఫ్యూయల్, ఇంజక్షన్ పరికరములు

మద్రాసు ఆంధ్ర, కర్ణాటక, కేరళ రాష్ట్రములకు ఏజంట్లు :

Grams : "LAMP" **K. S. SHIVJI & CO.,** (Estd. 1903)

Phone : 3617 పోస్టు బాక్స్ నెం. 5, 178-79 బ్రాడ్వే, మద్రాసు-1.






'ఈనో' మరియు 'ఫ్రూట్ సాల్ట్' అను మాటలు రిజిస్టరు చేయబడిన ట్రేడు మార్కులు
గ్లాక్సో లేబొరేటరీస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్


ద్యోతక మౌతుంది. ఆమె కంఠంలో ఆర్తీ మాధుర్యమూ ఉన్నాయి. ఆమె గానం ఆత్మకు హితవైనది. ఆనందకరమైనది. అతని సంగీత కల్పనకు ఆమె పట్టుగొమ్మ. అతని నానారాగ ప్రస్తారమునకు ఆమె సాధన. రఘూ సంగీత రసార్ణవము నుండి రాగవాహినులు జనమనో కేదారములు పండించుటకు రాగిణి కంఠము కుల్యామాత్రమైనది. ఇది గతించిన విషయం అనుకున్నాడు. అవునో కాదో తెలియదు.

కర్మ మేఘాలు దండలాలై పరుగులు పెడుతున్నాయి. కుటీరంలో దీపం గాలికి ఊగుతున్నది. దీపం పెట్టినతర్వాతనే వెంకన్న ఎక్కడికో వెళ్లి ఉంటాడనిపించింది. కొంతసేపటికి వెంకన్న వచ్చాడు. వస్తూనే అతను రఘూ చేతికి ఒక ఉత్తరం ఇచ్చాడు. ఆవుత్తరం విప్పి చూడగానే రాగిణి మాటలిలా అతనికి కనిపించాయి.

ప్రియశ్రీ రఘుబాబుకు - నమస్తే.

నేను వ్రాసిన జాబులన్నీ చేరుతున్నాయనుకుంటాను. ప్రతి జాబుకూ సమాధానం వ్రాసే అలవాటు తప్పి—మీ జవాబులు వ్రాసినా బదులీయని పనులేమున్నాయో అక్కడ - ఇక్కడున్న నాకేం తెలుసుంది చెప్పండి! గడియారం పెద్దముల్లు పన్నెండంకెలు తిరిగి వస్తేగాని గంటలముల్లు ఒక్క అంకె తిరగదు. నా పన్నెండు జాబులకూ మీరు ఇప్పటికయినా బదులిస్తే— ఓహో ఇది గడియారంముల్లు సామ్యం కాబోలు ననుకుని సంతృప్తి పొందుతాను.

మొదట చీకటినిగురించీ, కీచురాళ్లను గురించీ వ్రాశారు. తరువాత కొండలూ, కోనలూ, లోయలూ, సెలయేళ్లు వీటన్నిటినీ గురించి వ్రాశారు. కొంపులవంటి ఆ పల్లెనుగురించి నా నోరుకూడా ఊరించారు. మీకు చేదోడువాదోడుగా ఉన్న వెంకన్ననుకరించి రాసినవి చూస్తే అంతుకోని లోతయిన మానవోత్తముడులా కనిపించాడు. అతన్ని మీరు అర్థంచేసుకుని నాకు కూడా చెబుతారేమో అంటే అసలు జాబులే మానేశారు.

అయితే ఇన్నాళ్లూ అతన్ని అర్థం చేసుకునే పరిశోధనలో మునిగి తేలుతూ ఒకదరికి చేరుకుని తరువాత నాకు చెబుదామని ఆగారేమో అనిపిస్తుంది. ఆశుభదినం మరి యెప్పుడు?

ఇప్పుడు మీరున్న ప్రాంతం ఎంత గొప్పదనుకున్నారు. పూర్వం అక్కడనుంచే తీసుకుపోయి సంఘాలు నిర్మించారు. ఇటీవల నా జీవితంలో నేనెంత గర్వపడాలో తెలుసుకున్నాను...ఈ మాటలు ఇలా అర్థం కావటం కష్టం.

ఇదివరలో నేను మీతో నా తల్లిదండ్రులు ఇద్దరూ చనిపోయారనీ, మేనమామ చేరదీసి పెంచాడనీ, ఇప్పుడు మా అత్త

(43-వ పేజీ చూడండి)

# ★ జీవనరాగం ★

(20-వ పేజీ తరువాయి)

ఉన్నవని చెప్పాను. చేరదీసి పెంచినవారు నిజంగా నాకు రక్తరీత్యా బంధువులు కారట! వారు ఆత్మ బంధువులనీ నేను ఆపల్లెటూరి ప్రాంతంలోనే వారికి దొరికిన అనాథశిశువుననీ చెప్పింది మా అత్త. మొన్న నీమ్మొక్క పెద్దదిక్కు ఆ అత్తయ్య నన్ను ఒంటరి దాన్ని చేసి వెళ్ళిపోయింది. అప్పుడు ఆవిడ చెప్పిన మాటల్లో కొన్ని మాత్రం మీకు వ్రాస్తున్నాను. కాగా నా తల్లిదండ్రులెవరో ఎక్కడ ఉన్నారో తెలియదు.

ఎవరు ఏ కారణంగా ఈ లోకంలోకి వస్తారో, ఎందుకు కొన్ని అనుబంధాలతో ఈ మజిలీలో కొన్నాళ్ళుండి, తరలిపోతారో ఎన్నటికీ తెలియని సత్యం. 'అటూ ఇటూ సుషుప్తి. మధ్య సంధి జ్వరం జీవితం.' అన్న షేక్స్పియర్ మాటలు చూడండి... ఎంత చక్కగా నిర్వచించాడో జీవితాన్ని ఆ మహాకవి. నేను ఒంటరి దాన్నయిన మాట నిజం. ఆ మాటకొస్తే ఈ లోకమే ఒంటరిది! దాన్ని సృష్టించిందెవరో! సృష్టించి ఎప్పుడు తరలిపోయారో—

ఒకప్పుడు నా మనస్సులో మీతో బాటు నా అత్త కూడా ఉండేది. ఈ క్షణంలో నా మనః ప్రపంచమంతా మీరే. నా తనువొక వేణువై మీగూర్చిన పరిపరి ఊహాగానలహరుల్లో నాలో చెలరేగుతున్నాయి.

తప్పులుంటే మన్నించండి - ఏవేవో పిచ్చిపిచ్చి మాటలన్నీ వ్రాశాను. జీవితం సంధి జ్వరం కదూ మరి! కనుక పిచ్చి మాటలు తప్పవు. మీరు త్వరలో తిరిగివస్తే ఇక ఔషధం నాకు వేరే ఏంకావాలి?

మీరు ఆరోగ్యంగా ఉండి ఉంటారు. అసలే అజాగ్రత్త మనుష్యులు. ఈ ఉత్తరాలు ఎక్కడైనా పారేస్తారేమో బయట అని భయపడుతున్నాను.

అన్నట్టు ఒక్క మాట. నా మనస్సు పొత్తిగా నా దగ్గర ఉండటంలేదు. ఎక్కడ మీరున్నచోటనే ఎదీ ఉండి ఉంటుంది. దాన్ని కనిపెట్టి, త్వరలో నాకు అందించాల్సిన బాధ్యత మీది.

మీ,
రాగిణి.

జాబు చదవగానే రఘూకు రాగిణిని గురించి ఆదుర్దా కలిగింది. ఒంటరి పిల్ల - ఎక్కడ ఉంటున్నదో, ఆమెకు మరెవరు దిక్కు. తనే దిక్కని ఆమె అంటుంది. తననుగూర్చి తనకే విశ్వాసం లోపించింది రఘూకు.

అయినా రాగిణి బ్రతుక నేర్చినది. విద్యావతి. సంఘంలో ఆమెకు పేరు ప్రతిష్ఠలున్నాయి. కావలసిన ధనసాధన సంపత్తి ఉంది. లేనివి సమకూర్చుకోవగల అవకాశాలు ఆమెకు ఉన్నాయి.

రాగిణి జీవితంగూర్చి జాలిపడవలసినది ఎంతో ఉంది. అయితే అది అప్రస్తుతం. తల్లిదండ్రీకూడా పోయారేమో తెలియదు. అయితేనేం? ఇంతకూ తన మాటేమిటి? తన జీవితంకూడా దాదాపు అటువంటిదే. తానూ ఒంటరివాడే. ఒక ఒంటరి బ్రతుకును మరొక ఒంటరి బ్రతుకు ఆదుకోగలదా, వెలితి తీర్చగలదా.

రఘూ మనస్సులో చర్చ జరిగింది. బయట రావి తిన్నె విడిచి కుటీరంలోకి వచ్చాడు. చేతులో జాబు పెట్టె తెరిచి అందులో పడేశాడు. ఉన్ని రుమాలు తలకు చుట్టుకుని దొడ్లో వంటచేస్తున్న వెంకన్న దగ్గరకు వచ్చాడు. 'ఎక్కడికిపోయి వస్తున్నావు వెంకన్నా' అడిగాడు రఘూ.

క్షణం తటపటాయించి 'ఏంతంకు సుద్ద చుట్టారు బాబూ, తలభారంగా ఉందా' అని ఎదురు ప్రశ్న వేశాడు వెంకన్న. ఆ ప్రశ్నలో నేదో శోధిస్తున్నట్లు తోచింద రఘూకు.

'నేనడిగింది వినిపించిందా వెంకన్నా' సూటిగా చూస్తూ అడిగాడు రఘూ.

వెంకన్న సహజంగా నవ్వేసి 'మీరు కనిపిస్తారేమోనని అందాకా పోయివచ్చాను' అన్నాడు.

రఘూ కొంచెం తికమకపడ్డాడు. 'అందాక' అంటే ఎందాకానో తెలియలేదు. ఇందాక తాను, రజని ఎత్తిపోతలవైపున కూర్చున్నప్పుడు అటు వచ్చాడా - తనను చూశాడా? అప్పుడు అక్కడ ఎవరో గుసలి వెళ్ళయింది. బహుశా వెంకన్న కాదు కదా.

> ప్రియుడు: 'ప్రేయసీ, నీవు నా మనస్సులో ఎప్పుడూ నిలిచి పోతావనుకో...'
>
> ప్రేయసి: 'తీరా చేస్తే ఇదా నీ ప్రేమ. ఇంత తేలిగ్గా చూస్తావనుకోలేదు. నేనేం ఈగనా దోమనా నీ చిన్న మనస్సులో నిలిచి పోవడానికి ..'
>
> ఈ మాటలావిడ ముఖం కందగడ్డలా చేసుకు మరీ అంది.

'నేనిటు వెళ్ళాను' అన్నాడు రఘూ ఉత్తర దిశ చూపిస్తూ.

'నేనిటు వెళ్ళాను' అన్నాడు వెంకన్న దక్షిణ దిశ చూపిస్తూ. ఆ మాటలు వారి మనోధర్మాలు ఉత్తర దక్షిణ ధ్రువాలని వెల్లడించి నట్లున్నాయి.

* * *

రజని సరాసరి గూడెం ప్రవేశించలేదు. ఆమెలో ఆమెకు ఏవో యుక్తి ప్రశ్నలు. ఆమె చంద్రవంక వాగు దాటింది. కొండ మలుపు తిరిగింది. దూరంగా గూడెం వెన్నెలలో తడుస్తూ కనిపించింది. అక్కడ తురాయిచెట్లు ఎన్నో ఉన్నాయి. గోవతో నిండెక్కిన ఆమె కళ్ళలో నిప్పుల వంటి తురాయి పూలు చిందిన—ఉష్ణం ఉష్ణేన శీతలం అన్నట్లు మనస్సు చల్లబడి నట్లున్నది ఆమెలో ఏవో మధుర స్మృతులు మేల్కొని నట్లయినది. ఆమె ఒక తురాయి చెట్టుకు ఆనుకుని ఏవో ఆలోచిస్తున్నది.

వెనకనుంచి రాజులు వచ్చాడు. ఆమె గమనించలేదు. రజని చెవిలో చిరుధ్వని దూరినది. ఉలికిపడిచూస్తే పాటపెట్టె భుజాన పెట్టుకొని రాజులు. పాటపెట్టెను చూసి ఆమె ఆశ్చర్యపడినది. రాజులును చూసి భయభ్రాంతి అయినది. అతను ఆమె చెవి వెనక పాటపెట్టెమీట నొక్కాడు ఆమె రెండడుగులు ముందుకు వేసినది. రాజులు దారికి అడ్డుగా ఆమె కెదురుగ నిలచాడు. ఆమె కళ్ళు అతను అడుగకుండా తెలిసినవిషయమే తెలియజెప్పినట్లున్నాయి తన తప్పు లేదని విన్నవించినట్లున్నాయి తికమకపడి అయోమయమైనట్లు కదలలాడినాయి. ఏమిటీ సరసమని కసిరినట్లున్నాయి.

ఎదురుగా నిలబడిన రాజులు ఆమెలో దశావతారాలు చూసుకున్నాడు. ఆ చాళీఅద్దాలలో పదిమందిగా తాను కనిపించాడు. ఆమె హృదయమంతా అవరించినట్లు, అనువణువునా తానే నిండి ఉన్నట్లు ఆ అద్దాలు చెబుతున్నాయి. అద్దాలు ఆమె మనస్సుకు దర్పణా అయినాయి.

ఆమె కనుల నీరుతిరిగి అతని విశాల వక్షస్థలంలో తలదాచుకున్నది.

ఆ గుట దిగువన ఒక ఆడలేడి చంద్రవంక వాగు ఒక్కదూకున దాటలేక జంకొదలి కాళ్ళతో వెనుకాడింది. మరొక మగజింక తోడుగా ఆ లేడదరికి వచ్చింది. కొత్తగా జతకట్టిన ఆ కురంగీ ద్వయం చంగున ఒక్క గంతులో వాగు దాటింది. పొట్టితో కలిసి ఊపురుకుంటూ కలసి పొదలలోకి పరుగెత్తినాయి.

దేవుడు చెట్టుదరికి వచ్చేసరికి వారికి పిలవం పట్టుకున్నది. చెట్టు తిన్నెమీద కాలు మడచి పింగంలా కూర్చున్నాడు నాయకుడు

# ★ జీవనరాగం ★

రజనీ, రాజులూ చెట్టు ముంగల ముంగాళ్ళపై మోకరిల్లి లేచేలోపల తిన్నదిగి ఎదురుగా నిలచాడు నాయకుడు. మొదట అని గంభీరముఖంలో కోపం చూడలేక జలించి తరువాత తేప్పరిల్లి రాజులు ధైర్యం చేసి విన్నవించాడు.

దేవుడు చెట్టుకింద నిల్చి, దేవుడిపై ఆన బెట్టి, చేతులో చెయ్యివేసి, అగచెయ్యి గిల్లి చూసి – మరీ ఒకమాట చెప్పాలన్నాడు రాజులు. చెప్పిందంతా విని చేటు లేవొద్దని గానచేయించుకున్నాడు. ఇవన్నీ వింటూ రజని రాజులు వెనుక నిలబడింది.

చీకటిపడినా, రజని యింటికి రాక ...షంతో రాజులు ఎత్తిపోతల లోయకి వెళ్లాడు. నాయకుడే చూసిరమ్మని పంపాడు. ఆటపేరుతో సంబరపడి రజని ...కృపం నాయకుడికి మొదట యిష్టమే అయింది. కోడా గూడెం విడచి అంత దూరాన ఈ పాటలేమిటో ఆట ...వేభావం రాజులుకు మొదటినించీ ఉన్నది. నాయకుడిమాటకు అతడు ఎదురు చెప్పలేదు.

ఆ మునిమాపున రాజులు చాటుగా పొదల చాటుగా వెళ్లి చూశాడు రజని నిష్కల్మష హృదయాన్ని అర్థం చేసుకున్నాడు. పాట ...యి మాట మీరిన రఘూపై అతని కసి ...సుమ్మున్నతో బుస్సకొట్టింది. రఘూ రజని చేతిని పట్టుకున్నప్పుడు ఆమె తిప్పికొట్టిన అందం - రజని అందం కాగా, అతనికి ఆనందం కలిగింది. పిల్ల మాణిక్యం నిగ్గైనదీ, కౌర్నయినది అనుకున్నాడు. జాతిపేరు ...లపెట్టిన కూనపులి అనుకున్నాడు. మెల్లిగా అతను పక్కకు తప్పుకున్నాడు. రజని తాచుపాములా వెళ్లిపోయింది. రఘూ భయడి కంగారుగా వెళ్లిపోయాడు.

నైష్యంచేసినడెండం నెయ్యి తాగిన చందం గాన రాజులు మునిపంట నొక్కిన పెదవి జారవిడిచాడు. దానికి కారణం ఒక్కటే. రజని 'ప్రేమతూ నే తనది' అని రఘూకు తెలీదు. రాజులు చెయ్యి కలుపుకో వేసిన కట్టు రజనికి ఉందని తెలుస్తే దొర అలా చేసేవాడు కాదు.

మగసిరి అంటే ఆవోర ఎదటనే, ఈ దేవుడి చెటు సాక్షిగా తనూ, రజనీ పెళ్లి చేసుకోవాలి. రజని మెళ్లో తాళి కట్టాలి. అంతకు మించి దొరకి తాను ఏమీ బహుమతులు చెప్పనక్కరలేదు. రాజులు నాయకుడి పాదాలమీద ఆనపెట్టాడు. పెళ్లి వెంటనే జరిపించమన్నాడు. ఈడొచ్చిన పిట్టల్ని కొట్టుకూ పుట్టకూ విడిచిపెట్టవద్దన్నాడు. నాయక్ రజనిని అక్కునజేర్చి తలపైముద్దిడుకున్నాడు. ఆమె కోసమక్క పటే ఆడించాడు. రాజులు బుజం తట్టి ఈ దేవుడి చెట్టు కింద వున్న మెల్లిన ఎనిమిదో నాటికి దొర అయ్యవారై ఈ పెళ్లి జరిపిస్తాడు. వచ్చిన పెద్దలు తరిస్తారు. నా ఎదలో బరువు తీరుస్తారు అన్నాడు. రజనీ రాజులు నాయకుడి కాళ్లకు చేతులాన్చి కళ్లకు అద్దుకొన్నారు. నాయకుడు పట్టరాని సంబరాన పెదవి బిగబట్టి ఇద్దరినుగుట్టు ఢీకొట్టించాడు. ఆమె పక్కన నవ్వింది ఓరగా రాజులువంక చూసి. రాజులు దీటుగా కోరమీసం దువ్వి నీపని చెబుతాలే యికనుంచీ అన్నట్టు కళ్లతో తీయగా హెచ్చరించాడు. ఆ హెచ్చరింపు చూసి అచ్చమరులు పిచ్చెగిన మచ్చరింపు మందలించగా, తాను మున్ను రెచ్చిన తాచుపామై పడిపంపులుపోయి సొంపుగా గుడిసెలో దూరింది రజని. రాజులు అర్జునుడిలాగా, ఆమె ఉలూపిలాగా ఆ క్షణంలో


మేష్టారు:-తాగుడు మనుష్యునకు శత్రువు.

విద్యార్థి:-ఐతే! శత్రువును ప్రేమించమని బైబిల్ చెప్తుతుందండీ.

* * *

శేఖర్:-మన మేష్టారికి దృష్టి సరిగా లేదు కదుటోయ్?

వేణు:-అవునోయ్! నిన్న టి దినం ఆయన 'జూ'లో ఏనుగును భూతద్దంతో చూస్తూండడం చూశాను.


క్షణంసేపు నాయకుడి కళ్లల్లో తాండవించారు.

మరునాడు చీకటితో గూడెంనాయకుడు రఘూ కుటీరానికి వచ్చాడు. అప్పటికి వెంకన్న గుడిసె విడచి నీళ్లకై ఏటికి బయలుదేరుతున్నాడు. సంబరాల తర్వాత వెంకన్న మళ్లీ వాళ్లను కలుసుకోలేదు. కై మోడ్పి దండంపెట్టిన నాయకుడితో కలసి ఏటికి దాటీశాడు వెంకన్న. అప్పటికి సూర్యుడు ఉదయించలేదు. దూరాన విజయపురి పల్లెపట్టులో కోళ్లు చలికూతలు కూస్తున్నాయి.


వచ్చిన కారణం అడిగాడు వెంకన్న. సమవయస్కతవల కలిగిన ఆంతర్యంతో ఏటిగట్టున నాయకుడు వెంకన్నకు ఆ క్రితం సాయంత్రం, జరిగిన విషయాలు సవిస్తరంగా వివరిస్తుండగా కృష్ణవేణి కలకలంతో గలగలా కదలిపోతున్నది.

అప్పుడు వెంకన్న మనస్సులో ఆలోచనలు సుడులు రేగాయి. తలపంకించాడు. మొదట నాయకుడికి తన ఆనందం తెలిపాడు. రజని పెళ్లి రాజులుతో కావటం నాయకుడికి మల్లే తనకూ ఆనందం కలిగిస్తున్నదన్నాడు. దెబ్బతిన్న త్రాచులై చిర్వున లేగి చేటు తీసుకురాకుండుకు ప్రశంసించాడు.

తొలినాడు సంబరంలో మాట అంబరంలో మెరుపులా మెరసింది. మబ్బులో ఉరుములా మొరసింది. రజనిని కూర్చిన తిన చీకటి ఊహలు తెమల్చుకోవాలని వెంకన్నలో నాటినుంచీ ఒకకోరిక పడకొట్టిన నల్లి కళ్ళ పాములా మెదలుతున్నది. ఆ చీకటి తొలగితే వెలుగు వస్తుందా?

'రజని దేవుడిచ్చిన బిడ్డన్నావు చూడు. నీ కన్న బిడ్డకాదా నాయకుడా' వెంకన్న


అందమునకు
ఆరోగ్యమునకు
వసంత్ సబ్బులు




వసంత్ సోప్ వర్క్స లిమిటెడ్,
వసంత్ నగర్ :: మదరాసు.

తాను సామాన్యంగా అడగలేననుకున్న, అదు కూడా మనకున్న ప్రశ్న సూటిగా వేశాడు.

నాయకుడు ఉలిక్కి పడ్డాడు. 'నా కన్నబిడ్డే దొరా – కాదని నే నంటినా' అన్నాడు. 'మరి దేవుడిచ్చిన బిడ్డేమిటి?' అన్నాడు వెంకన్న. 'కన్నబిడ్డలంతా దేవుడిచ్చిన బిడ్డలు కారటోదొరా, నీ తల్లికి నువ్వు గాకుంటవా — నా తల్లికి నేను గాకుంటనా.'

ఈ మాటలకు వెంకన్న మనస్సులో చీకటి తునాతునకలై వెలుగు చీకట్లైనది. ఆధారములేని అనుమానానికి ఒక నిటారు నీడ పడినది.

నాయకుడు కంటనీరెట్టి ఆపలేక ఈ మాటలన్నాడు. 'ఏడుగురు బిడ్డల పుట్టి ఇంట దీపం నిలవకపోగా ఈ చిన్నది కడసారం పుట్టి తల్లిపోగా, గుణంపుట్టి పిల్లబిడ్డ దీప మారిపోతదని బయపడి దేవర చెట్టుకు మొక్కుబళ్లు చెల్లించుకోగా దేవుడిచ్చిన బిడ్డ — నా చిన్నబిడ్డ — ఒక్కగానొక్క కూన — పుడుతూనే రాజులయ్యా కొప్పుకున్న మనవు' అర్ద్రమైన కళ్ళలో తిరిగిన కన్నీళ్ళతో డగ్గుతికతో ఆ మాటన్నప్పుడు వెంకన్న మనస్సులో మిగిలిపోయిన చీకటి పటాపంచలై వెలుతురు నిండింది. బయట ప్రపంచం చీకటి కాకుండా సూర్యోదయమైంది—

తన జీవితానికి సార్థక్యం వార్ధక్యంలో కూడా కలుగలేదు. ఇక పంచత్వమే అతని జీవితానికి సార్థకత–రఘూపై వెంకన్నకు పుత్రప్రేమ ఉన్నది. నాయకుడు చెప్పిన కథకు, పన్నిన వ్యూహానికి అతనికి కృతజ్ఞత ఎక్కువైనట్లు—నిండిన కడవ బరువుతో అడుగుసాగించి కుటీరానికి పోతున్నాడు వెంకన్న. రజనిపెళ్లి ముందుగా రఘూకు చెప్పకుండా – అదృష్టవంతుడైన అతని చేతనే రాజులూ, రజనీలు వివాహితులు కావాలని – అది అతనికి గుణపాఠం కాగలదని సుగాలీలు, నమ్ముతున్నారు. రఘూకు ఒక చక్కని అనుభవం కాగలదని వెంకన్న అనుకున్నాడు. ఇది నాయకుడు పన్నిన వ్యూహం!

రాగిణి మద్రాసునుంచి ఎన్ని జాబులు వ్రాస్తున్నా రఘూ సమాధానం యివ్వని కారణం, రజనీ వ్యామోహమని అతను భావించాడు. కుటీరంలో రఘూ యింకా నిద్ర లేవలేదు గుట్టుచప్పుడు కాకుండా తనకుతనే సమాధానించుకుని పవరించుకుని రాగిణి ఉత్తరాలు కొన్ని పెట్టె తెరచి చూశాడు వెంకన్న. కన్నకడుపులా బాధ పడ్డాడు, మనసులో చీకటి కొంత గుల్ల అవరించింది. (సశేషం)

★

# ★ సుభద్రాపరిణయం ★

(24-వ పేజీ తరువాయి)

అమ్మతో చెప్పేరు తనని అమ్మ, పక్కింటి పిన్నిగారు, చెల్లాయి తీసుకెళ్ళి అతని కెదురుగా కూర్చోపెట్టేరు.

ఆమె సిగ్గతో బరువెక్కిన కనురెప్పలను కొంచెంమీదికి ఎత్తి అతన్ని చూసింది. అంతే! ఆ ఎత్తినకళ్ళు కొంతసేపటివరకూ అలాగే వుండిపోయేయి. అతను కూడా అలాగే స్తంభించిపోయేడు. ఆమె పెదవులు నిశ్శబ్దంగా "కృష్ణారావు" అనే పేరుకు సరిపడట్టు అల్లలాడేయి. ఆమె హృదయం ఆనందంతో పరవళ్ళుతొక్కింది. గబుక్కున అచేతనంగా వుండిపోయిన ఆమెకళ్లు దింపేసి రెప్ప వేసింది.

ఇంతలో పక్కింటి పిన్నిగారు "ఇదిగో మా అమ్మాయిపేరు సుభద్ర. ఈ పిల్లే పెళ్ళికూతురు. ఏదమ్మా కొంచెం మొహంఎత్తు," అని సిగ్గుతోను, ఆనందంతోను కందిపోయిన ఆమె ముఖాన్ని కొంచెం మీదికి ఎత్తేరు. ఇద్దరి పెదిమలమీదా చిరునవ్వులు మెరిసేయి.

"అదేమిటండోయి. ఆ అమ్మాయి పెళ్ళికూతురని మాకు తెలియదనుకుంటున్నారేమిటి, అలా చెపుతున్నారు. లేక పెళ్ళికూతురుని మార్చేస్తారేమో అని మాకు భయమనుకున్నారా? అని అన్నాడు అతని మేనమామ.

"అందుకు కాదులెండి. ఈమధ్య మా వెంకట్రావు కూతురి పెళ్ళయేక ఆ పిల్ల మొగుడు, పెళ్ళిచూపులవాడు ఈ అమ్మాయే పెళ్ళికూతురని చూపించలేదని చెప్పేట్ట. అందుచేత అలా అన్నాను," అన్నారావిడ.

"అయితే అలా తప్పుపట్టినవాళ్ళు మరి ఇతనే మా అబ్బాయి. పేరు ఫలానా! ఇతనే పెళ్ళికొడుకని చెప్పేరా?" అని ఎదురు ప్రశ్న వేశారాయన.

"అబ్బే! వారు మొగపెళ్ళివారు కదండీ" అన్నారావిడ.

అందరూ నవ్వుకున్నారు. మేం అలా తప్పుపట్టం. అసలు అబ్బాయి చూడక్కరలేదు. ఫోటో పంపమని రాగానే ఎలాగా వచ్చేడుకదా అని తీసుకొచ్చే" నన్నారాయన.

సుభద్ర నక్కడనుంచి తీసుకెళ్ళిపోయేరు గదిలోకి. తండ్రి వచ్చి ఆమె వుద్దేశ్యం అడిగేడు మిగతా విషయాలు మాట్లాడానికి. తన అంగీకారం తెలియచేసింది. మరో నెలరోజులలో వివాహం జరిగిపోయింది.

## 2

కృష్ణారావు, సుభద్రని తీసుకుని ఖరగ్ పూరు బయలుదేరేడు. కటక్ లో సరోజ స్టేషనుకొచ్చింది.

"ఏమే సరూ! శుభలేఖ పంపిసా రాలేదు. ప్రజెంట్సు యివ్వబడతాయనా?" అంది సుభద్ర.

"వేరే పనివుండి రాలేకపోయేనే. నీ కివ్వడానికి ఇప్పుడు తెచ్చేనే ప్రజంటు" అంటూ తను తెచ్చిన పేకెట్ ఆమెకు ఇచ్చింది. "ఏమే ప్రజంట్సు పుచ్చుకోవడమేనా లేకపోతే మీవార్ని చూపించుతావా?" అంది.

"నువ్వా వేళ పొరపాటు పడ్డాయనే" అంటూ కంపార్టుమెంటులోకి చూస్తూ "కొంచెం ఇలా రండి" అంది. అతన్ని సరోజకి పరిచయం చేసింది. రైలు కదిలింది. "ఇద్దరికిద్దరూ ఒక్కలాంటివాళ్ళే జతపడ్డారు" అంది సరోజ. అందరూ నవ్వుకున్నారు.

ఖరగ్ పూరులో దిగి ఇంటికెళ్ళేసరికి క్రిష్ణ వాళ్ళ మామ్మగారు పుస్తకం చదువుకుంటున్నారు.

"ఏం నాయనమ్మోయ్. పుస్తకం చదువుతున్నావు" అన్నాడు.

"భాగవతంరా! సుభద్రా పరిణయ ఘుటం" అందావిడ. సుభద్ర, కృష్ణారావు ఒకర్నొకరు చూసి నవ్వుకున్నారు. ఆ నవ్వులో అంతరార్థం కృష్ణ భోజనాలదగ్గర చెప్పేవరకు బోధపడలేదు.

ఆ సంగతి తెలిశాక ఆవిడ "ఔరా! ఎంత గడుసుదానివే" అని బుగ్గలు నొక్కుకుంది. అందరూ నవ్వుకున్నారు. ★

---

అతను ; 'మా ఆవిడకు హిస్టీరియా - చస్తున్నా - ఏం చేయాలో తోచటం లేదురా.'

మిత్రుడు : 'దానికి విచారగ మెందుకురా? హిస్టీరియా రోగులు 120 వళ్ళు బ్రతుకుతారట!'

అతను : 'ఆవిడెన్నాళ్లుంటుందని కాదు నాబాధ. ఈ పరిస్థితిలో నేనెన్నాళ్ళుండగలనా అని-

---




(గతసంచిక తరువాయి)

సంయోగవియోగాలు వసంత గ్రీష్మాల వంటివి. వసంతంలో ప్రకృతి సరికొత్త చివుళ్ళు తొడిగి తొలిపూతలు విరబూసి నవీన శోభలు కూర్చుకున్నట్లే, సంయోగంలో మానవ జీవితంలోనూ కొత్త కోరికలు చివురించటం, ఆశలు పుష్పించటం సహజం. పంచమస్వరాలు పాడుతూ వసంతంలో కోకిలలు చెలరేగినట్లే, సంయోగంలో ఆత్మ కోకిలమై ఆనందనమైన అనురాగ స్వరాలు ఆలపిస్తుంది.

వియోగం గ్రీష్మం వంటిది. సంయోగ వియోగాలు కలగలుపుగా పర్యాయాలుగా జీవితకాలంలో వస్తూ ఉంటాయి - గ్రీష్మ నలానిలాహతికి సర్వప్రకృతి ఎండి మోడైనట్లే ప్రియావియోగ బాధాసంతప్తుడైన వాని జీవితమూ నిర్జీవమై ఎడారిగా మారిపోతుంది. అప్పుడతనికి కోకిలల అలరింపులు చిలుకల పలకరింపులు గగనకుసుమాలే - నింగిలో చందమామసైతం కాడుతెగిన పతంగంలా కనుపిస్తుంది. గ్రీష్మోపహతికి నెఱ్ఱలుపడిన భూమిలాగా వియోగవ్యథితుడైన వాని గుండెలు బీటలువారి పగిలిపోతాయి.

రఘూ వయస్సులో కొంత పరిణతి గలవాడైనా మనోబాల్యంలోనే ఉన్నాడని వెంకన్న నమ్మకం. రఘూ రజనిని ఆశించాడు. తన జీవితంలో ప్రవేశించమని దాదాపు ఆహ్వానించాడు. ఆమె అపార్థం చేసుకుంది. తృణీకరించింది. లోపల ఉన్న ఆశ కమిలిపోయింది. ఆమె తృణీకారం గుండెలో బాకుగా మెదలింది. ఆమె సరిగా తనను అర్థం చేసుకోనందానికి ఇంకా అవకాశం ఉందేమోననే పేరాశ అతనిలో ఉంది. అది ఎండమావులా నిజంగా అప్పుడప్పుడు నమ్మిస్తున్నది.

వెంకన్న రఘూకు రజని వివాహం విషయం చెప్పలేదు. రాజులు వచ్చి కనిపించడంలేదు. నాయకుడు ఒకటి రెండు సార్లు ఎత్తిపోతలవద్ద కనుపించినా నవ్వుతూ మునుపటిలాగునే మాట్లాడాడు. 'మా కోనకు రాకుంటివే దొరా' అని పలకరించినా దైహికంగా తాను అక్కడకు వెళ్ళలేకపోయాడు. రజని అందచందాలు, అవయవాల హొయలు, ఆటలోని లయలు, ముఖకవళికల కదలికల, కళలు, వెన్నెలవంటి సౌన్నిహిత్యం - యివే తలచుకుంటాడు. ఆమెతో గడపిన ప్రదేశాలు - వట్టిపోయిన చంద్రవంక, ఎత్తిపోతలమానీ నిట్టూరుస్తూ, తనను మానీ తనే జాలిపడుతూ రఘూ అక్కడ తిరుగుతున్నాడు. వేళకూ, పాళకు తిండీ తిప్పలూ లేక తనను తనే మరచిపోతున్న రఘూ వెంకన్నకు బాధ్యతగా, బాధగా తయారైనాడు. రజని సాంగత్యం అతనిని మధుపానంలా మత్తులో ముంచింది. ఈ స్థితిలోనే కొన్నాళ్ళు రఘూ ఉండే పక్షంలో క్రమంగా రాగిణిని పూర్తిగా మరచిపోవచ్చునని వెంకన్న అనుమానించాడు. అదుర్దాపడ్డాడు. ఒకరాత్రి తీవ్రాలోచన చేసి వెంటనే మరునాడు ప్రక్క వాద్యం పద్మనాభం పేర ఒకజాబు వ్రాశాడు.

అందులో సవిస్తరంగా విషయం వ్రాయలేదు. వెంటనే రాగిణిని తీసుకుని బయలుదేరి రావటంవల్ల తన బాధ్యత తీరుతుందనీ, రఘూ వారికి దక్కగలడనీ వ్రాశాడు. టూకీగా వారికి కథ అంతా వివరించాడు. తాను రాగిణి ఉత్తరాలు చదివి అర్థం చేసుకున్న దానిని బట్టి ఆమెకు పరిపూర్ణ న్యాయం జరగాలంటే వట్టిపోయిన ఆమె జీవితనందనం తిరిగి కుసుమించాలంటే ఆమె రావటం ఎంతయినా అవసరమని నొక్కి చెప్పాడు. ఎన్ని పనులున్నా రావలసిందనీ, అన్ని విషయాలు సమక్షంలో మాట్లాడగలనని, ఏ రోజున రైలుకు వస్తున్నదీ వ్రాస్తే తాను స్టేషన్‌కు వచ్చి కలుసుకోగలననీ వెంకన్న వ్రాశాడు.

* * *

ఒకనాడు నాయకుడు కొంత తండాతో మరికొన్ని సారెలతో మునుపు వెంకన్నతో కలసి పన్నిన వ్యూహం ప్రకారం వచ్చి రఘూ ఎదుట నిలబడ్డాడు. తండా అంతా కైమోడ్చి, సారెలిచ్చి నాటికి పున్నమి దాటిన ఏడోనాడనీ, మరునాడు రాజులు వివాహమనీ వాళ్ళ కోరిక మన్నించి దయచేసి అయ్యవారై వధూవరులకు కోనలో పెళ్లి జరిపించాలనీ కోరారు. రఘూ ఆశ్చర్యపడ్డాడు - వాళ్ళు మునుపటి ఆదరంతోనే ఉన్నారని; ఆనందపడ్డాడు తిరిగి కోనకు రమ్మన్నారని; ఉత్సాహంతో ఆమోదించాడు రాజులు పెళ్లి అనేసరికి; 'అయితే యిన్నాళ్లు కనపడకుండా రాజులు దాక్కున్నది యిందుకోసమా — పెళ్లికొడుకౌతున్నాడన్నమాట' అని పరిహసించి నవ్వాడు.

వాళ్లువచ్చి పిలిచిన సంఘటనతో రఘూ మనస్సులో గూడుకట్టుకున్న చిన్న చిన్న భయసందేహాలు పిట్టలై రివ్వున ఎగిరిపోయాయి. అంతా ఏదో మళ్లీ ఆనందంగా వెనుకటిలాగానే ఉన్నదనీ, తను కోల్పోయింది ఏమీ లేదనీ, అంతా తన భ్రమవల్ల కలిగిన భ్రమణమేనని సమాధానించుకున్నాడు.

అప్పుడతని మనస్సులో మాత్రం కేవలం ఆనందమే నిండిపోలేదు. ఒక చిన్న వెలితి చేటంత మబ్బులా మానసాకాశంలో మారుమూల కదలి క్రమేపీ అంతా ఆవరించుకుని వానకురిసినట్లు కన్నీరు జారింది. అతని గుండెలో చిరకాలంగా హార్మోనియం పలికిన జిలిబిలిపలుకులు వినిపించాయి. భాగేశ్వరీ రాగాలై విచారగీతికలైనాయి. తన ఊపిరితిత్తులతోబాటు హార్మోనియం కూడా ఒకే శ్రుతిన శ్వాసక్రియ జరుపుకుని రాగాలుపలికి తనచేత పలికించి తనకింత పేరుప్రతిష్టలు తెచ్చిపెట్టింది. జీవితంలో అది చెరగిపోయింది. దానివల్ల తనకు వచ్చిన పేరుప్రతిష్టలు మాత్రం ప్రపంచంలో చెరగిపోయేవి కావు. ఆ సాయంకాలం లోయలో వదలి వచ్చిన హార్మోనియంను ఏ నక్కలు పీకి ముక్కలు చేశాయో, ఏ రాబందులు చీల్చి చెండాడాయో, ఏ అడవిజాతులవాళ్లు పట్టుకుపోయారో - ఒక దుఃఖావేశంలో రఘూ క్షణం మునిగిపోయాడు. అది ఒకరితో చెప్పుకునేది కాదు. దానికథ అంతే - అంతటితో తీరిపోయింది అనుకున్నాడు.

* * *

ఆయుర్వేదౌషధములు.

శాస్త్రీయముగాను, నమ్మకముగాను తయారుచేయు సంస్థ.

వేంకటేశ్వర ఆయుర్వేదనిలయం.

చింతలూరు.

ఆలమూరు పోస్టు ★ తూర్పుగోదావరిజిల్లా.

ఆంధ్రదేశమందంతటను బ్రాంచిలు. ఏజన్సీలు కలవు.

హైదరాబాదు బ్రాంచి: 712, సెంట్రల్ బ్యాంక్ బిల్డింగ్స్.

సికింద్రాబాదు బ్రాంచి: 7-2-148 హిస్సాన్‌గంజ్ పాత పోలీసుస్టేషను ఎదురుగా

అద్భుతమైన మెరయును పొంగే

ఈనో

'ఫ్రూట్ సాల్ట్'



- కడుపుకు స్వస్థత చేకూర్చును
- దేహములోని మలిన ములను పోగొట్టును
- చులుకుదనమును ఇచ్చును




గుణము కలిగిస్తూనే నవోత్సాహమును కలిగించును


# జీవనరాగం

ఆ రాత్రి రోజునే ప్రక్క వాద్యం వద్మనాభం, రాగిణీదేవి వచ్చారు. వెంకన్న మాచెర్ల స్టేషన్‌కు వెళ్ళి వారిని తీసుకు వచ్చాడు. విజయపురి నాగావన కుటీరంలో వారు దిగే ఏర్పాటు ముందే వెంకన్న చేశాడు. ఏర్పాటు ప్రకారం అంతా జరిగింది. ఆ రాత్రి కొండదిగువను మైలున్నర నడచి ఎత్తిపోతల కోనవైపు నడచివెళ్ళారు ముగ్గురూ. అప్పటికి కృష్ణపక్షపు చంద్రుడు బలహీనంగా కాంతినిస్తూ వారికి దారిచూపుతున్నాడు. ఏ మహా తీర్థ ధర్మస్థానకో అహోరాత్రాలు యాత్రలు చేసే పరివ్రాజకుల్లాగా వారు నడచివెళ్ళారు. ఎత్తయిన కొండనుంచి వారు చూస్తుండగా దూరాన గుబురుగున్న చెట్లలోనుంచి ఏదో విషాదరాగం అస్పష్టంగా వినిపిస్తోంది. మెల్ల మెల్లగా సాధ్యమైనంత చేరువలోకి ఆ కొండ దిగకుండానే గాలివాలుకు వెళ్ళారు వారు. కోనలో ప్రతిధ్వనులు ప్రక్క వాద్యాలై ఆ పాటకు వంత పాడుతున్నాయి. దూరపు కోనల ప్రతిధ్వనులు క్షణంక్షణం ఆలస్యంగా తాకి ఒక్కొక్కమాట మూడుసార్లు అంటున్నట్టు వారిలో ఒక్కొక్కరికీ ప్రత్యేకంగా ఎగసి వస్తున్నట్టున్నాయి అది రఘూను నాయకుడు పెళ్ళికిపిలిచి వెళ్ళకముందు నాటిరాత్రి.

'ఇదీ వరస—ఇలానే రోజులు గడుస్తున్నాయి' అన్నాడు వెంకన్న రాగిణిముఖంలోకి చూసి. ఆమెకంటినుంటజారిన రెండు కన్నీటిబిందువులు బలహీనపు వెన్నెల వెలుగులో చిందిన ఆమె నిర్మలహృదయాన్నీ, హృదయబాధనీ, కన్నులకట్టించి రాలిపోయాయి. వెంకన్న వ్రాసినజాబు ఒక దృశ్యకావ్యమై రాగిణికి పద్మనాభానికి కనిపించింది. యదార్థపరిస్థితి తెలిసింది.

రఘూ ఒంటరితనానికి రాగిణిభయపడింది. అంతకుముందు వెంకన్న వివరించిన కథకు ఆమెలో ఒక చర్చజరిగింది. రజనితో నిండి పోయిన రఘూ జీవితారామంలో తన ప్రవేశం సబబైనదేనా? ఇదివరకే ఒకసారి తాను తట్టిన రఘూ హృదయద్వారం తిరిగి ఆమె మళ్ళీ ప్రవేశించడానికి దారిఇస్తుందా? అతని అనుతాపం అంతటితో తీరుతుందా? ఇవేప్రశ్నలు.—ఆమెకు రఘూ భగవత్స్వరూపుడు. అతనికి జీవితాంతం శుశ్రూష చేయాలని ఆమె తపిస్తుంది. తననుగురించి ఏవిధమైన దర్పమూ ఆమెకు లేదు. తనుకూడా యిప్పుడు భీష్మించి రఘూను తృణీకరించాలని ఆమెతలచలేదు. తిరిగి అతని హృదయ ద్వారంముందు ప్రతీక్షించడం తక్కువతనంగా ఆమెకు అనిపించలేదు. తనకు లేనిపోని న్యాయాలు చేసుకోవాలనే వెర్రి అభినివేశాలు ఆమెకు లేవు. చెప్పుకోటి, కుట

కొకటి అయిపోయిన తనజీవిత అనుబంధా లను చేరదీసుకుని—భవితవ్యమైనా చీకటి కాకుండా దీపం వెలిగించుకోవాలని తపించే మధురప్రకృతి రాగిణీదేవి. ఆమెకున్న విశ్వాసం ఒక్కటే. సంగీతంతో ముడిపెట్టు కున్న రఘూ జీవితానికి తాను ఒకసాధనగా ఉండగలననేదే ఆమెవిశ్వాసం. ఆవిశ్వాసమే ఆమె జీవించిఉండడానికి ఉధ్యాసం. అదే ఆమె స్వార్థంకూడా.

అయితే రఘూ బాబు ఇక్కడ వెంకన్న చెప్పినప్రకారంగా తానుకలుసుకున్నప్పుడు ఎలాచూస్తాడు? ఆదరిస్తాడా? సరిగాఅర్థం చేసుకుంటాడా? అర్థంలేని ఉద్రేకాల భీభత్సవాయువుల్లో తన చిన్ని ఆశాదీపం నిలుస్తుందా?

తిరిగి యింటికి చేరినతరువాత ఆమె వెక్కి వెక్కి యేడ్చింది. పద్మనాభం ఉద్రేక పడి రఘూచేసింది అన్యాయమని విజయపురి ఊరిబయట నిర్జనప్రదేశంలో—తన గుడిసె లోనే ఘోషించాడు. వెంకన్న రాగిణిని అనునయించలేదు. పద్మనాభాన్ని ఆపలేదు. తీవ్రాలోచనానిమగ్నుడై తలవంచుకుని బొటనవ్రేలుతో నేలరాస్తూ కూర్చున్నాడు.

వేడి చల్లారి ఉద్వేగాలు ఉడిగిపోయిన తరువాత శాంతంగా ఆలోచించటం, చెప్పే మాట ఆలకించటం సహజం. వెంకన్న తొలి కోడి కూసేవేళ కాకుండానే కుటీరం చేరా లన్నాడు. రఘూ అలా తిరిగి తిరిగి కుటీరానికి వచ్చి మెదలకుండా పడుకుంటాడని—ఈలోగానే తాను వెళ్ళి మెదలకుండా కుటీరంలో పడుకుంటే మేలనీ వెంకన్న చెప్పాడు.

మగాళ్లు స్వతంత్రులనీ, కట్టుబాటుకు, నమ్మకాలకు భంగంరానీయరని చెప్పి, అటు వంటివారు రఘూను ఏమీ చేయకుండా ఊరుకోవడం రాగిణికది అదృష్టమని జరిగిన కథ వివరించాడు వెంకన్న. ఇక జరగవల సింది జాగ్రత్తగా చెప్పాడు. చాలాసేపు సుదీర్ఘంగా తర్కించి కర్తవ్యం బోధిం చాడు. ధైర్యంగా ఉండమని హెచ్చరిం చాడు.

* * *

వెంకన్న యువకుడులాగ ఈ పనిలో నిమగ్నుడైనాడు. కడుపులో కాళ్ళుపెట్టు కొని ముడుచుకుని కూర్చోలేదు. గతం తల చుకు పలవరించే జాడ్యం విడిచి ఏమిటో తెలియని అత్యుత్సాహంతో ఉరకలువేస్తూ బయటికి పరమనిదానంగా, నిర్లిప్తంగా ఉన్నట్లే ప్రవర్తించాడు. అతనికి రాగిణిని చూసినప్పుడు, ఏవిధమైన అభిప్రాయమూ కలుగలేదు. ఆమె ఒక సంస్కారవతియైన సంసారపక్షపు ఆడపిల్లలా ఉన్నది. శాంత స్వభావురాలుగా ఉన్నది. ఆమె ముఖంలో వినయం ఉన్నది. ఆమె కళ్ళలో ఆందోళన కందళిస్తున్నది. ఎందుకో ఆమెకు న్యాయం కలిగించాలనే అభినివేశం అతనికి కలిగింది. ఆమె ఖిన్నవదనయై దుఃఖభారంతో ఉన్నట్లు ఉన్నది.

ఒక బుద్ధిమంతురాలూ, అమాయకా అయిన ఆడపిల్లకు న్యాయం చేకూర్చి పెట్టడమే అతని ఆవేశం. అదే అతనిఅభినివేశం. తనకు భార్య లేదు. కూతురు ఉన్నది. కాని ఉండికూడా లేనిదే. కాదు కాదు తన కూతురుకు తాను ఉండీ లేనివాడే. అదే అతని జీవితంలో పెద్దవెలితి. ఆ వెలితి తీర్చు కొనడానికి ఇదొక సదవకాశం. తల్లి తండ్రీ లేని రాగిణి కలలు నిజం చేయడం. రఘూ, రాగిణి—వీరిద్దరి జీవితాలూ ఒకటై క్షీర నీరాలై కలసిపోతే తను తరించినట్లు వెంకన్న తలపోస్తాడు.

తరుణవయస్క అయిన రాగిణి ఖిన్నురాలై చెన్నుతరిగి కారుమబ్బులో చందమా మలా ఉన్నది. ఆమె తృప్తిగా నవ్వాలి. హాయిగా నిట్టూర్చాలి. ఆమె జీవితంలో ప్రతిష్టంభన తొలగాలి.

తనకు మతిభ్రమణం. ఆడపిల్లలను ఎక్కడ యినాచూస్తే తనకూతురేనన్నట్లు చలిస్తాడు. ఎంతమంది ఆడపిల్లలు అభాగినులై అనాధ శిశువులై ఉంటారు! వెంకన్న వెర్రిగాని! తనజీవితంలో అలా అనేకసార్లు ప్రబల నిదర్శనం లేకుండానే 'అమ్మాయి కాదు కదా, ఏదో ఎరుగున్న ముఖం. సరిగ్గా యిప్పటికి యింతే వయస్సు ఉండి ఉంటుంది' అనుకోవడం - వాళ్ళ పుట్టు పూర్వోత్తరాలు అడిగి తెలుసుకోవడం-ఆశ నిరాశకాగా, ఆశను భరించే హృదయం నిరాశ సహించలేకపోగా బరువుగా నిట్టూర్పడం వెంకన్నకు అలవాటయి పోయింది. సరిగ్గా రజనివిషయంలోనూ తాను అలానే భ్రమపడ్డాడు. కాదని తెలిసి నప్పుడు అతని నమ్మకం వేళ్ళలు విరిగి కాల ప్రవాహంలోపడి కరిగి కొట్టుకుపోయింది. అది ఏదేనా కొత్తమెరక దిబ్బలు పేర్చి తన ఆలోచనా మార్గాన్నే మార్చివేసింది.

రాగిణి ఉత్తరాలు చూస్తే మళ్ళీ వెంక న్నకు ఆశలు అవగింజల్లా మొలకెత్తాయి. పదుగురు నడిచేచోట అవగింజలు అణగారి పోయినట్లే నిరంతరం మారే అతని అభి ప్రాయాలక్రిందా, నమ్మకాలక్రింద ఆ అను మానాలు తొలగిపోయాయి.

రాగిణిని తాను చూసింది తక్కువ. ఆమెను అతను అవనతముఖియై ఖిన్నురాలై ఉండగామాత్రం చూశాడు. ఆమె తన వైపు చూసినప్పుడు ఆమె ముఖాన్ని అతడు సూటిగా చూడలేకపోయాడు. ఆమె ఆర్తి తీర్చాలనేదే అతని తొందర. అతనికున్న కొంచెంత ఆశ.

* * *

(46 వ పేజీచూడండి)


డాక్టర్ డిగ్రీ పొందండి!

ఇంటిలో తీరికగా కూర్చొని వుంటే ప్పుడు, పోస్టల్ ట్యూషన్ పొంది, ప్రభుత్వ రిజిస్ట్రేషన్ పొందిన కాలేజి ద్వారా మీరు డిప్లొమా పొందవచ్చును. ఉచిత ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి.

Indian Homoeo-opathic College
(AWM) Jullundur City.

కాంఫరాల్

బిళ్లలు

అజీర్ణ విరేచనములు, నీళ్లవిరేచనములు, కలరాకు అమోఘముగాపనిచేయును

కాంఫరాల్ లేబరేటరీ, పాలకొల్లు.



నారసింహ లేహ్యము

బంగారుతో చేరినది. మేహము, నీరసము, నిస్సత్తువ వగైరా హరించి బలము రక్తవృద్ధి కల్గించును. 20 తు డబ్బీ రు. 8-8-0. పోస్టేజి రు.1-1-0

పి సి ఏ అండ్ కంపెనీ ఆయుర్వేద వైద్యశాల,
పెరిదేపి (PO) నెల్లూరుజిల్లా.




కృష్ణా లేబరేటరీ బెజవాడ

# ★ జీవనరాగం ★

(23-వ పేజీ తరువాయి)

సుగాలీలు చెప్పిన ప్రకారం ఆచరించాడు సాయంకాలం రఘూ సిద్ధంగా ఉన్నాడు. అతని మనస్సులో అప్పుడు రజని అందెలు సందడిస్తున్నాయి. దేవుడు చెట్టుతొర్రలో దీపం మినుకుమినుకుమంటున్నది. రజని తెల్లపావురం మిలమిలచూసి చేతివేళ్లు రెక్క కట్టుకున్నది. కెంపులవంటి లేతపళ్లు నగరు తీపి అనుభవంలోకి వచ్చినట్లున్నది. మళ్ళీ అతను చెట్టుమొదట పాటకచేరీ చేసినట్లున్నది. తన ఊహాలోకంలో నాగకన్యలా మళ్ళీ రజని దూరినట్లున్నది. సూర్యుడు మళ్ళీ మునుపంత అందంగాను పసుపు కాంతితో నడుంవాలుస్తున్నాడు. తాను కూర్చున్న కుటీరం తన ఊహాగానంతో పాటు ఉత్తుంగవీధిలో విమానమై ఎగిరి పోతున్నట్లు చిత్రానుభూతులు పొందుతున్నాడు రఘూ.

కొంతసేపటికి సుగాలీవీరులు అయిదారుగురు వచ్చారు. 'వెంకన్నా' పిలచాడు రఘూ, 'మరి...బాబూ' అంటూ దొడ్లో నుంచి వెంకన్న వచ్చాడు. 'ఓహో వచ్చారా వీరులు' అన్నాడు నవ్వుతూ.

'ఏం సిద్ధంగా ఉన్నావా పెళ్లిదానికి' ఉత్సాహంగా పెళ్లికొడుకులా కూర్చున్న రఘూతో వెటకరిస్తూ అడిగాడు వెంకన్న.

'మీరు వాళ్లతో వస్తూ ఉండండి. నేను పనిపాటలు చూసుకుని ఓ పొద్దువేళకు చేరుకుంటా. నడిజాము దాటింతర్వాతకదా పెళ్లి' అన్నాడు వెంకన్న.

'అదేమిటి వెంకన్నా నాకవన్నీ ఏం తెలీదు. ఆచారాలు కట్టించడమూ అవీని-నన్ను పురోహితుణ్ణి చేశారుకదా వీళ్లు-నువ్వులేకపోతే నాకంతా అయోమయం-నువ్వెప్పుడో వస్తే కుదరదు' అన్నాడు రఘూ గారాంగా మారాంగా వెంకన్నవైపు చూసి.

'నేను ముందే వస్తానుగా, తెలియ చెబుతాను. మీ వెనకాలే రామా?' అంటూ వీరులను తోడుగా యిచ్చి పంపాడు వెంకన్న. 'పదండిరా మనం పోదాం' అన్న వీరులతో సంకోచం లేకుండా అడుగేశాడు రఘూ.

రఘూ గూడెంలో తిరిగి ప్రవేశించాడు. దేవుడు చెట్టుదగ్గర హూంకరిస్తుండగా వెనకాల పెద్దపెట్టున ఏడుపులు వినిపించాయి. ఎవరో ఇద్దరు సుగాలీ పాపిడీలు ముసుగులతో ముఖాలు కప్పుకొని హృదయ విదారకంగా ఏడుస్తున్నారు. రఘూ మనస్సు వికలమైంది. ఆలోచన వెగటైంది. ప్రక్కన వీరుడు చెప్పాడు. చాలాకాలం తర్వాత పెళ్లికి వస్తున్న ఆడపడుచును కలుసుకున్నందున అలా ఏడుస్తున్నారని. వియోగానికి విలాపం సరే. కాని ఇది విపరీతమనిపించింది. సుగాలీల ఆచారాలు కొన్ని విలక్షణంగా ఉంటాయి. చాలాకాలం తర్వాత కలుసుకుంటే ఆనందసూచకంగా ఏడుస్తారు సుగాలీలు. అది వాళ్ళకు శుభసూచకం-తనకు కాదు అనుకున్నాడు.

తనకై ఏర్పాటుచేసిన కుటీరంవద్దకు పోగానే నాయకుడు ఎదురువచ్చి కుశలప్రశ్నలు వేశాడు. 'రాజులు ఏమంటున్నారని' అడిగాడు రఘూ. 'ఏమంటారు దొరా. ఈ పెళ్లి చేయిస్తున్నందుకు సంబరపడుతుండు. నిన్ను మా మెచ్చుకుంటుండు' అన్నాడు. అలా అనడంలో తనకు తనూ సమాధానం చెప్పుకున్నాడు. రఘూకు చెప్పాడు నాయకుడు. తనకు వచ్చిన జవాబుకు నవ్వాడు రఘు. 'ఇంతకూ పెళ్లికూతురు ఎవరు' అన్నాడు రఘూ. వాళ్ళ మామకూతురనీ, ఈడూ జోడైనదనీ కూనపులివంటి పౌరుషం గలదనీ, చిన్ననాడే కలసిన మనసని చెప్పాడు నాయకుడు. అంతకుమించి నాయకుడు చెప్పిందల్లా పెళ్ళిజరిగే పద్ధతి. వాళ్ల ఆచారంప్రకారం రాత్రులందు పెళ్లిళ్లు చేసుకుంటారని నాయకుడు చెప్పాడు. కృష్ణపక్షపు రాత్రుల్లో సామూహ్యంగా వాళ్ల పెళ్లిళ్లు జరుగుతాయి. వధూవరులను ఎదురుబదురుగా నిలబెట్టి వరుడి ఎడమచేయికి, వధువు కుడిచేయి కలిపి సూత్రం కట్టిస్తారని, అందుకు అదృష్టవంతుడూ పెద్దవాడు అయిన కులంలో పెద్దమనిషిని పిలచి పౌరోహిత్యం జరిపిస్తారని చెప్పాడు నాయకుడు. అలా సూత్రం కట్టే పురోహితుడికి పన్ను ఒక్కటి ఊడకుండా ఉండాలి. తల నెరవకూడదు. సూత్రం కట్టిన తరువాత వధూవరుల మధ్య తెర తొలగిస్తారని — ఇలా ఆచారాలు ఏకరువుపెట్టాడు నాయకుడు. కులంలో పెద్దకాకపోయినా గొప్పమనసుల దొర కావున అయ్యవారుగా పిలిచినట్లు రఘూకు నాయకుడు వెల్లడించాడు. తనకది విశేష గౌరవంగా భావించాడు రఘూ.

చీకటి ముసిరిపోయింది. అక్కడక్కడ దివిటీలు వెలిగాయి. నాడు తాను పాటపాడిన చోట పెళ్లిసంబరాల ఏర్పాట్లు జరుగుతున్నాయి. రఘూ పెళ్లయ్యేవరకూ భోజనం చేయకూడదు! పళ్లూ ఫలాలు తిన్నాడు సాపాటుగా తనకు తోడుగా కూర్చున్న సుగాలీవీరులతో కులాసాగా కబుర్లు చెబుతూ.

(సశేషం)

# ★ ఎండమావులు ★

(28-వ పేజీ తరువాయి)

ఇక ఆ నెలలో చలమయ్య రథాంగపాణి గారివద్ద. తీసినఅప్పుకి కోర్టురోజులు దగ్గర బడ్డాయి.

చెరువులు తవ్వించే ధర్మాత్ముల చెయ్యి ఖాళీగా పోతూంది. ఒక పత్రంకూడా కట్టించారు. అక్కడక్కడా గట్లుకూడా పోశారు. ఇప్పుడూ రథాంగపాణి గారిని చాటుగానే తిట్టడం మొదలెట్టారు జనం. అధికంగా గంగ తప్పిసిలాడుతూంటే ఈపాపిదగ్గర మంచినీళ్లు ఎవ్వరు కొంటారయ్యా, అతని అవసరం మనకేమిటి అని మురిసిపోయారు.

చలమయ్య యావత్తు ఆస్తీ వేలంవేయడానికి కోర్టు నిశ్చయించింది. వేలంరోజులు దగ్గరబడ్డాయి.

"చీమాగామా పిల్లలతో, ఎవ్వరిపంచ నుంటాడు పాపం ఈ రత్తయ్య మనిషేనా అంట?" అన్నారు ఇరుగు పొరుగు వాళ్లంత.

"ఉన్న కాస్త కొంపనీ ఇకమీదట రెండు పంటలు పండించుకు బ్రతుకుదామని ఆశపడ్డాను. పిల్లలనోటికొంత కూడు తీసి వేలం వేస్తున్నారు. ఉండడానికి నీడ లేకపోతే, ఇంకేం పండిస్తాను," అన్నాడు ఉసూరుమంటూ ఊరువాళ్లతో.

"పుట్టేవాళ్ళు పుడతారు, పెరిగేవాళ్ళు పెళ్లిళ్లకి అందుకేగా కొడుకూ కొమ్మా లేకుండాపోయారు." అన్నారు అమ్మలక్కలు.

"నా అనేవాళ్లు లేరుగదా, తనతివంతరం ఎల్లా దీపాలార్పి గడించినది ఎవ్వరికి పెడతాడూ అంట" అన్నారు ముసలమ్మగారు.

"ఆఁ! ఎవ్వరికి పెట్టేదేముంది. [illegible]. డబ్బుచేదా!" అన్నారు కర్ణంగారు.

"అఁ! ఏం కట్టుకుపోతాడు తెగుండి" అన్నాడు ఊరువెట్టి.

అరెరె, ఎక్కిగిచ్చిబోయి ఎల్లకిలా బడ్డాడురా కర్రసాము, కత్తిసాము నేర్చిన చలమయ్యగారు చివరికి మొండాడి చేతుల్లో ఇరుక్కుపోయాడే" అని ఎగతాళి చేశారు, తాలింఖానాలో చేరలేని కుర్రాళ్ళంత.

"ఇక వీడు ఉంటే ఏం, చస్తే ఏం. ఇక

# జీవనరాగం

వేటూరి సుందరరామమూర్తి

(గతసంచిక తరువాయి)

వేసవి మొక్క చందమామంతగా దగ్గరై పోయింది. నల్ల కృష్ణపక్షపు చంద్రుడు అర్ధరాత్రి పడమటి నుంచి మీద పొడచేరాడు. వాడిపోయిన తెల్లని లావిలా ఉన్నాడు చందమామ. అతని నవ్వు లా ఖేదంగా ఉన్నాడు.

అంతక్రితమే వెంకన్న పనుతూ, పడుతూ చేస్తున్నాడు. ముగాలీలు కొత్తబట్టలు కట్టి రఘూను తోడ్కొని వెళ్ళడానికి వచ్చారు. రఘూ వెంకన్న ముఖం చూసే కళ్ళలో ఏదో గాఢతా కనిపించింది. మరేం లేదన్నాడు వెంకన్న. అతని తీరులు రఘూను బాగా తెలుసు.

ఎత్తుగా వేసిన పీటపై రఘూ కూర్చున్నాడు. కలువల తోరణాలు కట్టినట్టుగా స్త్రీలు చుట్టూ వారులుగా కూర్చుని చూస్తున్నారు. అక్కడొక చిన్న కుటీరంలో ఆ పెళ్ళి. రంగరంగేళిగా తందానాట్యానికి వయసు కత్తెలయిన ముగాలీలు సిద్ధంగా ఉన్నారు. నాయకుడులో పలకో త్రిబల్లలు కట్టి మురుస్తున్నాడు. అతనువచ్చి వెంకన్నతో ఏదో రెండు మూడు మాటలు మాట్లాడివెళ్ళాడు. వెంకన్న పచ్చిలో పలికి రఘూను తీసుకువెళ్ళాడు.

ముగాలీ పెద్దలు వాళ్ళ భాషలో ఘోషగా మంత్రాలు చదువుతున్నారు. నవ్యధుడులాగ రాజాలు పీటపై కనిపించాడు. గంభీరంగా రఘూ వంక చూసి అవిషాపూరితులా నవ్వాడు రాజాలు. మూర్తిగొన్న యువతిలాగా అతడు ఉన్నాడు. పెళ్ళికూతురు పక్కగా ...



...వికి ఒక తెర అడ్డుగా ఉన్నది, విడివిడిగా వధూవరులకు రెండు తెరల మధ్య జరిగింది, రాజా ఆ మెడలో

పూర్ణాక్షత, పొగడ, పొన్నపూలతో ఒత్తుగా కూర్చినదండ ఒకటి ఉన్నది. అతను మధ్య మధ్య నవ్వుతున్న ఒక్కొక్క నవ్వుకూ ఆ దండలు కదిలిపోతున్నాయి. ఆ నవ్వు వేమాలి కళ్ళై మెళ్ళో తెల్లవాడబట్టున్నాయి. ఎందుకో రాజాలులో అపరాని సంబరం కనిపిస్తోంది. మన్మథునిపై రఘూ కళ్ళు తెలిపావురంలో పం చరుకుతున్నాయి! వల్లె వెళ్ళే దూపులు బరువుగా కూర్చొంగా వస్తున్నాయి. రజని రాలేదు. కనుపించలేదు. పరిశీలనగా అక్కడి ముగాలీ ప్రజలను చూశాడు. ఇదివరలో పాటపాడే జేబిలి కళలు నూకలుగా చల్లి తెలవారపురాన్ని రాబట్టుతున్నాడు. ఇప్పుడు పాటపాడే లేదు.

ఇంతలో పెళ్ళి సమయం ఆసన్నమయింది. పెళ్ళికొడుకు, పెళ్ళికూతురు మునుపు నాయకుడు చెప్పినట్లుగానే ఎదురు బదురు లంగా వెళ్ళారు. నాయకుడు తల ఊపి రఘూను రమ్మన్నాడు. వెంకన్న గుండె దడ దడ లాడింది. పెళ్ళికొడుకువైపు నుంచున్న రఘూకు పెళ్ళికూతురు తెర అడ్డుగా ఉన్నది.

పెళ్ళికొడుకు ఎడమవైపుకు రఘూను నాయకుడు పిలుచుకొని వెళ్ళాడు. తెర క్రిందుగా పెళ్ళికొడుకు ఎడమచేతికి పెళ్ళికూతురు కుడిచేతిని సూత్రంతో కట్టాలి. వెంకన్నను రఘూ దగ్గరకు రమ్మన్నాడు నాయకుడు. ముగాలీజనమంతా కమ్ముకున్నారు. అంతా రఘూ ముఖంలోకి చూస్తున్నారు. వాళ్ళ దుస్తులపై అద్దాలు మెరిసి చురుక్కున కళ్ళలో పొడుచుకుంటున్నాయి. కళ్ళు చిరతలాడుతున్నాయి. ... కాలాలలో ...ంగా ఏమీ కనపడటం లేదు.

తెర క్రిందనుంచి వధువు కుడిచేతిని తీసి నాయకుడు వరుని ఎడమచేతికి జతచేశాడు. ఆ రెండు మణికట్లను పసుపుతాడు కట్టమన్నాడు. దగ్గరకు జరిగి రఘూ ఆ త్రాడు కట్టాడు. అతని వళ్ళు జలికింది. అలా కడుతుండగా ఢమరకాల వంటి డోళ్ళు మోగించి బాకాలు, కొమ్ము బూరలు బిటున ఊదారు ముగాలీలు. ముగాలీ మంత్రాలఘోష పెలరేగిపోయింది. సాంబ్రాణి, గుగిలంపొగలు చుట్టుకుపోయి ఉక్కిరిబిక్కిరయింది. పూలవానలు విరివిగా కురిసినాయి. మూరుమూల యేదో ఆడవాళ్ళ రోదనలా వినిపించింది. అంతా గందరగోళంగా వుండి తెరతొలగింది.

కళ్ళు నులుముకొని చూశాడు రఘూ. కళ్ళముందు తటిల్లుమని పెద్దమెరపు ఒరుసుకుని మెరసింది. పెటిల్లుమని గుండెలో పిడుగుపడింది. కళ్ళు మిరుమిట్లయినాయి. గుండె రెండుచీలికలయినట్లు అయిపోయింది. కాలిక్రింద భూమి కంపించింది. తాను తలక్రిందులైనట్లున్నది. రజని పెళ్ళికూతురై కనుపించింది.

మునుపు తాను ఏకొండఅంచునుండి లోతుకుచూసి కళ్ళుతిరిగి భయపడిపోయాడో ఆ కొండశిఖరం విరిగి తనపైపడ్డట్లు,

ఆయుర్వేదౌషధములు.

శాస్త్రీయముగాను నమ్మకముగాను తయారుచేయు సంస్థ.

వేంకటేశ్వర ఆయుర్వేదనిలయం.

చింతలూరు.

ఆలమూరు పోస్టు ★ తూర్పుగోదావరిజిల్లా.

ఆంధ్రదేశమందంతటను బ్రాంచీలు. ఏజన్సీలు కలవు.


హైదరాబాదు బ్రాంచి 712, సెంట్రల్ బ్యాంక్ బిల్డింగ్స్.
సికింద్రాబాదు బ్రాంచి 7-2-148 సి స్వాప్‌గంజి పాత పోలీసుస్టేషను ఎదుట.



PAKCO పాకో స్లో-స్పీడ్, కోల్డు స్టార్టింగ్ క్రూడ్ ఆయిల్ ఇంజనులు

—: ప్రత్యేక లక్షణములు :—

* పనిచేయ ప్రారంభించుట తేలిక
* తక్కువ ఇంధన ఖర్చు
* క్రమమైన నడక
* దిట్టమైన నిర్మాణం
* ఎక్కువ మన్నిక
* అద్భుతంగా పనిచేయును
* ఫాన్స్ ఫ్యూయల్, ఇంజక్షన్ పరికరములు



మద్రాసు ఆంధ్ర, కర్ణాటక, కేరళ రాష్ట్రములకు ఏజెంట్లు

Grams: "LAMP" K. S. SHIVJI & CO., (Estd. 1903)
Phone: 3617 పోస్టు బాక్సు నం. 5, 178-79 బ్రాడ్వే, మద్రాసు-1.



18-10-59 తేదీన జరిగిన కలుపులో మొత్తం - 3,00,000 రూపాయిలు ప్రయిజులుగా పంచబడినవి.

కల్లికోట కాలేజి సహాయార్థం ఒరిస్సా, గవర్నమెంటువారిచే అనుమతించబడినది. K. C. చారిటీస్ ఫండు, బరంపురం.

ఫస్టు ప్రయిజు రు. 85,000

ముగింపు తేది 31-1-1960

టిక్కట్టు 1 కి రు. 1/- పోస్టేజి సహా

5 టిక్కట్లు రు. 4-8-0, 10 టిక్కట్లు రు. 8-8-0.

సమాధానం కావలసినవారు రిప్లయికార్డు వ్రాయవలెను. టిక్కట్లు కావలసినవారు యీ దిగువ వారికి మని ఆర్డరు చేయండి.

శ్రీ కాకోళపు సుభద్రయ్య, మెయిన్ రోడ్డు, కాకినాడ.


తానా శిఖరంనుండి హఠాత్తాడితుడై పవసాంధ్రలోక తిమిరకుహరాల్లో పడిపోయినట్టు అయోమయమైపోయాడు. తన మనస్సుల్లోనే తలపగిలేగండరాయికి కొట్టుకుని ఎదురుదెబ్బ తిని బోర్లపడ్డట్టు రఘూ త్రుళ్ళిపడ్డాడు.

అతనికళ్ళు తెరిపిన పడేటప్పటికి మనసులో పెద్ద గుండం ఏర్పడింది. శూన్యప్రదేశం ఆవరించింది. పెద్దవెలితి కలిగింది. శారీరకంగా అతడు అక్కడే నిలబడివున్నాడు. స్తంభించిపోయాడు.

ఆచారప్రకారం వధూవరుల నెత్తిన తెల్లటిపూలు, అక్షింతలు నాయకుడి ఆదేశప్రకారం చల్లాడు రఘూ. రాజాలు నుదుటికీ, రజని నుదుటికీ తిలకం అంటించమన్నాడు నాయకుడు. వణుకుతున్న రఘూవేళ్లు కాగితపు గులాబీపూలపై వాలిన పీతకోక చిలుకలను మల్లే నిర్లిప్తంగా రజని లలాటంపై తిలకం దిద్దాయి. తన జీవాలు తిలకంగా ఆమెనుదుట అంటించిన రఘూ వెనుదిరిగాడు. అక్రితంరోజు మూచెర్లనుంచి రఘూ పెళ్ళికానుకగా తెప్పించిన దుస్తులు వెంకన్న వాళ్ళకు అందజేయబోయాడు. నాయకుడు వారించి రఘూని అది వధూవరుల కియ్యమన్నాడు. ఎన్నెన్ని మడతలో పెట్టుకుని మనసులో దాచుకున్న తనఆశలతో పాటు ఆ కొత్త మడతలు సమర్పించి రఘూ వారిద్దరివంక చూసి కృష్ణపక్షపు అష్టమినాటి చంద్రుడల్లే నవ్వాడు.

రజని తలవంచుకుంది. ఆమె తలలో వాడిలిపూలు, చెవికిచుట్టిన కొంపగొట్టుపూలు ఆమె కట్టు మగాలీసొత్తు అని మాట్లాడకుండా రఘూతో చెప్పేశాయి. అయ్యవారుగా రఘూ నెరపిన పౌరోహిత్యానికి మంగళీలు పారెలు సమర్పించారు. నాడు ప్రాణభయంతో విడచి పారిపోయిన పావురాళ్ళ నిజాం అందులో ఒకటి. రఘూ చేతు డైనాడు. అది రాజాలే చేతికందించాడు. అతని శూన్యమానసంలో అదిదీపమై క్షణం తృప్తిగా వెలిగి వ్యథతో తిరిగి ఆరిపోయింది.

ఇటు వెంకన్నకూ, అటు నాయకుడికీ కళ్ళనీళ్ళు గిర్రున తిరిగాయి. రజని, రాజాలు ఇద్దరి కళ్ళల్లోను నీళ్ళు తిరగలేదు. జాలి ముక్కలు రాలింది. రఘూకళ్ళలో నీటి ముక్క లేదు.

అతడు అక్కడనుండి కదిలాడు. బయటకు వచ్చాడు. విడిది కుటీరంవైపు నడిచాడు. వెంకన్న అనుసరించాడు. రఘూ కుటీరందగ్గర ఆగలేదు. హృదయస్పందనకు అనుగుణంగా అతని అడుగులు పడ్డాయి. వెంకన్న కుటీరంవెనుకగా లోయలోకిపరుగు

తీశాడు. రఘూ ఈశాన్యదిక్కుగా మున్నెన్నడూ వెళ్ళని దిశలో నడుస్తున్నాడు. శూన్యమనస్కతవల్ల కలిగిన తేలికతనంలో తేలిపోతున్నాడు రఘూ.

పెళ్ళికి వచ్చేముందు అక్కడే కోనలో రాగిణిని, పద్మనాభాన్ని ఉంచి వచ్చాడు వెంకన్న. సూత్రధారిగా తాను వ్యవహరిస్తున్నాడు. ఆ కోనలో నిలబడి గొంతునిండా పాడితే ఆ కొండలన్నీ శ్రుతికలుపుతాయి. పాట వేయిపాటలౌతుంది. గొంతు కోటి గొంతులౌతుంది. పిల్లతెమ్మెరలు శబ్దాన్ని చెవులకు చేరవేసి సంధానకర్తలౌతాయి.

రఘూహృదయం రజనీశబ్దం స్మరిస్తోంది. అది అప్రయత్నంగా జరుగుతున్నది. అతని గుండెల్లో విరాగరాగాలెన్నో ముఖాముఖులై దీపకాలై, పారవశులై తలకోస్తున్నాయి ఇప్పుడు రఘూ మనస్సులో చిత్రానుభూతులు కలిగించాలి. అతని మనస్సులో నవరాగములయవీచికలు వీయాలి. తిరిగి కొత్త ఆశలు దీపకళికలై అతని జీవితం వెలిగించాలి. ఈ విచిత్రానుభూతులలో సోలని అలసి అప్పుడు మన కతీతమైన ఒక దివ్యశక్తి ఏదో వుందని అతడు గ్రహించాలి అలాగ్రహించి ఏర్పరచుకున్న ధృతికి కట్టుబడి జీవితం సాగించుకోవాలి. మనస్సు అదుపులోకిరావటానికి ఇదొక్కటే మార్గం. పాలపొంగులు అడగారిన తర్వాత అటువంటి ధృతి ఏర్పడుతుంది. జీవితమూ సాఫీగా సాగిపోతుంది. అందుకు రాగిణిని ధ్రువతారగా రఘూ జీవితయానంలోకి పంపాలని వెంకన్న ఆత్రపడ్డాడు.

రాగిణిని పాడమన్నాడు వెంకన్న-రాగిణి మనోభావాలకు, ఉద్వేగానికి, సమయానికి అనుగుణంగా భాగేశ్వరీరాగంలో దూరాన పొన్నచెట్టు నానుకుని గొంతు విప్పార్చి పాడింది. ఆ లలితగీతం ఆమెగొంతులోనుండి-ప్రోషిత భర్తృకలా వెలువడి-గంభీరమై ఆ కొండల నావరించింది.

అందరాని చందమామ అందాలేదనికుందనేలా అని ఆపాటకు పల్లవి. అందని అందంగనని కుసుమం కాదా అనే ప్రశ్న ఆ పాటకు అనుపల్లవి. పరుగెత్తి పాలుతాగటంకన్న నిలబడి నీళ్ళుతాగటం మేలు అని బోధించింది. కామంలోపడి ప్రేమ అనుకోవటం పిచ్చితనం అని తెలియజెప్పింది. హృదయద్వారంవద్ద వేచియున్న తనను తృణీకరించటం న్యాయమేనా అనే ఆమెహృదయ స్పందన ఆపాటలో ఒక చరణమైంది.

ఆపాటలో ఆర్తికి కొండలే కరిగినట్లు వెంకట చంద్రవంకవాగు జలజల జారింది.

శోకంలో ఆమెగొంతు జీరతేలి-నిండారిన విషన్నదిలా ఆగానం పరువారింది. ఆమె పాటకుపొన్నచెట్టు సైతంఅశ్రువులురాల్చిందా అన్నట్లుఉండుండి పూలు రాలిపాయి. కృష్ణవేణమ్మ తన అలలతో జలతరంగిణులు పలికించి రాగిణి గీతికకు లాలిత్యం కలిగించింది. వాలుగాలు లీశోకా రదీన వాంజాల మధుర లలనా గానలహరీలతికను రఘూ చెవులకు ఉంగరాలుగా చుటాయి.

రఘూ చకితుడైనాడు. చలించాడు. కలయచూశాడు. గాలికి చెవియొగ్గి విన్నాడు. అడుగు సాగలేకపోయినాడు. రోగార్తునకు ఔషధంలాగ ఆ మధురగానం భాగేశ్వరీ స్వరరాగసుధా తరంగాలతో తనకు అమృతభిక్ష పెట్టినట్లున్నది. శూన్యమైన మనస్సులో ఈ అమృతం నిండింది. వియోగగ్రీష్మతాపానికి ఎండి మాడిన తనువు పులకించినది. ఒక ఆనందము కాదు. ఆశ్చర్యము కాదు. ప్రేమ కాదు, సంగీతము కాదు- తృప్తి కాదు. సంభ్రమము కాదు. ఇవన్నీ కలసి ఏవో చిరంతనస్మృతులు పెల్లుబికించి అతనిని ఉక్కిరిబిక్కిరిచేశాయి. ఉన్మాదిలా అతడు చెవులు రెండూ మూసి 'రాగిణీ' అని పంచప్రాణాలుగ్గబట్టి బిగ్గరగా హృదయకవాటం తెరచి పిలచాడు. కొండ దిగి పరుగెత్తాడు. వెంకన్న నిలువునా నీరయిన కరుణరసమూర్తిలా జాలి కురిసినా, పద్మనాభం ఆశ్చర్యంతో నిశ్చేష్టుడైనాడు. రాగిణి అతనికి అభిముఖంగా జీవనదిలా పరుగుపెట్టింది. ఆమె ఆనందానికి మేర లేదు. ఆమె ఆనంద విహంగమై ఎగసిపోయినది. గుట్టమీదనుంచి ఇదంతా చూసిన పద్మనాభం ఈ మధుర సంధానానికి సాధనమైన వెంకన్న అపదృశ్యప్రతిభావిశేషానికి బదులు వెంకన్నను గట్టిగా కౌగలించుకుని ఆరాధించాడు.

ఏ గూటిచిలక ఆ గూటికి చేరినట్లు రాగిణి రఘూ కౌగిలిలో కలసిపోయింది. పవిత్రమైన రాగ, భావాల కలసినట్లున్నది ఆసంగమం. రాగిణి చెక్కుటద్దాలమీద జారిన కన్నీటి కాలువలు కట్టలు తెగి ఒక్కసారి ప్రవహించాయి అది వారి సంయోగంలో 'అపూర్వ ప్రథమ దివస' అన్నట్లున్నది. ఆనందము కట్టలు తెగి ప్రవహించినట్లున్నది. ఆ రాగ భావనా సంయోగానికి తాను అంతర్వర్తినియైన సరస్వతి నన్నట్లు కృష్ణ గలగల మన్నది. రజనీనామ సంస్మరణ చేసిన అతని అంతరాంతరమునుండి ఆ పారవశ్యంలో 'రగిణీ' అని రఘూ పిలచాడు. వారా అలౌకిక రసానందలోకంనుండి బయటపడి నదిఅడుగులుముందుకు వేశారు.

ఈశాన్యదిశగా వారు నడచిపోతున్నారు. తూర్పునుండి వెలుగురేకలు వారి హృదయాల్లో వెలుతురు నించుతున్నాయి.

రాగిణి కథ అంతా చెప్పింది. రఘూ వెంకన్న పునర్దర్శనానికి తపించాడు. చీకటి పూర్తిగా తొలగిపోలేదు. అలా వారు కొంతదూరం నడచి వెడుతుండగా ఇద్దరికీ ఒక దివ్యరూపం సాక్షాత్కరించింది. ఎత్తుగా ఒక వేదిక. ఆ వేదికపై ఎవరో మహనీయుడు దక్షిణ పార్శ్వగతుడై పడుకొన్నట్లు గోచరమగుచున్నది. ఆకృతిలో


రోజంతా శుభ్రముగా నుండుటకు

ఆకర్షణీయమైన సువాసన, బహు మెత్తని పౌడర్-మరే టాయిలెట్ పౌడరులోనూ లేనట్టి-చెమట దుర్గంధము, చర్మవ్యాధులను గలిగించు క్రిములను నిర్మూలించే లోకప్రసిద్ధమైన జి.11* పీటని గలిగియున్నది ఒక గోద్రెజ్ టాయిలెట్ పౌడరు ఎక్కడా వేరేది లేదు.

ఉక్కపోతనుండి నిండైన శీఘ్ర విముక్తి గలిగించి చెమటవల్ల చర్మము రేగుటను పోగొట్టును.... ఇది 'పసిబిడ్డలకు వరప్రసాదము!


గోద్రెజ్

టాయిలెట్ పౌడరు

దుర్గంధమును పోగొట్టును
సురక్షితమైనది • సువాసనగలది • శమనకరమైనది

సంపూర్ణ రక్షణకు స్నానాంతరము ప్రతి స్నానముచేసిన పిదప వాడండి.

(* పేటెంట్ రిజిస్టర్డు



గోద్రెజ్ శ్రేష్ఠమైన సబ్బుల
ఇతర టాయిలెట్లను తయారుచేయు

# జీవనరాగం

ఆ రూపము ఒక చిన్న కొండంతగా ఉన్నది.

రఘూ, రాగిణీ ముందుకువెళ్ళి చూశారు. అది తథాగతుని దివ్యముద్ర. అమర కళాఖండం! భగవత్సాక్షాత్కారమునొందిన తపస్వుల లాగా రాగిణీ రఘూలు బుద్ధదేవుని పాదారవిందాలపై మోకరిల్లి ఆనందబాష్పాలతో అభిషేకించారు. రఘూ నిశ్చేష్టుడై చూశాడు. రాగిణి బుద్ధుని చరణాంకితమై ఉన్న అక్షరాలు పరిశీలించి రఘూను అడిగింది. నుదుటి వెలుగులో, 'సంఘం శరణం గచ్ఛామి' అనేమాటలు వారు చదివారు. రఘూకు జ్ఞానోదయమైనట్లు తూర్పున ఉదయార్కుడు అరుణద్యుతులతో పొడ తేరినాడు.

'రాగిణీ నేనెంత పాపిని'—రఘూ యీ మాటలన్నాడు.

రాగిణి అతని ముఖంలోకి చూసింది.

'ఈ పవిత్రప్రదేశంలో ఇన్నాళ్ళుగా ఉంటూ ఇంతవరకు తథాగతుని దివ్యసంగీతం వినిపించే ఈ శిల్ప వీణలు చూడనేలేదు. వాటి సంగీతం విననేలేదు. ఎన్నడూ ఈ దిక్కుకు రానేలేదు. నీవు వచ్చిన ముహూర్తంలో అప్రయత్నంగా ఇక్కడకు వచ్చాను. సుగతుని సందేశం నాకిన్నాళ్ళూ జ్ఞాపకమైనారాలేదు.' అని గాద్గదికంతో రఘూ అన్నాడు. అప్రయత్నంగా రఘూ దుఃఖం రాగిణి కళ్ళలోను ప్రతిబింబించి రెండు కన్నీటి చుక్కలు శిల్పధూళిలో పడిపోయినాయి. అక్కడే వారిద్దరూ ఒక ప్రమాణం చేశారు. కొన్నాళ్ళపాటు తథాగతుని తాత్త్విక సంగీతసాధనలో బ్రతుకు పండించుకోవాలని, ఆపరిణతితో లోకంలో సంగీతం వినిపించాలని.

* * *

రఘూ, రాగిణీ కుటీరం చేరేటప్పటికి కుటీరంలో ఎవరూ లేరు. రాగిణి కాఫీపెట్టింది. ఇంతలో వెంకన్న, పద్మనాభం వచ్చారు. పద్మనాభంబుజానవహార్మోనియం ఉంది. రఘూ ఆశ్చర్యపడి చూశాడు. పద్మనాభం హార్మోనియం మ్రోగించి 'నేనేనండి పక్కవాద్యం పద్మనాభాన్ని' అన్నాడు. రాగిణి నవ్వింది—ఆమె నవ్వుచూసి రఘూ కూడా నవ్వాడు.

రాగిణిముఖంలో తొలిసారి నవ్వుచూసిన వెంకన్నకు అపూర్వమైన ఏదో అనుభూతి కలిగింది. ఏదో స్మృతి కలిగింది. అతని పిచ్చితనం మళ్ళీ ప్రకోపించినట్లయింది. ఎవరో అతన్ని పిలచినట్లు మనస్సు కలచినట్లూ అయింది. ఇంతలో ఆమె వేడికాఫీ తెచ్చి అందించింది.

జీవితనాటికలో చీకటి తెర తొలగిన ఆశాదీపం వెలిగిన రాగిణి ముఖం కొత్తగా ఉంది. ఆమె రూపే మారిపోయింది. కొత్త పోలికలు ఆమెలో కదలులాడినాయి. వెంకన్నకు అతని సంసారపు తొలి రోజులు జ్ఞాపకం వచ్చాయి.

* * *

రఘూ, రాగిణీ వాళ్ళ ఉత్తరాలు చూసుకుని ప్రక్కగదిలో కబుర్లలో ఉన్నారు. మళ్ళీ ప్రయాణం మాటలు మాట్లాడుకుంటున్నారు. ఆ అమ్మాయి ప్రయాణం మాట అంటుంటే వెంకన్నకు ఎవరో ప్రియబంధువు దూరమయ్యేవేళ కలిగేటంత బాధ కలిగింది. అతనికేమీ తోచలేదు. తొందరపడ్డాడు. తానే ముందు అక్కడనుండి వెళ్ళిపోవాలనుకున్నాడు. తనను ఒంటరిగాచేసి వాళ్ళు వెళ్ళిపోవడం అతనికి వెలితిగా ఉంది. అతనిపై అతనికి జాలివేసింది. అతని కళ్ళలో తానుచూసిన రాగిణి ఉత్తరాలు మెదిలాయి. రాగిణి నవ్వులో అతని భార్య కనిపిస్తోంది. తన బిడ్డేనేమో అని సంభ్రమం పొందుతాడు. ఇంతటిపోలిక తానెవ్వరిలోనూ చూడలేదు. ఇలాగే ఆమె వక్రంగా నవ్వేది. కళ్ళు చిట్లించి అచ్చం అలాగే నవ్వేది. ఈ తలపులతో ఉక్కిరిబిక్కిరి అయిన వెంకన్న వచ్చిన్నాడు గోడకు తగిలించిన సంచీ తీసి దులపసాగం మొదలుపెట్టాడు. తన గోవింద బొట్టు డబ్బా, బట్టలు సంచీలో మడుస్తున్నాడు. పద్మనాభం 'ఏమిటవన్నీ ఇప్పుడు సర్దుతున్నావు వెంకన్నా' అన్నాడు.

'ఇంక వాకు సెలవిప్పించండి.' అన్నాడు వెంకన్న.

ఈ మాటలకు గదినుండి రాగిణీ, రఘూలు బయటకు వచ్చి చూశారు. పద్మనాభం ఆశ్చర్యపోయాడు.

వెంకన్న కళ్ళలో నీళ్ళుతిరిగాయి. రఘూకు దణ్ణంపెట్టి 'సెలవిప్పించండి బాబూ' అన్నాడు. ఆమాటలన్నప్పుడు రఘూకు అది ఏమిటో తెలీలేదు. రుద్ధకంఠంతో వణకే పెదవులతో వెంకన్న 'వస్తాతల్లీ' అని రాగిణితో చెప్పాడు.

'అదేమిటయ్యా—మమ్మల్ని ఏంచేసి వెడతావు' రాగిణి ఆదుర్దాగా అడిగింది.


కోల్పోయిన తనబిడ్డ ఎదురుపడి అడిగినట్లయింది—పిలిచినట్లయింది.

తనకు తల్లీ తండ్రీలేరని, వెంకన్నను తండ్రిగా చూసుకుంటానని రాగిణి అన్నది.

* * *

'చెప్పకూడదుగాని తల్లీ నాకూ ఒకప్పుడు నీవంటిబిడ్డ ఉండేది. అది ఇప్పటి సంగతా—పందొమ్మిదేళ్ళ నాటి మాట! నాతల్లి నవ్వినా, నాతల్లి తల్లి నవ్వినా తల్లీ—అచ్చంగా నువ్వు నవ్వినట్లే ఉండేది. ఆకళ్ళు అవే—ఆనవ్వు అదే—మాతల్లికి చిన్నప్పుడు చంటిబిడ్డగుణం వచ్చింది. అప్పుడు పొట్టమీద చురకలు వేశాను. అంతా అనే వాళ్ళు—బంగారంలాంటి పిల్ల అందం చెడగొట్టావయ్యా వెంకన్నా అని నేనవేవాణ్ణి. మా తల్లి లక్ష్మి—వేసిన చురకలు కూడా మా తల్లి అందాన్ని పెంచేటట్లే చేస్తాయి అని. మాలక్ష్మి కోటప్పకొండలో మాయమైంది—నాయింటి లక్ష్మిని దేవుడెత్తుకుపోయినాడు. నేను మిగిలాను;' అని బావురుమన్నాడు వెంకన్న.


రాగిణికి ఏమీ అర్థంకాలేదు. ఆమెకు కూడా కళ్ళనీళ్ళ పర్యంతమైంది. ఏదో తెలియని వేదన ఆమెలో కదలాడింది. తనకు పొట్టపైన చురకలు ఉన్నాయి. రాగిణి




"అప్పుడే తిరుగుముఖం పట్టావ్! చక్కెర స్టాకులేదా!!"

చిత్రం: ఎస్. సంతానం, నెల్లూరు.

# మీరు తెలుసుకోవటం మంచిది



దాంపత్య సుఖాలు అనుభవించుచు కూడ, అనుకోని మందులు లేకుండా పిల్లలు పుట్టకుండా చేసుకోవడానికి, ప్రపంచంలో పెద్ద డాక్టర్లు, కనిపెట్టిన, నవీనమైన 21 మార్గాలు 'సంతానము' అనే తెలుగుపుస్తకంలో వున్నాయి. అవసరం లేనప్పుడు గర్భం రాకుండాచేసే మార్గాలు, సుఖప్రసవానికి గర్భిణీ స్త్రీలు ముందుగా తీసుకోవలసిన జాగ్రత్తలు, పసిపిల్లలను పుష్టిగా, ఆరోగ్యంగా, ఎక్కువ ఖర్చులేకుండా పెంచే మార్గాలు. అవుసరమైనచోట్ల బొమ్మలతో సహా ఎ. ఎస్. మూర్తి, యం. ఏ. గారు 'సంతానం' అనే తెలుగు పుస్తకంలో వ్రాశారు. అనేక సంసార సమస్యలను తీర్చగల అపూర్వ గ్రంథం మీరు చదివి తీరవలసిన పుస్తకం. వెల రు. 8.50 పోస్టుఖర్చులు ఉచితం. మూర్తి & వినాయకం, 88, పీటర్సురోడ్డు, మద్రాసు-14 కు ఉత్తరం వ్రాసి మీరు కూడ ఒక పుస్తకం వెంటనే వి. పీ. పోస్టుద్వారా పంపబడును.

## ఆహారం తిన్నతరువాత
# కడుపు నొప్పితో
## మీరు బాధపడుతున్నారా?

హ్యూలెట్స్ మిక్శ్చర్‌తో
చిరమైన
నివారణనుపొందండి.



ఎక్కువ పని, మానసిక ఆందోళన తీవ్రాహార యసమయంలో భోజనం అజీర్ణమును ఆహారం తిన్నవెంటనే కడుపు నొప్పిని కలిగించును.

హ్యూలెట్స్ మిక్శ్చర్ తిన్న ఆహారమును కరిగించి జీర్ణముచేయుటకు సహాకరించును. కడుపులో మంటను పుట్టించే ఆమ్లమునుండి రక్షించి కడుపునొప్పిని అతి శీఘ్రముగా నివారించును.

ప్రపంచమంతటా 80 ఏళ్ల నుండి డాక్టర్లు సిఫారసు చేస్తున్నారు.

పిల్లలకు: హ్యూలెట్స్ మిక్శ్చర్ పిల్లల పొట్టకు సంబంధించిన అన్ని జబ్బులకు శ్రేష్ఠమైన నివారిణి. రెండు మూడు చుక్కలు, వెంటనే గుణమిచ్చును.

అజీర్ణ విరేచనములు వల్లమందు కలిసిన హ్యూలెట్స్ మిక్శ్చరును వాడుడు. హ్యూలెట్స్ మిక్శ్చర్ వల్లమందుతోను వల్లమందు లేకుండాను కూడ లభించును.




## హ్యూలెట్స్ మిక్శ్చర్

ఏ. జె. హ్యూలెట్స్ & సన్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
88/A వయనియప్ప నాయక్ స్ట్రీటు, మద్రాసు-3

# జీవనరాగం

అప్రయత్నంగా ఇప్పుడు వాటిని తడుముతుంది.

—'మూడు చురకలు వాతలు ఉన్నాయి ఏమిటి చిత్రం' అన్నది.

వెంకన్న ఒక్కసారిగా 'తల్లీ లక్ష్మీ' అన్నాడు. రాగిణి 'ఏమిటయ్యా' అన్నది. వారి ఆత్మలలో వారు ఒకరు తండ్రి అని, ఒకరు కుమార్తె అని ఆ క్షణంలో ఇరువదియేండ్ల జ్ఞాతవేదనను, ఇరువదియేండ్ల అజ్ఞాతవేదనను అనుభవించి తమ పావిత్రమైన గతకాలానికి స్మృతి చిహ్నంగా అశ్రుతర్పణం వదిలారు.

రఘూ సబుద్ధుడైనాడు. పద్మనాభం ఆశ్చర్యానికి అంతేలేదు. వెంకన్న రాగిణిని ఒడిలోనికి తీసుకని 'నా తల్లీ' అంటూ తల నిమిరాడు. ఫాలాన్ని ముద్దిడుకున్నాడు. అప్పుడు రాగిణి తన కథ చెప్పింది. వెంకన్న కథ వింటూ అశ్రువులు రాల్చాడు. "అమ్మా నిన్ను పెంచిన వాళ్లుదేవతలు సుమా" అన్నాడు.

కోటప్పకొండ వైపుకు తిరిగి ఆ దేవరను తలచుకొని నమస్కరించాడు.

వెంకన్న రాగిణిని తన కన్నహృదయానికి హత్తుకున్నాడు. అతని ముసలి గుండె తృప్తితో గుబగుబలాడింది. నీలాలు కారిన తన అందాలకందు తొగరు కన్నులు తురాయి పూత పూసినట్లు ఎరుపైనాయి. మంచు బిందువులు తుడిచిన ఎర్రగన్నేరు మొగ్గల్లా ఆ రెండుకళ్లూ కన్నీట కందలించాయి. ఎండిపోయిన తన జీవితారామంలో మళ్లీ అకాలిక పూలు పూసింది.

రాగిణి తనకూతురు కాగలదని అతడు కల కన్నట్టు లేదు. కలవరించలేదు. కనకుండానే కల పండింది అనుకున్నాడు

'ఇక అమ్మా నాన్నా నీవేగా' అన్నది రాగిణి హృదయభారంతో.

'నాకు కనిపించిందమ్మా మీఅమ్మ' అన్నాడు వెంకన్న. ఆమె ఆ మాటకు ఆశతో ఆశ్చర్యంగా చూసి నిష్ప్రభంగా మళ్లీ మునిగింది. రాగిణి ముఖాన్ని రెండు చేతులలో ప్రమిద దీపంలా పట్టుకుని 'నీవు కనిపించావు—నాకు మీ అమ్మ కనిపించింది. నీకు మీ అమ్మ కనిపించాలంటే తొందరగా పెళ్లి చేసుకుని........" ఇక మాటలు అనలేక పోయాడు వెంకన్న బరువుగుండెతో.

* * *

ఆ సాయంకాలం వెంకన్న అధికార పూర్వకంగా ఇలా ప్రకటించాడు: "మీ యిద్దరికీ మంచిరోజు చూసి కోటప్ప కొండమీద పెళ్లి జరిపించాలి. అందాకా మీరు ఇక్కడే ఉండితీరాలి'

# మీగడ తరకలు

ప్రబంధమునకు చెందిన 'పాండురంగ మాహాత్మ్యము'ను రచించిన మహాకవి తెనాలి రామలింగ కవి. ఈతనినే తెనాలి రామలింగ కవిగా కూడ లోకము పిలచుచున్నది. ఈమహాకవి కృతులుగా నిప్పటికి లభ్యము లయిన వాటిలో పాండురంగ మాహాత్మ్యముతో బాటు, ఘటికాచల మాహాత్మ్యము, ఉద్భటారాధ్య చరిత్రము గలవు. ఈ త్రిగ్రంథ ప్రమాణముల నిట్టి తొలుత రామలింగడను పేరితోను, తరువాత రామకృష్ణుడుగాను అతడే ఈ గ్రంథముల రచించినట్లు స్పష్టముగా దోచుచున్నది. దీనికి ప్రబల ప్రమాణము లాతని కృతులే. కావున తొలుత శైవుడైన రామలింగడు వైష్ణవ సంప్రదాయము నవలంబించినవాడై తనపేరు రామకృష్ణుడుగా మార్చుకొన్నాడనక తప్పదు.

తెనాలిరామలింగ (కృష్ణ)ని జన్మస్థలము తెనాలి. ఆయన కౌండిన్యస గోత్రుడు, శుక్ల యజుర్వేది. తండ్రిరామయ్య. తల్లి లక్ష్మమ్మ. వంశాభిధానము గార్లపాటివారు. తెనాలిలో పుట్టి పెరిగిన కారణముగా వారింటి వారందరిని 'తెనాలి' వారని పిలచుట పరిపాటి యైనదేగాని అది వారింటి పేరు మాత్రము కాదు.

పాండురంగ మాహాత్మ్యమున
"శైవవైష్ణవ పురాణావళీ సారార్థ
ములు నీకు గరతలామలక విధము
లంధ్రభూమికుచాగ్రహారాభమైన
శ్రీ తెనాల్యగ్రహారనికేత వక్ర
శాఖా కాకోకిలమవీవు సరసకవివి
రమ్యగుణకృష్ణ! రామయరామకృష్ణ!" అని

"శారదనీరూపము రామకృష్ణకవి చంద్రా! సాంద్రకీర్తీశ్వరా" అని రామలింగ కవి చెప్పుకొన్నాడు. ఇందు తొలుతటి 'శైవ వైష్ణవ పురాణావళీసారార్థములు నీకు గరతలామలకనిభములు' అన్న వాక్యమును బట్టి రామలింగడే రామకృష్ణుడుగా తన పేరు మార్చుకొన్నట్లు, శైవవైష్ణవ సంప్రదాయ నిష్ణాతుడైనట్లు స్పష్టము.

తెనాలి నగరమున పేటికిని గల శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయమున

శ్లో॥ శ్రీ తెనాలినగరే శ్వరాజయద్వార
పాటి పురరామపండితః
శుక్లమాఘసిత పంచమీగురౌ
రామలింగ మమయోత్సవాకృతిమ్,

అని ఉత్సవ విగ్రహ పీఠపు వెనుక చెక్కబడి యున్నది.

రామలింగకవి శైవుడుగా నున్నప్పుడు 'సహజ శైవాచార' యన్న పదము తనను గూర్చి వాడుకొన్నాడు.

లక్షణ గ్రంథకర్తలు, తర్వాతి కవులు రామలింగకవిని రామకృష్ణుడని కాక, రామలింగడనియే వేర్పరిచి పేర్కొన్నారు.

లింగనిషిద్ధు కల్యాల చెలింగని మే
చకకంధరం నిద్రిశూ
లింగని సంగతాళీ లీలలింగ
కద్దమదూషితస్మృణా
లింగని కృష్ణచేలుని హాలింగని
నీలకచన్ విధాతృణా
లింగని రామలింగకవి లింగని
కీర్తి హసించు దిక్కులన్.

అను ప్రసిద్ధమైన చాటువులో కూడా వాతడు రామలింగడనియే ఏర్పడియున్నది. రామలింగని గూర్చి వినవచ్చు కథలెన్నియో ఆంధ్రదేశమున ఆబాలవృద్ధము బహుళ ప్రచారములో నున్నవి. రామలింగని పేరు చెబితే ఏవో కథలు చెప్పుకోవాలనే మాట కూడా జనవాడుకలో ఉన్నది. ఈ కథలు చాలవరకు కట్టుకథలు. ఇవి రామలింగని హాస్యచతురునిగా, శృంగార ప్రియునిగా చిత్రించునవి. అందును ఎక్కువగా రాయల ఆస్థానమున రామలింగని గూర్చిన వీ కథలు. శ్రీకృష్ణదేవరాయలకు రామలింగకవి సమకాలికుడే! రాయల మరణానంతము అళియ రామరాయని ఆస్థానమున కూడ నీతడు ప్రవర్తిల్లినాడు. చాటు పద్యములలో పెక్కులు రామలింగకవి చెప్పినవిగా బహుళ ప్రచారము నొందియున్నవి.

'ఓయమ్మలార! మంగలి
వేయేల మకారకొమ్ము విడకవి గానిన్
వాయెత్తకుండ జేసిన
వాయెత్తగు రామరాయ వసుధేశువకున్.'

అను చాటుపద్యమునుబట్టి రామరాయల ఆస్థానమున కూడ భట్టుమూర్తిపై రామలింగని ప్రతాపము సాగుతున్నట్లు తెలియును.

కందర్పకేతు విలాసము, హరిలీలా విలాసము అను గ్రంథములుకూడ రామలింగ కవి వ్రాసినట్లు ప్రబల ఆధారములున్నవి, కాని అవి లభ్యముకాలేదు.

రామలింగని 'పాండురంగ మాహాత్మ్యము', పాఠకజనులకు రసానంద బ్రహ్మానందముల సమముగా నందించగల రసాయనము. నిగమశర్మ అక్కవంటి మహాసాధ్విని ఆంధ్ర హృదయములలో చిరంజీవినిగా చేసిన యశస్సు ఆ మహాకవిదే.

గంగా సంగమ మిచ్చగించునె
మదిన్ కావేరి దేవేరిగా
నంగీకార మొనర్చునే యమునతో
నానందముం బొందునే
రంగత్తుంగతరంగ హస్తముల
నారత్నాకరేంద్రుండు నీ
యంగంబంటి సుఖించునే
గుణభద్రా తుంగభద్రానదీ!

ఈ పద్యమువలెనే, దీనిని చెప్పిన రామలింగకవి కీర్తియు, అతని అమృతపాత్రలు నిగమశర్మ అక్క, నిగమశర్మలును, పాండురంగ మాహాత్మ్యము, ఉద్భటారాధ్య చరిత్రము మున్నగు కవితామృత చాటుధారలును తుంగభద్ర ప్రవహించినన్నాళ్లు అజరామరమై విరాజిల్లగలవు. ★

—రామరాజామాత్య

---

రఘూ రాగిణిలా, రాగిణి రఘూలా ఎందుకో సిగ్గుపడిపోయారు.

'సై వెంకన్న బాబాయ్' అన్నాడు ప్రక్కవాద్యం పద్మనాభం.

'సన్నాదిలి ఆయనకు ప్రక్కవాద్యం వాయిస్తున్నావా' అన్నట్లు ఉరిమి చూశాడు రఘూ పద్మనాభం వైపు.

'ఇహ నా పని అంతే - మీకు తోడు పాడేవారు దొరికారుగా' అన్నాడు రాగిణి వైపు చూస్తూ పద్మనాభం.

రఘూ రాగిణీ దూరంగా కొండలలోకి పరుగెత్తారు.

'తిరిగి మామూలు స్థితికి రావడానికి ఎంత గడబిడ జరిగింది రాగిణీ' అన్నాడు రఘూ.

'చిత్రవిచిత్రానుభూతులతో మీరు జీవితం రాగమాలికలా ఆలపించారు. సరాగాలు, విరాగాలు, అనురాగాలు, ఏవేవో పాడిపాడి తిరిగి పాతపల్లవి అందుకోవడం కష్టమని మీకూ తెలుసుగా.'

'ఇంతకూ పల్లవి ఏ రాగం?'

అందుకు రాగిణి క్షణం సేపు ప్రేమమయమై కౌగలించుకుంటున్నట్లున్న సర్వప్రకృతిని చూపి పెన్నిధిలా వున్న రఘూతో 'జీవనరాగం' అని అతనిలో కలసిపోయింది.

రాగిణిలో మధురప్రకృతిని తిలకించి పులకించిన రఘూ 'రాగిణి' అంటూ తన జీవన రాగిణి లలాటంమీద తృప్తిగా ఒక అనురాగ ముద్రను ముద్దుగా పలికించాడు. అది ఆమెకూ, అతనికి హృదయంలో ప్రతిధ్వనించింది. దానితో అంతకుముందు జరిగిన కథంతా ముగిసింది. ★

[సంపూర్ణం]